
# యేసు క్రీస్తు నిత్యమైన బలియాగము




## JESUS CHRIST THE ETERNAL SACRIFICE

Author

**BETTY BURTON CHOATE**

తర్జుమా :

**రేచెల్ రాబిన్ గూటం**

# యేసుక్రీస్తు నిత్యమైన బలియాగము

## Jesus Christ the Eternal Sacrifice

Author
**Betty Burton Choate**

తర్జుమా :
**రేచెల్ రాబిన్ గూటం**

**WORLD LITERATURE PUBLICATIONS**
**SATYA VANI**
P.O. Box-80, KAKINADA, A.P. - 533 001

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | యేసుక్రీస్తు | 5 |
| 2. | ఆయన పూర్వ ఉనికి మరియు దేవత్వములో సంబంధం | 9 |
| 3. | రిక్తునిగా చేసుకొనడం | 24 |
| 4. | మానవుని సహోదరుడు | 38 |
| 5. | తండ్రి ద్వారా పంపబడ్డారు | 53 |
| 6. | ముగింపులో నిబద్ధత | 63 |
| 7. | మరణము | 70 |
| 8. | భౌతిక మరణం సరిపోతుందా? | 92 |
| 9. | మరణం తరువాత | 100 |
| 10. | మన ప్రతిస్పందన | 108 |
| 11. | జ్ఞాపకార్థము | 119 |
| 12. | పాలించే ప్రభువు | 139 |
| 13. | నిత్యమైన కుమారుడు | 151 |
| | ముగింపు | 157 |

# Foreword

Like pieces of a jig-saw puzzle, the various facts about Jesus Christ are presented here and there in sermons and class lectures. For years I've had the desire to assemble all of the pieces together to form 'the big picture' of our Saviour. In my own mind I wanted to replace the fragmented ideas with one coherent whole that harmonized with every part of itself. This book is the result of that desire.

Of course, comprehension of the Godhead is beyond the human mind. We can see only a small part, and even about that small part scholars are not always in agreement. Obviously, dogmatism cannot be characteristic of any serious and honest study of the subject.

Yet the concepts as they are presented in these lessons harmonized with each other in such a way that as each part was fitted into place, my involuntary response was, "Well, of course...!" It has been my determination not to print the book until I was satisfied that none of the conclusions conflicted with any other, but rather that each one helped to deepen the understanding of the whole. In a study of any Bible topic, this method is the best safeguard against misconstruction of truth. I believe it is also reliable in regard to a study of the Godhead.

As readers, naturally you may hold other views on some of the points. Or there may be full agreement on all of them. Regardless, it is my prayer that each reader will study with an open mind but will be slow about forming or accepting conclusions, especially in regard to thoughts perhaps not previously considered. During fifteen years of studying these concepts, a body of supportive scriptures have assembled themselves in my mind as I read there and there and studied on many other themes. Always, though, I kept

the search in mind and when I came across a scripture that supported an idea or seemed to conflict with it, I added it to my growing body of references. So the scriptures themselves have formed the direction of the study and shaped the conclusions into their present form.

I have deliberately written out each Scripture reference so that even those students who do not have their own copy of God's word may understand what is being said. Also, though I have read from the switings of many scholars, it is my conviction that Biblical messages must be taught from the Scriptures and not from the minds of men. For that reason, and particularly with this subject, I have used related Bible references to explain passages, rather than quoting from any other author.

It is my suggestion that class groups plan to use the material for at least two quarters, going through it the first time in order to get the whole picture in mind, and then using the second quarter for a more thorough study of the concepts.

2Corinthians 3:18 assures us, "But we all, with open face beholding as in a glass the glory of the Lord, are changed into the same image from glory to glory, even as by the Spirit of the Lord". If we want to be like Him, we must devote more of our study time to beholding His image in the glass.

The deepening of my own love for God and the closeness with our Lord are the result of this study, and I treasure this as truly "the pearl of great price". God bless you, also, as you join me in the search to better know Him who is love.

***- Betty Burton Choate***

# 1. యేసుక్రీస్తు

## (Jesus Christ)

ప్రతి మానవుని హృదయంలో ఒక మతం మరియు దేవుడు ఉంటాడు. విరక్తుడు, గర్విష్ఠుడు తనను తాను మాత్రమే విశ్వసించవచ్చు, అయితే, అది విశ్వాసం మరియు అది అతని మతం అవుతుంది.

మరో విపరీతమైన విషయం ఏమిటంటే, అజ్ఞానంతో మరియు మూఢనమ్మకంతో, తాను విన్న ప్రతి దేవుడిని, ఒకరిని కూడా విడిచిపెట్టి కించపరచకుండా పూజించేవాడు. యుగాలుగా మనిషి మారలేదు.

గర్వహృదయం దేవుడు చాలా కాలం క్రితం ఇలా చెప్పడానికి ప్రేరేపించింది. ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా – గర్విష్ఠుడవై – నేనొక దేవతను, దేవతనైనట్టు సముద్రము మధ్యను నేను ఆసీను డనై యున్నాను అని నీవనుకొనుచున్నావు. నీవు దేవుడవు కాక మానవుడవై యుండియు దేవునికి తగినంత అభిప్రాయము కలిగియున్నావు, (నీ జ్ఞానముచేతను నీ వివేకము చేతను ఐశ్వర్యము నొందితివి, నీ ధనాగారములోనికి వెండి బంగారములను తెచ్చుకొంటివి. నీకు కలిగిన జ్ఞానాతిశయము చేతను వర్తకము చేతను నీవు విస్తారమైన ఐశ్వర్యమును సంపాదించుకొంటివి; నీకు ఐశ్వర్యము కలిగినదని నీవు గర్వించినవాడవైతివి).

దేవునికి తగినంత అభిప్రాయము కలిగియున్నవాడా, ఆలకించుము; నేను పరదేశులను అన్యజనులలో క్రూరులను నీ మీదకి రప్పించుచున్నాను, వారు నీ జ్ఞాన శోభను చెరుపుటకై తమ ఖడ్గములను ఒరదీసి

నీ సౌందర్యమును నీచపరతురు. నిన్ను పాతాళములో పడవేతురు; సముద్రములో మునిగి చచ్చిన వారివలెనే నీవు చత్తువు. నేను దేవుడనని నిన్ను చంపువాని యెదుట నీవు చెప్పుదువా నిన్ను చంపువాని చేతిలో నీవు మానవుడవే కాని దేవుడవు కావు గదా! సున్నతి లేని వారు చంప బడురీతిగా నీవు పరదేశుల చేత చత్తువు, నేనే మాట యిచ్చియున్నాను. ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.

ఏథెన్సు వీదులలో మరొక విపరీతమైనది మనకు కనిపిస్తుంది. మరియు పౌలు ఈ విధంగా చెబుతూ; – ఏథెన్సు వారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతా భక్తిగలవారై యున్నట్టు నాకు కనబడు చున్నది. నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దాని మీద – "తెలియబడని దేవునికి" అని వ్రాయబడి యున్నది. కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచురపరచుచున్నాను. జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశము భూమికిని ప్రభువైయున్నందున హస్తకృతములైన ఆలయములో నివసింపడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువయున్నట్టు మనుష్యుల చేతులలో సేవింప బడువాడు కాడు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయన యందు బ్రతుకుచున్నాము; చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె – మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును

చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమైయుండి, మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన బంగారమునైనను, వెండినైనను రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు. ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించు చున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతినను సరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసి యున్నాడు (అపో.కా. 17:22-31).

ఈ రెండు విపరీతముల మధ్య ప్రజలు ఉన్నారు. వీరు తమ సాధారణ జీవితాలను గడుపుతూ మతం గురించి లోతైన ఆందోళన అనుభవించ లేనంతగా ఉన్నారు. ముఖ్యంగా అందరూ మంచి మనుష్యులుగా ఉండుటకు ప్రయత్నిస్తున్నారు. ఇలా ఉండుట ద్వారా దేవునికి సంతృప్తి కలుగుతుందని విశ్వసిస్తారు. మెట్టుకు మంచిగా ఉండుట ముఖ్యం, అన్ని మతాలకు అది అవసరమైయున్నది. అవును, అన్ని మతాలు వ్యక్తిగత మంచితనాన్ని బోధిస్తాయన్నది నిజం. ప్రశ్న ఏమిటంటే, మనల్ని దేవునికి ఆమోదయోగ్యంగా మార్చడానికి మనుష్యుని మంచితనం సరిపోతుందా? వాస్తవానికి ఏ మతమూ అటువంటి సిద్ధాంతాన్ని బోధించదు, ఎందుకంటే అన్నిటికీ కొన్ని రకాల బహుమతి లేదా త్యాగం, యోగ్యత లేదా క్షమాపణ వంటి కొన్ని వ్యవస్థలు కావాలి.

కొన్ని మతాలు ద్రవ్యత్యాగాల ద్వారా క్షమాపణను బోధిస్తాయి; కొన్ని జంతు బలుల ద్వారా, కొన్ని తపస్సు చర్యల ద్వారా, ఒకరి స్వంత శరీరానికి తీవ్రమైన శారీరక వేధింపుల ద్వారా, కొందరు పునర్జన్మను బోధిస్తారు. ఒక వ్యక్తి తన చెడు పనులకు భిన్నంగా చేసే మంచి పనులపై కొందరు ఆధారపడతారు. కానీ ఈ మతాలన్నీ సారాంశంలో ఒకటే

చెబుతున్నాయి; మనిషి తన స్వంత ప్రయత్నాల ద్వారా తనను తాను రక్షించుకోవాలి మరియు తన స్వంత పాపాలకు ప్రక్షాళన చేయాలి. మనిషి తనను తాను రక్షించు కోవడం అసాధ్యం అని ఒక మతం మాత్రమే చెబుతోంది. ఒకే ఒక మతం రక్షకుని అందిస్తుంది. యేసుక్రీస్తు ప్రపంచానికి తీసుకువచ్చిన మతం.

ఎవరైనా ఇలా అనవచ్చు; అయితే ప్రతి మతానికి దాని"స్వంత స్థాపకుడు" దాని స్వంత "పవిత్ర పురుషుడు" ఉంటాడు. ప్రతి సందర్భంలో, ఆ వ్యక్తులు తమ జీవితాలలో సత్యాలు అని నమ్మేవాటిని బోధించడానికి అంకితం చేసారు, మరియు కొన్ని సందర్భాలలో వారు అమరవీరులుగా కూడా మరణించారు. కాబట్టి అన్ని మతాలు మంచివి. పవిత్ర పురుషులందరూ మంచివారు మరియు బుద్ధుడు, కృష్ణుడు ఇంకా చాలా మందివలె యేసుక్రీస్తు ప్రభువు.

ఇది నిజమా? యేసుక్రీస్తు అనేక మందిలో ఒకడు మాత్రమేనా? ఆయన తన మరణం ద్వారా ప్రపంచానికి అందించిన మతం అనేది అన్ని మాతాలలో కనిపించే సత్యానికి భిన్నమైన రూపమా?

కాకపోతే యేసును వేరు చేసేది ఏమిటి? ఆయన ఏమిచేసాడు, మరి ఎవ్వరూ ఇవ్వనిది లేదా చేయనిది ఆయన ఏమి చేయాలి, అందించాలి?

యేసుక్రీస్తు ఈ విధంగా అన్నారు.

"నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు" (యోహాను 14:6)

ఈ మాటలతో దేవుణ్ణి చేరుకోవడానికి మనకున్న ఏకైక మార్గం ఆయనే అని చెప్పుకున్నాడు. అతను ఏ అధికారంతో అలాంటి ప్రకటన చేసాడు? అతను నిజం మాట్లాడుతున్నాడా? అలా అయితే, ఈ ప్రపంచం

లోని అనేకమందిలో ఆయన కేవలం ఒక ప్రభువు మాత్రమే కాదు; అతడు "ప్రభువు". ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవడమే మన అధ్యయనం యొక్క ఉద్దేశ్యం.

# ౨. ఆయన పూర్వఉనికి మరియు దేవత్వంలో సంబంధం

***(His Pre-existence and Relationship in the Godhead)***

యేసుక్రీస్తు అని పిలువబడే వ్యక్తి యొక్క పాత్ర మరియు అధికారాన్ని అర్థం చేసుకోవడానికి, మనం తప్పక అడగవలసినవి, మొత్తం చిత్రం ఏమిటి? ఆయన ఎవరు? ఆయన మూలం ఏమిటి? ఆయన ఎంత కాలం నుండి ఉన్నారు? కొంతమంది, యేసుక్రీస్తు యొక్క ప్రారంభం ప్రపంచంలోని ఆయన పుట్టుకతో జరిగిందని, ఆయన ఒక మంచి మనిషిగా జీవించాడని, దేవునికి విధేయుడిగా జీవించాడని మరియు దాని ఫలితంగా దేవుడు ఆయనని తన కుమారునిగా గుర్తించేటట్లు ఇతర మనుష్యులకంటే ఉన్నతీకరించాడని చెబుతారు.

అయితే కొందరు, యేసుక్రీస్తు తన తండ్రియైన దేవునితో ఆది నుండి ఉనికి కలిగియున్నాడని చెబుతారు. ప్రపంచంలోకి ఆయన పుట్టుకలో తీసుకు రాబడిన ఏకైక మార్పు భౌతిక మానవశరీరం ఆయన స్వయంగా ధరించడం అని నమ్ముతారు.

ప్రపంచ దృష్టికోణంలో, ప్రవక్తల రూపంలో దేవుని పునరావృత వ్యక్తీకరణలు లేదా వివిధ మానవరూపాలలో తన యొక్క వాస్తవ పునర్జన్మలను విశ్వసించే వారు ఉన్నారు. మానవుని క్రొత్త దిశానిర్దేశం అవసరమైన సమయంలో దేవుడు భూమిపై కనిపించిన వాటిలో యేసు ఒకడని

వారు అంటున్నారు. అనేక సందర్భాలలో, ఒక విషయం గురించి వివాదాస్పద అభిప్రాయాలు తలెత్తుతాయి, ఎందుకంటే ప్రజలు విన్న మాటలు మరియు అభిప్రాయాల నుండి మాట్లాడతారు.

మనకు యేసును గురించి సత్యం తెలియాలంటే మనం ఆయన గురించి ప్రాథమిక సమాచార మూలానికి వెళ్లాలి; "బైబిల్". బైబిల్ ప్రకారం ఆయన ఎవరు? బైబిల్ ప్రకారం ఆయన మూలం ఏమిటి? (యోహాను 1:1-3) మనల్ని తిరిగి ప్రారంభానికి తీసుకువెళ్తుంది, దేవుని యొక్క ప్రారంభమునకు కాదు, ప్రస్తుత విశ్వం మరియు దాని నివాసుల ప్రారంభానికి సంభందించిన దేవుని యొద్దకు.

"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆదికాండము 1:1.) "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1:1-3)

(హెబ్రీ 1:2) "వాక్యము" గురించి చెబుతూ, "ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను".

(కొలస్సీ1:15-7) "వాక్యము" గురించి చెబుతూ, "ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్య మైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయన యందు సృజింపబడెను. ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు".

ఈ వాక్యాలు "వాక్యము" గా గుర్తించబడిన దేవత్వంలో ఒకరిని మనకు పరిచయం చేస్తాయి. ఆయన యొక్క ఈ ప్రారంభ చిత్రాలకు వెళితే, ఆయన తండ్రికి లోబడిన కొడుకు పాత్రను మనం చూడలేము, కానీ దేవత్వంలో "వాక్యం" (ఆయన) యొక్క సంపూర్ణ సమానత్వంను చూడగలము.

## వాక్యము
## (The Word)

వాక్యము దేవుడైయుండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, సృష్టిలో ఆయన సహచరుడు. ఆయనలో జీవముండెను; మానవునికి దేవుని నుండి కలిగిన జీవము కాదు కాని స్వాభావికమైన జీవము. అంటే వాక్యం లోపల దైవత్వ లక్షణం, జీవిత శక్తి, ఏదైనా బాహ్య మూలం నుండి వేరుగా ఉండేది.

ఈ వచనాలలో వాక్యము కూడా ఎవరి ద్వారా ఎవరికోసం సృష్టింపబడినదో గుర్తించబడింది.

ఆయన "అదృశ్యదేవుని ప్రతిరూపం" అని వర్ణించబడ్డాడు. మహిమ యొక్క తేజస్సు, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడు" (హెబ్రీ 1:3). పాత మరియు క్రొత్త నిబంధనల యొక్క సగటు పాఠకుడు పాత నిబంధనకు దేవుడే కేంద్ర బిందువు అని ఆయన కుమారుడైన యేసు క్రీస్తు క్రొత్త నిబంధనకు కేంద్ర బిందువు అని ముగిస్తారు. లోతైన రూపం పూర్తిగా భిన్నమైన చిత్రాన్ని చూపుతుంది.

# ఎల్ మరియు ఎలోహిమ్
## (El and Elohim)

పాతనిబంధన యొక్క హెబ్రీ భాషలో దేవుడు అనే పదమునకు ఏకవచనం మరియు బహువచనరూపము కలదు. పాతనిబంధనలో 'ఎల్' అనే ఏక వచన రూపం దాదాపు 500 సార్లు కనిపిస్తుంది. ఎలోహిమ్ అనే బహువచన రూపం (దానిలో దేవత్వము యొక్క వాస్తవ అర్థాన్ని కలిగిఉంది) ఇది 3000 కంటే ఎక్కువసార్లు కనిపిస్తుంది. అంటే చాలా సందర్భాలలో ఆంగ్ల పాఠకుడు “దేవుడు” అనే పదమును చూసినప్పుడు ఏకవచనంలో ఆలోచన చేస్తాడు, కాని వాస్తవానికి లేఖనాలు దేవత్వాన్ని సూచిస్తున్నాయి అంటే  బహువచనం “దేవుడు, వాక్యము మరియు పరిశుద్ధాత్మ”.

ఈ ఉదాహరణలను గమనించండి :

“ఆదియందు దేవుడు (ఎలోహిమ్–బహువచనం) భూమ్యాకాశములను సృజించెను” (ఆదికాండము 1:1)

దేవుడు (ఎలోహిమ్–బహువచనం) “మన స్వరూపమందు (బహువచనం), మన (బహువచనం) పోలిక చొప్పున” (ఆదికాండము 1:26)

దేవుడైన యెహోవా (ఎలోహిమ్–బహువచనం). “ఆదాము మనలో (బహువచనం) ఒకని వంటివాడాయెను” (ఆదికాండము 3:22).

ఇశ్రాయేలు వినుము. మన దేవుడైన యెహోవా (ఎలోహిమ్–బహువచనం) అద్వితీయుడగు యెహోవా (యెహోవా–ఏక వ్యక్తిపేరు) (హెబ్రీ: అకిడ్ అంటే ఐక్యమైనది అని అర్థం ఒక్కటి మాత్రమే కాదు) (ద్వితీ. 6:4). ఈ లేఖనాలు దేవత్వములో ఉండే బహువచన వ్యక్తిత్వాల సంపూర్ణ ఏకత్వము యొక్క ప్రకటన).

ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా వారి విమోచకుడైన సైన్యముల కధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. "నేను మొదటి వాడను కడపటివాడను; నేను తప్ప ఏ దేవుడును లేడు" (ఎలోహిమ్–బహువచనం) (యెషయా 44:6)

"యెహోవానగు నేను నీకు దేవుడను, (ఎలోహిమ్–బహువచనం) ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడనైన నేనే నిన్ను రక్షించువాడను" (యెషయా 43:3).

అలాగే 'ఎలోహిమ్' అనే బహువచనం ఏకవచన క్రియతో పదే పదే ఉపయోగించబడింది. ఇది దేవుని వ్యక్తిత్వాల ఏకత్వాన్ని మరింతగా ప్రక టిస్తుంది. దీనికి ఉదాహరణ (ఆదికాండము 1:1) ఎలోహిమ్ అనే బహువచనం "సృజించెను" అనే ఏకవచన రూపంతో ఉపయోగించ బడింది. కాబట్టి, పాతని బంధన అంతటా దేవత్వమే పనిచేస్తుందని, దేవుడు (తండ్రి) మాత్రమే కాదని ఈ వచనాల నుండి మనము చూస్తాము కాని మనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న పదం "వాక్యము" (యోహాను 1:1) నుండి మనము చూసాము "ఆయన దేవుడని, ఆయన దేవునితో ఉన్నాడని", దేవుడు, వాక్యము, పరిశుద్ధాత్మ కలిసియున్న దేవ త్వము గురించి అనేక వాక్యములను మనము చదివాము.

దేవత్వములో ఒకరిగా, "వాక్యము" దైవంలో అంతర్లీనంగా ఉన్నా అన్నీ లక్షణాలను కలిగి ఉంటుంది. జీవము, సర్వశక్తి, సర్వాంతర్యామి, సర్వజ్ఞానం, పరిపూర్ణత. ఆయన తప్పని సరిగా సమానత్వం యొక్క స్థానాన్ని కలిగి ఉంటాడు, ఎందుకంటే సంపూర్ణతకు కొలమానం లేదు. కొత్త నిబంధనలో వాక్యము యొక్క పాత్ర గురించి మనకు విధితమే, (యోహాను 1:14) ప్రకటించినట్లుగా "...ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను....".

ఆ విధముగా మనము యేసుక్రీస్తుతో పరిచయము చేయబడ్డాము. అయితే తండ్రికి జన్మించిన జనితైక కుమారుడైన ఆయన గురించి గంభీరమైన అధ్యయనం చేయడానికి ముందు (యోహాను 1:14), "ఆదియందు మరియు వాక్యము శరీరధారియైనప్పటి మధ్య భాగాలను చూద్దాం మరియు ఈ ప్రశ్నకు సమాధానమిద్దాము. పాతనిబంధన కాలంలో ఆయన పాత్ర ఏమిటి?

## పాతనిబంధనలో ఆయన పాత్ర
## (His Role in the Old Testament)

ఈ వాక్యము (సమయం యొక్క సంపూర్ణతతో, శరీరముగా తయారయిన వాడు, యేసుక్రీస్తు) మానవ రూపంలో పుట్టకముందు లోక వ్యవహారాల్లో చురుకుగా ఉన్నారా? లేదా ఆ సమయంలో, విధేయుడైన కొడుకు తన తండ్రి కుడి వైపున కూర్చొని వేదికపైకి వెళ్ళడానికి అతని సమయం కోసం ఎదురుచూస్తున్నాడా?

ఈ ప్రశ్నకు సమాధానమివ్వడానికి, లేఖనాలు చూద్దాము.

*"ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా విమోచకుడైన సైన్యముల కధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు. నేను మొదటి వాడను కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెషయా 44:6)*

*"అల్ఫాయు ఓమెగయు నేనే. వర్తమాన భూత భవిష్యత్కాలములో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చు చున్నాడు" (ప్రకటన 1:8)*

ఈ రెండు వచనాలలో వక్తని సమాంతరంగా గుర్తించడం ద్వారా, క్రొత్తనిబంధనలోని యేసుక్రీస్తు కూడా "ప్రభువు" అని ప్రజలతో సంపూర్ణ శక్తితో మాట్లాడాడని మనం చూస్తాము.

*"యెహోవా తన సేవకుడైన యాకోబును విమోచించెనను సంగతి ఉత్సాహధ్వనితో తెలియజేయుడి; భూదిగంతముల వరకు అది వినబడునట్లు దాని ప్రకటించుడి ఎడారి స్థలములలో ఆయన వారిని నడిపించెను వారు దప్పిగొనలేదు రాతి కొండలోనుండి వారి కొరకు ఆయన నీళ్లు ఉబుకజేసెను. ఆయన కొండను చీల్చగా నీళ్లు ప్రవాహముగా బయలుదేరెను". (యెషయా 48:20,21)*

*"మన పితరులందరు మేఘము క్రింద నుండి అందరూ ఆత్మ సంబంధ మైన ఒకే పానీయము పానము చేసిరి; తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధ మైన బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే" (2కొరింథీ 10:1-4)*

ఈ సమాంతర వచనాల ద్వారా ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి నడిపించినది యేసుక్రీస్తు "ప్రభువు"గా గుర్తించవచ్చు.

## ప్రభువు దూత
## (The Angel of the Lord)

నిర్గమకాండము మూడవ అధ్యాయము (1కొరింథీ 10:1-4) మరియు (యోహాను 8:51-59), పక్క పక్కనే ఉంచినప్పుడు పాతనిబంధనలో "వాక్యము" యొక్క పాత్ర మనం మరింత చక్కగా అర్థం చేసుకోడానికి సహాయపడుతుంది. (నిర్గమ. 3:2) యెహోవా దూత అని పిలువబడే ఒక వ్యక్తి పొద నడిమిని అగ్నిజ్వాలలో మోషేకి

ప్రత్యక్షమాయెను. దేవదూతలు అని పిలువబడే సృష్టింపబడిన జీవులు ఉన్నప్పటికీ, ప్రభువు దూతగా గుర్తించబడిన ఈ వ్యక్తి వారిలో ఒకరు కాదు, ఎందుకంటే 4వ వచనంలో ఆయన ప్రభువుగా, దేవుడిగా పిలువ బడడ్డాడు.

6వ వచనంలో ప్రభువు ఇలా చెప్పారు, "నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడను".

8వ వచనంలో దేవుడు "ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెననెను...".

ఇశ్రాయేలీయులతో నిజానికి వ్యవహరించిన దేవత్వంలోని వ్యక్తి "వాక్యం" అని ఆయన తరువాత మనిషి రూపాన్ని ధరించి యేసుక్రీస్తుగా జన్మించిన వ్యక్తి అని (1కొరింథీ 10:1-4)లో మనము చూసాము. (నిర్గమ. 3:13,14) పరలోకపు ప్రతినిధిని ఇలా అడిగాడు, "నేను ఇశ్రా యేలీయుల యొద్దకు వెళ్ళి వారిని చూచి మీ పితరుల దేవుడు మీ యొద్దకు నన్ను పంపెనని వారితో చెప్పగా వారు - ఆయన పేరేమి అని అడిగిన యెడల వారితో నేనేమి చెప్పవలెనని దేవుని నడిగెను. అందుకు దేవుడు "నేను ఉన్నవాడను అను వాడనైయున్నానని" మోషేతో చెప్పెను. ఆయన - ఉండుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెననెను".

యోహాను 8వ అధ్యాయంలో యేసు యూదులతో చర్చిస్తున్నప్పుడు, సంభాషణ ముగింపులో, ఆయన ఈ ప్రకటన చేసారు. "అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను".

సాధారణంగా దేవుని గురించి ప్రత్యేకంగా ఉపయోగించే ఈ పదాలను ఆయనకు వర్తింపజేసుకోవడం ద్వారా యేసు తన శాశ్వతమైన

ఉనికి గురించి ప్రకటన చేస్తున్నారు. మోషేతో మాట్లాడిన వ్యక్తి తానే అని గుర్తింపజేసు కొంటున్నారు. ఇది విన్నవారు దేవదూషణకు ఆయనను రాళ్లతో కొట్టి చంపాలనే ఉద్దేశ్యంతో రాళ్లను తీయడం ద్వారా ప్రతిస్పందించారు.

ఖచ్చితమైన ఆర్టికల్ "ది" మరియు లార్డ్ ఆఫ్ ది లార్డ్" అనే పద బంధాన్ని ఉపయోగించడం ద్వారా ఈ వ్యక్తి తన పనిలో దేవుని సేవకులుగా ఉన్న సృష్టించబడిన దేవదూతల నుండి భిన్నంగా ఉన్నాడని సూచిస్తుంది. మరికొన్ని ప్రభువు దూత ప్రత్యక్షతలు (నిర్గమ. 32:34; 14:19; న్యాయాధి. 13:6; 2సమూ. 14:17; న్యాయాధి 2:1; యెషయా 63:9; నిర్గమ. 32:34). మరియు 33వ అధ్యాయంలో ప్రభువు ఆయన దూతను ఇశ్రాయేలీయులకు ముందుగా పంపిస్తాను అనే ప్రమాణము మనము చూడగలము.

యోహాను 8తో పాటు నిర్గమ. 2 దూతను దేవత్వములో ఒకరిగా గుర్తిస్తుంది. మరియు (1కొరింథీ 10:1-4)లో ఇశ్రాయేలీయులతో ఉన్న వ్యక్తి యేసుక్రీస్తని (బండ), అలాగే నిర్గమ. 32లో పంపినవాడు ప్రభువు తండ్రి అయిన దేవుడు అని, అయితే పంపబడిన దేవదూత యేసుక్రీస్తుగా మారిన "వాక్యమని" నిర్ధారించవచ్చు.

(న్యాయాధి. 2:1) ఐగుప్తులో నుండి రప్పించినది యెహోవా దూత అని గుర్తించవచ్చు. (న్యాయాధి 13) మనోహ ప్రభువును ప్రార్థిస్తూ, దేవునిదూత, దైవజనుడుని మరల పంపమని వేడుకొన్నట్లుగా కనబడుతుంది.

9వ వచనం "దేవుడు మనోహ ప్రార్థన ఆలకించెను గనుక, ఆ స్త్రీ పొలములో కూర్చుండగా దేవుని దూత ఆమెను దర్శించెను".

పంపినవారు ప్రభువుగా పంపబడినవాడు దేవుని దూతగా మనము చూస్తాము. (యెషయా 63:7-10)లో ప్రభువుని, ఇశ్రాయేలును విమోచించిన ఆయన సన్నిధి దూతను మరియు పరిశుద్ధాత్మను, దేవత్వములో ఉన్న ముగ్గురు వ్యక్తుల గురించి ప్రస్తావన చేయబడింది.

## పాతనిబంధనలోని ప్రవచనాలు క్రీస్తుకు వర్తిస్తాయి (Old Testament Prophecies Applied to Christ)

పాతనిబంధన అంతటా దేవుని గూర్చి ప్రకటనలు, ప్రవచనాలు చేయబడ్డాయి. క్రొత్త నిబంధనలోని సమాంతర వచనాలు యేసుక్రీస్తుకు వర్తింప జేయబడ్డాయి, ఆయన ద్వారా నెరవేర్చబడ్డాయి.

| పాతనిబంధన (Old Testament) | క్రొత్తనిబంధన (New Testament) |
|---|---|
| (యెషయా 40:3) ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించు చున్నాడు"ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి: ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి" | ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినవాడితడే (యోహాను, అరణ్యములో కేకలు వేయునొకని శబ్దము. "ప్రభువు మార్గము సిద్ధపరచుడి ఆయన త్రోవలు సరాళము చేయుడి" తరువాత (యోహాను 1:29) "లోక పాపము మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల కొరకు మార్గము సిద్ధం చేస్తున్నానని తెలియజేస్తాడు". |

(కీర్తన 24:9,10) "మహిమగల రాజు ప్రవేశించునట్లు మిమ్మును లేవనెత్తుకొనుడి. మహిమగల యీ రాజు ఎవడు? సైన్యములకధిపతి యగు యెహోవాయే, ఆయనే యీ మహిమ గల రాజు"

(యిర్మీయా 23:5) యెహోవాఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు – రాబోవు దినములలో నేను దావీదునకు నీతి చిగురు పుట్టించెదను; అతడు రాజై పరిపాలన చేయును, అతడు వివేక ముగా నడుచుకొనుచు కార్యము జరి గించును, భూమిమీద నీతిన్యాయ ము లు జరిగించును. యెహోవా మనకు నీతియని అతనికి పేరు పెట్టుదురు"

(యెషయా 8:13,14) సైన్యముల కధిపతియగు యెహోవాయే పరిశుద్ధు డనుకొనుడి మీరు భయపడవలసిన వాడు ఆయనే; అప్పుడాయన మీకు పరిశుద్ధ స్థలముగా నుండును. అభ్యంతరము కలిగించు బండగాను ఉండెను; యెరూషలేము నివాసులకు బోనుగాను చిక్కు వలగాను ఉండును.

(1కొరింథీ 2:8) అది లోకాధి కారుల్లో ఎవనికి తెలియదు; అది వారికి తెలిసి యుండిన యెడల సిలువ వేయక పోయియుందురు" (యాకోబు 2:1) "మహిమా స్వరూపి యగు మన ప్రభువైన యేసుక్రీస్తు...

(1కొరింథీ1:30) "ఆయన మూల ముగా (దేవుడు) మీరు క్రీస్తు యేసు నందున్నారు. దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానము నీతియు, పరిశుద్ధతయు విమోచన మాయెను"

(అపో.కా. 2:34–36) ఈ విధము గా ప్రకటిస్తుంది, "దావీదు పరలోకం నకు ఎక్కిపోలేదు; అయితే అతడిట్ల నెను– "నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద పాదపీఠముగా ఉంచువరకు నీవు నా కుడి పార్శ్వ మున కూర్చుండమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను. మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువు గాను క్రీస్తుగాను నియమించెను"

(మలాకీ 3:1) "ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను; మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును. ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".

(లూకా 1:76) బాప్తిస్మమిచ్చు యోహాను గురించి "మరియు ఓ శిశువా, నీవు సర్వోన్నతుని ప్రవక్తవనబడుదువు ఆయన మార్గములను సిద్ధపరచుటకై నీవు ప్రభువునకు ముందుగా నడుతువు"

(యోహాను 1:30) యోహాను స్వయంగా యేసుక్రీస్తు గురించి చెప్పెను "నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు". ఆయన నాకంటే ప్రముఖుడు గనుక నాకంటే ముందటి వాడాయెనని (ముందుగా ఉనికి కలిగిన వాక్యము, యేసుక్రీస్తు)

(యోవేలు 2:32) "ఆ దినమున యెహోవా నామమును బట్టిఆయనకు ప్రార్థన చేయువారందరును రక్షింపబడుదురు".

(1కొరింథీ 1:2) "క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడిన వారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికిని, మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రార్థించు వారికందరికిని..."

ప్రేరణ ద్వారా కీర్తనా కారుడు (కీర్తన 45:1,6,7)లో ఈ విధంగా చెప్పెను. "ఒక దివ్యమైన సంగతితో నా హృదయము బహుగా ఉప్పొంగుచున్నది. దేవా, నీ సింహాసనము నిరంతరము

(హెబ్రీ1:8) దేవుడు కుమారుని గూర్చి చెబుతూ "దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచునది; నీ రాజదండము న్యాయార్థమైనది. నీవు నీతిని ప్రేమించితివి, దుర్నీతిని ద్వేషించితివి.

నిలుచును; నీ రాజదండము న్యాయార్థమైన దండము. నీవు నీతిని ప్రేమించి భక్తిహీన తను ద్వేషించుచున్నావు; కావున దేవుడు నీ దేవుడే చెలికాండ్ర కంటే హెచ్చగునట్లుగా నిన్ను ఆనంద తైలముతో అభిషేకించియున్నాడు.

అందుచేత దేవుడు నీ దేవుడు నీతోడి వారికంటే నిన్ను హెచ్చించునట్లు ఆనంద తైలముతో అభిషేకించెను".

(కీర్తనలు 102:25।27) "ఆదియందు నీవు భూమికి పునాది వేసితివి. ఆకాశములు కూడా నీ చేతిపనులే. అవి నశించును గాని నీవు నిలిచి యుందువు; అవియన్నియు వస్త్రమువలె పాతగిలును"

(హెబ్రీ 1:10) "వాస్తవానికి తండ్రియైన దేవుడు యేసుక్రీస్తు గురించి ప్రకటించినది "ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి; ఆకాశములు కూడా నీ చేతిపనులే; అవి నశించును గాని నీవు నిలిచి యుందువు. అవన్నియు వస్త్రమువలె పాతగిలును; ఉత్తరీయమువలె వాటిని మడచివేతువు; అవి వస్త్రమువలె మార్చబడును గాని నీవు ఏకరీతి గానే యున్నావు. నీ సంవత్సరములు తరుగవు"

పాతనిబంధన అంతటా, దేవుడు వివిధవ్యక్తులతో మాట్లాడాడు, భవిష్యత్తులో జరిగేవాటిని గురించి ప్రవచనాలు వ్రాయడానికి వారిని ప్రేరేపించారు. వీటిలో చాలా వరకు క్రీస్తు రాకడ మరియు ఆయన పనిని గురించి వివరించాయి. మరియు ప్రవక్తలు

దేవుని యొక్క ప్రేరేపణ గురించి (1పేతురు1:10) "మీకు కలుగు ఆ కృపను గూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణను గూర్చి పరిశీలించుచు, తమయందున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు విషయమై శ్రమలను గూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలను

కూడా ఆయన గురించి ఏమి వ్రాసారో అర్థం చేసుకోలేదు. దేవుడు అయితే వారిద్వారా మాట్లాడినవ్యక్తిగా గుర్తించబడ్డారు. "దేవుడైన యెహోవా ఇలా అంటున్నాడు" (యెషయా 52:4)

గూర్చియుముందుగా సాక్ష్యమిచ్చునప్పుడు, ఆ ఆత్మ, యే కాలమును, ఎట్టికాలమును సూచించవచ్చునో దానిని విచారించి పరిశోధించిరి"

పాత మరియు క్రొత్త నిబంధనలోని ఈ గ్రంథాలు భాగాల నుండి మన ము ఏ సారాంశము తీసుకొనవచ్చును?

## సారాంశము
## (Summary)

1. పాతనిబంధనలోని వాక్యము యొక్క చిత్రణను మనము యెహోవా, దేవుడు, ప్రభువు, సంపూర్ణ అధికారంతో మాట్లాడుట మనము చూస్తాము.

   ప్రభువు (వాక్యము, యేసుక్రీస్తు) చేసిన ప్రకటనలో మరియు ప్రభువు (తండ్రి) చేసిన ప్రకటనలో అధికారం మరియు ఆధిపత్య స్వరములో ఏ బేధము కనబడదు. వారి మాట కూడా ఒకే రీతిగా ఉంటుంది.

2. ప్రభువు గురించి చేసిన ప్రవచనాత్మక ప్రకటనలో (వాక్యం ద్వారా నెరవేర్చబడిన, యేసుక్రీస్తు), ఆయన మహిమగల ప్రభువు, తండ్రి, మరియు యెహోవాగా గుర్తించబడ్డారు. ఈ వర్ణన దేవత్వములో మహిమ మరియు సమానత్వానికి సంబంధించినది.

3. దేవుడు మరియు మానవుల మధ్య మధ్యవర్తి అయిన యేసుక్రీస్తు అనే పదం యొక్క భవిష్యత్తు పాత్రను సూచించే వాక్యాలు కూడా మనము చూస్తాము. పదే పదే, ఆయన మానవునితో ప్రత్యక్షంగా

వ్యవహరించే దేవత్వములో ఒకరు. క్రొత్త నిబంధనలో మనము చూసినట్లుగా యేసుక్రీస్తుతో మోషే యొక్క అనుభవాన్ని (నేను ఉన్నవాడను), ఇశ్రాయేలీయుల అరణ్య అనుభవం యొక్క దేవుడు, యేసుక్రీస్తు, ప్రవక్తలకు సాక్ష్యమిచ్చిన క్రీస్తుఆత్మ (1పేతురు 1:10, 11) యేసుక్రీస్తుగా మనము గుర్తించవచ్చు. చాలా సంద ర్భాలలో, మనమే దేవత్వములో ఏ వ్యక్తి మాట్లాడుచున్నాడో, లేదా ప్రవర్తిస్తు న్నాడో గుర్తించలేము. తెలుసుకొనుటకు క్రొత్తనిబంధనలో వివరణ లేదు, కాని ఆయన శరీరంలో అసలు పుట్టకముందే వాక్యం మధ్య వర్తిత్వ పాత్రలో ఇప్పటికే చాలా ఇతర సార్లు పనిచేసినట్లు అని పించవచ్చు. అన్నిటికంటే దేవుని మనస్సులో ఆయన "జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల" (ప్రకటన 13:8)

4. మనము రాబోయే మధ్యవర్తి యొక్క సంగ్రహావలోకనాలను చూడ టమే కాకుండా, పాత నిబంధన కాలంలో మధ్యవర్తి తన పాత్రలో వ్యవహరించిన అరుదైన సందర్భాలను మనం చూస్తాము. "కావున దేవుడు నిన్ను ఆనంద తైలముతో అభిషేకించియున్నాడు" (కీర్తన 45:7)

5. అలాగే దేవుని దూత "పంపబడిన వానిచేత" పంపబడినది అయిన ప్పటికీ ఆ పనులను నిర్వర్తించడంలో కూడా ఆయన ప్రభువుగా మరియు దేవునిగా పిలువబడ్డారు మరియు ఆయన మరొకరికోసం మాట్లాడు తున్నానని ఎప్పుడూ చెప్పకుండా, స్వాభావిక అధికారంతో దేవుడిగా మాట్లాడాడు. ఉదాహరణకు, యెహోవా దూతగా (నిర్గమ. 3:4)లో "మోషే ఆ తట్టు వచ్చుట యెహోవా చూచెను. మోషే మోషే అని అతని పిలిచెను... నేను నీ తండ్రి దేవుడను".

అయితే యేసు మాట్లాడినప్పుడు, "నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను" (యోహాను 5:43).

ఆయన స్వరం ఎల్లప్పుడూ దేవునికి లోబడి ఉంటుంది మరియు దేవుని అధికారం ద్వారా పంపబడుతుంది.

కాబట్టి, దేవత్వము, ఆయన మహిమ మరియు అధికారం చొప్పున పాతనిబంధన అంతటా మానవుని వ్యవహారాలలో చురుకుగా పాల్గొంటున్నట్లు చిత్రీకరించబడింది. వాక్యం కుమారునిగా తండ్రికి కుడివైపున కూర్చున్నవాడిగా కాకుండా సమానమైన భాగస్వామ్యం కలిగిన వాడుగా, స్వాభావికమైన అధికారం, మహిమతో పనిచేసినట్లుగా మనము చూస్తాము.

అయితే పాతనిబంధన చిత్రీకరణ మరియు క్రొత్త నిబంధన చిత్రణ మధ్య మార్పుకు కారణమేమిటి? పాతనిబంధనలో సమానత్వం యొక్క నమూనాను మరియు క్రొత్తనిబంధనలో విధేయత యొక్క నమూనాను మనం ఎందుకు చూస్తాము? పాత్రలలో ఇంత వ్యత్యాసం రావడానికి కారణం ఏమిటి?

# 3. రిక్తునిగా చేసుకొనడం

## (The Emptying)

సాధారణంగా దేవత్వము గురించినటువంటి పుస్తకాలు మరియు పాఠాలు సమయపట్టికను పూర్తిగా విస్మరించడం ద్వారా, ఈ అంశం గురించిన అన్ని లేఖనాలు కేవలం ఒకదానికొకటి జోడించబడతాయి. మనము ఆచరించే దానికి "దేవుడు ఇలా అంటున్నాడు" అని మన స్ఫూర్తిగా విశ్వసిస్తూనే, రక్షణ యొక్క అంశాన్ని మనము అస్పష్టమైన

రీతిలో అధ్యయనం చేయడం వలన చాలా తప్పు నిర్ధారణలకు చేరు కుంటాము. మనం మొదట వాక్యమును సరిగ్గా విభజించడం ఎలాగో నేర్చుకొనేంత వరకు రాజ్యం లేదా సంఘం గురించినది ఏది బైబిల్ ప్రకారం అర్థవంతముగా అనిపించదు.

దేవత్వము విషయంలో కూడా అదే చట్టం వర్తిస్తుంది. దేవుని కుమారుని పుట్టుక దేవత్వములో సంబంధానికి మరియు దేవునికి మనిషికి ఉన్న సంబంధానికి ప్రధాన విభజన రేఖ అని మనం గ్రహించనంత వరకు మనం నిజమైన దృక్పథాన్ని చూడలేము. ఈ అంశంలో ప్రతీ లేఖనాన్ని ప్రశ్నల వెలుగులో తప్పనిసరిగా పరిగణించాలి. ఈ వాక్యం ఎప్పుడు వ్రాయబడింది? వాక్యం శరీరముగా రావడానికి ముందా లేదా తర్వాత దేవత్వము గురించి మాట్లాడుతున్నారో లేఖనాలను సరిగ్గా విభజించినప్పుడు అస్పష్టంగా లేదా గందరగోళంగా లేదా విరుద్ధంగా అనిపించే అనేక వాక్యాలు మనకు సులభముగా అర్థమవుతాయి.

మానవునితో దేవుని వ్యవహారాల చరిత్రను అర్థం చేసుకోవడానికి కూడా, మనం వాక్యాన్ని సరిగ్గా విభజించాలి. కొన్ని సార్లు, దేవుని పని యొక్క సాధారణ చిత్రాన్ని అభివృద్ధి చేయడంలో, ప్రారంభ సంవత్సరాలలో ఆయన కుటుంబాల తండ్రులతో వ్యవహరించారని ప్రజలు అనుకుంటారు, అయితే ఈ పద్ధతి అసమర్థంగా నిరూపించబడినప్పుడు దేవుడు మోషే ద్వారా ఇచ్చిన ధర్మశాస్త్రాన్ని ప్రయత్నించాడు. ఇశ్రాయేలీయులతో వ్యవహరించడానికి ఇశ్రాయేలీయులు విగ్రహాలను ఆరాధించడానికి పదే పదే దేవుని నుండి తిరిగినప్పుడు, చివరకు యేసుక్రీస్తును పంపించడానికి ప్రయత్నం చేసారని భావించేవారు కొందరు ఉన్నారు. ఆయన ద్వారా క్రైస్తవ మతం ప్రపంచంలోకి వచ్చింది మరియు ఇప్పుడు ప్రజలు దేవుని అనుసరించాలని ఎంచుకుంటే వారు మానవునికి ఇచ్చిన క్రీస్తు చట్టం ద్వారా అలా చేయవచ్చు.

# కేంద్ర బిందువు
## (The Focal Point)

ఈ రూపురేఖలు మనుష్యులతో వ్యవహరించడంలో దేవుని సాధారణ ఆలోచన చూపుతున్నప్పటికీ, విచారణ మరియు లోపం పద్ధతులు తప్పు. మునుపటి వ్యవస్థ విఫలమైనందున దేవుడు ఒక వ్యవస్థను మరొక వ్యవస్థతో భర్తీ చేయలేదు. దీనికి విరుద్ధంగా, మానవుడు పాపం చేసి, తప్పిపోతాడని దేవునికి మొదటి నుండి తెలుసు. మనిషిని రక్షించడానికి ఏమి అవసరమో ఆయనకు తెలుసు. ఆయన చేసినదంతా ఆ ఒక్క లక్ష్యాన్ని చేరుకోవడమే, విశ్వాసుల యొక్క రక్షణ.

(ప్రకటన 13:8) మాట్లాడుతుంది, "...జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల..." (2తిమోతి 1:9) క్రైస్తవులు పిలువబడ్డారు అని చెబుతుంది. అనాది కాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింప బడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడి నదియునైన తన కృపను బట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను". మొదటి నుండి, మానవుని రక్షించడానికి దేవుని యుగయుగాల ప్రణాళికలో ఒక కేంద్ర బిందువు ఉంది. వాక్యము శరీరధారియై యేసుక్రీస్తుగా రావడం మరియు పాపశిక్షను చెల్లించుటకు ఆయన త్యాగం. దేవుడు మరియు మానవుల మధ్య అన్నీ ఇతర వ్యవహారాలు కేవలం మధ్యంతరంగా ఉన్నాయి, యేసుక్రీస్తు వచ్చి యుగాల మొత్తం అవసరాన్ని పూరించే వరకు ఆ క్షణం యొక్క అవసరము పూరించరు. ఈ మొత్తం చిత్రంలో, మునుపటి అధ్యాయం యొక్క చిత్రీకరణకు మరియు ముగింపు ప్రశ్నకు తిరిగి వెళ్దాం.

పాతనిబంధన చిత్రీకరణ మరియు క్రొత్తనిబంధన చిత్రణ మధ్య మార్పుకు కారణమేమిటి? పాతనిబంధనలో సమానత్వం యొక్క నమూనాను మరియు క్రొత్తనిబంధనలో విధేయత యొక్క నమూనాను మనం ఎందుకు చేస్తాము? పాత్రలలో ఇంత వ్యత్యాసం రావడానికి కారణమేమిటి?

(ఫిలిప్పీ 2:5–8) మనకు ఏమి జరిగిందో అర్థం చేసుకోవడానికి ఉపయోగ పడుతుంది. "క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి" ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి... – ఆయన మొదటి నుండి దేవుని స్వరూపము కలిగియున్నాడు (ఆధునిక ఆంగ్లము N.T.)

- ఆదినుండి దైవ స్వభావము (20 శతాబ్దపు N.T.)
- ఆయన స్వతహాగా ఎప్పుడూ దేవుడే (ఫిలిప్పు)
- అతని స్వభావము మొదటి నుండి దైవికం (నాక్స్).
- దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని (NKJ)
- దేవునితో సమానత్వం బలవంతముగా నిలుపుకోవాలని భావించలేదు (క్రొత్త నిబంధన ఆధునిక ఆంగ్లం)
- దేవునితో సమానత్వంపై ఉండడాన్ని గ్రహించాల్సిన పనిగా భావించలేదు (అమెరికన్ స్టాండర్డ్)
- దేవునితో సమానత్వాన్ని బలవంతంగా నిలుపుకోవాలని గుర్తించలేదు (ఆధునిక ఆంగ్లంలో N.T.)
- దేవునితో సమానమని అతని విశేషాధికారాలను అంటుకొనలేదు (ఫిలిప్స్)

❖ ఇంకా ఆయన అతుక్కోవాల్సిన అన్ని విషయాల కంటే దేవునితో సమానత్వాన్ని చూడలేదు (20వ శతాబ్దం N.T.)

కాని తనకంటూ పేరు తెచ్చుకోలేదు (NKJ)

❖ కాని తనను తాను ఖాళీ చేసుకున్నాడు (అమెరికన్ స్టాండర్డ్)

❖ కాని ప్రక్కన పెట్టాడు (గుడ్ స్పీడ్)

❖ కాని అతనే (అతని కీర్తిని) తొలగించుకున్నాడు (కోనిబేర్స్ మరియు హౌసన్)

❖ కాని తనను తాను తొలగించుకున్నాడు (అన్ని అధికారాలు మరియు సరైన గౌరవం నుండి (యాంప్లిఫైడ్ N.T.)

దాసుని స్వరూపమును ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసి కొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మర ణము పొందు నంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధే యత చూపిన వాడై తన్ను తాను తగ్గించుకొనెను (NKJ).

(యోహాను 1:1) లో మనము గుర్తు చేసుకుంటూ మనం చదువు తాము "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను".

అయినప్పటికీ "సమయం యొక్క సంపూర్ణత" వచ్చినప్పుడు అనగా మానవ చరిత్రలో సిద్ధమైన క్షణం (గలతీ 4:4) వాక్యము మనిషిగా మాంసంలా పుట్టడం కోసం ఆయన కీర్తి మరియు ఆయన స్వాభావిక హక్కుల నుండి మరియు దేవత్వంలో అధికారాల నుండి తనను తాను ఖాళీ చేసుకొన్నారు.

## రిక్తునిగా చేసుకొనడం యొక్క విశ్లేషణ (Analysis of the Emptying)

ఈ “రిక్తునిగా చేసికోవడం”లో ఏమి చేర్చబడి ఉంటుందో మనం విశ్లేషించాలి. మొదటిగా ఆయన స్వయం–అస్తిత్వ ఆత్మ ఆయన స్వయం ఉండకుండా ఉండలేదు. మనిషి యొక్క ఆత్మ ఉనికిలోకి వచ్చిన తరువాత దాని ఉనికి నుండి ఎప్పటికీ బయటపడదు, అలాగే వాక్యము యొక్క దేవత్వ అస్తిత్వ సారాంశము కూడా అలాగే ఉండిపోయింది. ఇంకా తనకు తానుగా ఉన్న గుణాలు మారలేదు. ఆయన పవిత్రతను పక్కన పెట్టలేము. ఎందుకంటే అది అపవిత్రతతో సమానము. ప్రేమ యొక్క గుణం ఖాళీ చేయబడదు ఎందుకంటే దానికి ఆయన ప్రేమ రహితంగా మారవలసి ఉంటుంది. న్యాయం అనే లక్షణాన్ని ప్రక్కన పెట్టాలంటే, ఆయన అన్యాయం చేయవలసి ఉంటుంది. దయ అనే గుణం లేకుంటే కనికరం లేకపోవడం, నిజాయితీ అనే లక్షణాన్ని ప్రక్కన పెడితే దాని స్థానంలో అసత్యం మిగిలి ఉంటుంది. దేవత్వం యొక్క ఈ లక్షణాలలో ఏదీ మార్చబడలేదు. వాక్యం మాంసంగా మారినప్పుడు కూడా, ఇవన్నీ ఆయనలో మిగిలిపోయాయి. ఎందుకంటే వాటిని తగ్గించినట్లయితే, వాటి స్థానంలో చెడు యొక్క కొలమానం అంగీకరించాల్సి వస్తుంది.

ఆయన తనను తాను ఖాళీ చేసినప్పుడు ఆయన ఏమి వదులు కున్నాడు? ఆయన గుణాలు కాదుగాని, దైవంలో అంతర్లీనంగా ఉన్న హక్కులు మరియు అధికారాలు వదులుకున్నాడు. ఆయన తప్పు చేయ కుండా సమానత్వమును వదులుకోగలిగారు. మనుష్యుడు దేవునికి లోబడి ఉన్నందున ఆయన విధేయత చూపించారు. ఆయన సర్వజ్ఞాని, సర్వశక్తి మంతుడు, సర్వాంతర్యామి కలిగి యున్నటువంటి శక్తులను ఏమి తప్పు చేయకుండా వదులుకోగలిగాడు. ఫలితం మనిషి ఆధారపడటం వలన

ఆధారపడటం మాత్రమే, తద్వారా ఖాళీ చేయబడినటువంటి వాక్యము ఆలోచించగలదు, నేర్చుకోగలదు మరియు ఎదిగి మనిషిలాగా పనిచేయ గలదు.

## రెండవ ఆదాము
## (The Second Adam)

వాక్యము ఈ విధముగా జన్మించినప్పుడు, నిజానికి "రెండవ ఆదాము" శరీరంలో మనిషి, ఆదాము పతనం తరువాత ఏ మనిషి లేనంత పవిత్రుడు (1కొరింథీ 15:21,22, 45–49). మనిషి భౌతికంగా (శరీరం) మరియు ఆత్మీయంగా (ఆతని ఆత్మ, ఆలోచన, జ్ఞానం) చేయ బడ్డాడు. యేసుక్రీస్తు సిద్ధపరచబడిన భౌతిక శరీరం మరియు ఖాళీ చేయబడిన వాక్యంతో కూడి ఉన్నాడు.

మనిషికి తనలో అంతర్లీనంగా ఏమీ లేదు. ఆయనకు కలిగి ఉన్న ప్రతీదీ దేవుని నుండి ఉద్భవించింది, తద్వారా మనిషి పూర్తిగా దేవుని కృప మరియు ఆశీర్వాదాల మీద ఆధారపడియుంటాడు. వాక్యం, వివర ణాత్మక అధ్యయనం ద్వారా చూడబోతున్నట్లుగా మానవుడు పూర్తిగా ఆధారపడినట్లే, తన స్వాభావిక శక్తిని ప్రక్కన పెట్టి, దేవునిపై పూర్తిగా ఆధారపడే స్థితిలో తనను తానుఉంచుకున్నాడు. తనను తాను ఖాళీ చేసుకోవడం అంటే ఇదే. ఆయన మానవ శరీరంలో జన్మించినప్పుడు ఆయన అంగీకరించిన పరిమిత కారకం ఇది.

# 100% దేవుడు మరియు 100% మానవుడు
# (100% God and 100% Man)

ప్రపంచంలో క్రీస్తును గురించిన మన భావనలో, ఆయన ఖాళీ చేయటం యొక్క ప్రభావాన్ని పట్టించుకోకపోవడం అంటే ఆయన గురించి వక్రీకరించిన అవగాహనను సృష్టించడమే. ఈ వాస్తవాన్ని విస్మరించడం వలన క్రీస్తు 100% దేవుడు మరియు 100% మనిషి అని తప్పుడు బోధనకు దారితీసింది, ఆయన ఒకే శరీరంలో నివసించే వేర్వేరు వ్యక్తులుగా ఆయన మానవాతీత క్రియలు చేసినప్పుడు, దేవుని భాగం పని చేస్తుందని వివరణ ఇవ్వబడింది; ఆయన శోధించబడినప్పుడు లేదా తోటలో పోరాడుతున్నప్పుడు లేదా మరణాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆయన మానవ సంకల్పం ప్రబలంగా ఉందని మనకు చెప్పబడింది; ఎందుకంటే దేవుడు శోధింపబడడు, దేవుడు కష్టపడడు; దేవునికి చావు లేదు. ఈ చిత్రం సరైనదేనా? అవసరాన్ని బట్టి, ఒక పాత్ర నుండి మరొక పాత్రకు ఇష్టానుసారంగా క్రీస్తు పల్టీకొట్టాడా? ఆయన 100% దేవుడు మరియు 100% మనిషా? నిజానికి ఏదీకాదు. ఆయన 200% జీవి కాదు. బదులుగా ఆయన ఖాళీచేయబడిన దేవుడు – 'వాక్యము' – ఒకే వ్యక్తిని కలిగి ఉన్న మానవ శరీరం.

అయితే క్రీస్తు ఈ భూమి మీద నివసించిన సమయములో ఎన్నో గొప్ప కార్యాలు చేసారు. అది ఎలా సాధ్యమైంది? ఆయన సొంత శక్తుల వల్ల కాదు ఎందుకంటే ఆయన వాటిని విడిచిపెట్టారు. యాదృచ్ఛిక అవసరాలకు అనుగుణంగా వాటి వినియోగాన్ని తిరిగి పొందడం అంటే "తన సహోదరుల వలె అన్ని విషయాలలో తయారు చేయబడడాన్ని తిరస్కరించడమే.

# పరిశుద్ధాత్మ యొక్క పని
# (The Work of the Holy Spirit)

మరి ఈ మానవాతీత చర్యలన్నీ ఎవరి శక్తితో సాధించబడ్డాయి? పరిశుద్ధాత్మశక్తి ద్వారా, దేవత్వములో ఒక వ్యక్తి ఆయనలో కొలత లేకుండా నివసించారు (యోహాను 3:34). ఆయన బాప్తిస్మ సమయములో పరిశుద్ధాత్మచేత కుమ్మరించబడ్డాడు (లూకా 3:21,22). దేవత్వము దేవునికి ఇవ్వబడినదా? ఆలోచన హాస్యాస్పదముగా అనిపించలేదా? యేసు 100% దేవుడు మరియు 100% మనిషిగా పనిచేస్తుంటే ఆయనకు పరిశుద్ధాత్మను ఇవ్వడంలో ఏమి ప్రయోజనం? కాని వాస్తవం ఏమిటంటే వాక్యం తన స్వంత శక్తులను ఉప యోగించుకునే హక్కులను ఖాళీ చేసింది. తద్వారా ఆయన మనిషి యొక్క రక్షకునిగా మారడానికి తన అభీష్ట పాత్రకు కట్టుబడి ఉన్నంత కాలం, తన సహోదరుల కంటే తన స్వంత మానవాతీత శక్తులు లేకుండా జీవితాన్ని ఎదుర్కొన్నాడు. ఇంకా ఆయన దేవుని కుమారుడిగా, మానవ రక్షకుడిగా తనను తాను ప్రపంచానికి చూపించేపని, నిరూపించబడాలి; మరియు కాదన లేని మానవాతీత శక్తులను ఉపయోగించడం ద్వారా నిరూపించబడాలి. పరిశుద్ధాత్మ శక్తి ఆ శక్తిని అందిస్తుంది.

"యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడై" (లూకా 4:1)

"అప్పుడు యేసు, ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్ళెను" (లూకా4:14).

"దేవుని ఆత్మ వలన నేను దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది" (మత్తయి 12:28).

నజరేతులో యేసుక్రీస్తు చదివి వినిపించిన ప్రవచనం (యెషయా 61:1) "ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది, ఆయన నన్ను అభిషేకించెను".

వాక్యము తన్ను తాను శూన్యము చేసికొంది ఆత్మచేత నింపబడుటకే అనే ఆలోచన ఇప్పుడు మనకు ఉన్నదా? ఆ విధంగా మానవులు సహింప వలసిన జీవన సవాళ్లనుండి రక్షింపబడ్డాడా? దీనికి విరుద్ధంగా ఆత్మ (మరియు దీని ద్వారా మనం అర్థం చేసుకోవాలి, తండ్రియైన దేవుడు మరియు ఆత్మ, విడదీయరాని వారు, మరొకరు లేకుండా ఒకరు ప్రత్యే కంగా పని చేస్తారని చెప్పలేము). ఆయన పనిని చేయడానికి ఆయన బోధ మరియు అద్భుతముల నిర్ధారణ కొరకు మాత్రమే శక్తినిచ్చాడు. కాని ఆయన రోజువారి వ్యక్తిగత జీవితం యేసుక్రీస్తుగా, శూన్యమైన వాక్యముగా మనిషి సోదరునిగా జీవనం సాగింది. ఆయన జీవితంలో శోధన ఎదుర్కొన్నప్పుడు లేదా సవాళ్లతో పోరాడుతున్నప్పుడు ఆయనకు ఎలాంటి అద్భుత రక్షణ లేదు. వీటికి దేవుని వాక్యంతో సమాధానమిచ్చాడు (మత్తయి 4:4) మరియు ప్రార్థనలో దేవునితో తరుచుగా సహవాసం చేసెను. రెండు సార్లు ఈ పోరాటాల ముగింపులో దేవదూతలు ఆయన వద్దకు వచ్చి ఆయనను బలపరిచారని మనం చదువుతాము (మత్తయి 4:11; లూకా 22:43). దేవదూతలు దేవుని బలపరచగలరా? ఆయన దేవుడుగా పనిచేయడం లేదు, వారు యేసుక్రీస్తును, శూన్యమైన వాక్యం, మానవ సహోదరుని బలపరిచారు (హెబ్రీ 1:13).

ఆయన దేవునిగా ఉండుట నుండి తనను తాను ఖాళీ చేసుకున్నాడా? యేసు దేవుడుగా ఉండడాన్ని విడిచిపెట్టాడని పైన పేర్కొన్న వచనాలు బోధిస్తు న్నాయా? కొందరు ఆయనను దేవుని కుమారుడని పిలవడానికి ఇష్టపడతారు కానీ నిజానికి ఆయన దేవుడని మరియు దేవుడని చెప్పడానికి వారు సంకోచిస్తారు. లేఖనాలు ఏమి బోధిస్తాయి?

## క్రీస్తు దేవుడిగా గుర్తించబడ్డారు
## (Christ was worshipped as Deity)

మనం ఇప్పటికే గుర్తించినట్లుగా మండుతున్న పొదలో నుండి మోషేతో మాట్లాడిన "నేను" అని యేసు తనను తాను (యోహాను 8:58)లో పేర్కొన్నాడు. ఇది ఆయన శాశ్వతమైన దైవం యొక్క ప్రకటన కంటే తక్కువ కాదు, ఆయన మనిషి రూపంలో తనను తాను ధరించి నప్పటికీ మార్చలేని సత్యం. (యోహాను 10:30) అనేది ఆయన దైవమనే తదుపరి ప్రకటన "నేనును తండ్రియు ఏకమైయున్నాము". (అపో.కా. 20:28) క్రీస్తు అను చరులను గుర్తిస్తుంది. "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘము". ఇది క్రీస్తున దేవునిగా ప్రేరేపించే సూచన.

## క్రీస్తు దేవునిగా ఆరాధించబడ్డారు
## (Christ was worshipped as Deity)

యుగయుగాలుగా దేవుని తప్ప మరే జీవిని లేదా దేనినీ దేవునిగా ఆరా ధించడాన్ని నిరంతరం నిషేధించాడు.

"నీ దేవుడైన యెహోవాను నేనే. నేను తప్ప వేరొక దేవుడు నీకుండ కూడదు... దేని పోలికనైన విగ్రహమును చేసికొనకూడదు. వాటికి నమస్క రింపకూడదు; వాటిని పూజింపకూడదు నీ దేవుడనైన యెహోవాయగు నేను రోషముగల దేవుడను" (ద్వితీ. 5:6-9; 4:15-39).

(ప్రకటన 19:9,10) లో యోహానుతో పరలోకమందు స్వరము మాట్లాడినప్పుడు, యోహాను దీని గురించి ఇలా అన్నాడు, అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడు వద్దు సుమీ నేను నీ సహోదరులతోను సహదాసు డను. దేవునికే నమస్కారము చేయుము".

సృష్టించబడిన ఏ దేవదూత లేదా ఆత్మ ఆరాధనను స్వీకరించినట్లుగా మనకు గ్రంథంలో లేదు. బైబిల్ అంతట ఆమోదంతో ఆరాధించబడిన ఏకైక వ్యక్తి దేవుడు (ఎలోహిమ్–బహువచనం; దేవత్వము). కాబట్టి యేసు తనను తాను అనుమతించిన మరియు ఆమోదించిన వాస్తవం, శరీరధారిగా ఉన్నా కూడా ఆయన ఆరాధనకు అర్హుడు. ఆయన దేవుడై యుండి ఆరాధనకు పాత్రుడుగా ఉన్నాడు.

గలిలయ సముద్రంలో తుఫాను అద్భుతంగా నిలిచిపోయిన తరువాత, దోనెలో ఉన్న వారు వచ్చి ఆయనకు మ్రొక్కిరి (మత్తయి 14:33).

(యోహాను 9:35–38) మానవుల మధ్య యేసు చేసిన పనికి సంబంధించిన ఆసక్తికరమైన మరియు పదునైన కథను నమోదు చేసింది. అధ్యాయం మొదటిలో ఆయన అంధుడిగా జన్మించిన వ్యక్తిని స్వస్థపరిచారు. యూదుల నాయకులు అద్భుతము గురించి విన్నప్పుడు, వారు ఆ వ్యక్తిని మరియు అతని తల్లిదండ్రులను పిలచి, అతను నిజంగా స్వస్థత పొందాడా మరియు అతనిని ఎవరు స్వస్థపరిచారని అడిగిరి.

తల్లిదండ్రులు ఇలా సమాధానమిచ్చుచూ, వీడు మా కుమారుడనియు వీడు గ్రుడ్డివాడుగా పుట్టెననియు మేమెరుగుదుము. ఇప్పుడు వీడేలాగు చూచుచున్నాడో యెరుగము; ఎవడు వీని కన్నులు తెరిచెనో అదియు మేమెరుగము; వీడు వయస్సు వచ్చినవాడు, వీనినే అడుగుడి; తన సంగతి తానే చెప్పుకొనగలడని వారితో అనిరి. వాని తల్లిదండ్రులు యూదులకు భయపడి అలాగు చెప్పిరి. ఎందుకనిన ఆయన క్రీస్తు అని యెవరైనను ఒప్పుకొనిన యెడల వానిని సమాజమందిరములో నుండి వెలివేతుమని యూదులు అంతకు మునుపు నిర్ణయించుకొనియుండిరి (యోహాను 9:20–22).

ఆ సమయంలో “సమాజమందిరం నుండి వెళ్లగొట్టబడటం అంటే ఒక వ్యక్తి దేవుని నుండి తెగబడ్డాడని అర్థం, ఎందుకంటే యాజక వ్యవస్థద్వారా, సమాజమందిరాల్లో మరియు ఆలయంలో మాత్రమే ఆరాధన సాధ్యమ వుతుంది.

తరువాత నాయకులు స్వస్థత పొందిన వ్యక్తిని ఒంటరిగా ప్రశ్నించారు మరియు అతనిని స్వస్థపరచిన వ్యక్తి దేవునికి చెందినవాడని తిరస్కరించ డానికి బలవంతంగా ప్రయత్నించారు.

అతను, ఈయన దేవుని యొద్ద నుండి వచ్చినవాడు కాని యెడల ఏమియు చేయనేరడని వారితో చెప్పెను. అందుకు వారు నీవు కేవలము పాపివై పుట్టినవాడవు, నీవు మాకు బోధింపవచ్చితివా అని వానితో చెప్పి వాని వెలివేసిరి.

యూదుల వ్యవస్థ ప్రకారం, ఈ వ్యక్తి తనను తాను రక్షించుకోవడం వల్ల అతని బహిష్కరణకు దారితీసిందని యేసుకు తెలుసు. అతను ఇకపై దేవుడిని ఆరాధించలేకపోయాడు. యేసు అతనిని కనుగొని ఆ సమయంలో చాలా కొద్దిమంది మాత్రమే అర్థం చేసుకున్న దానిని స్పష్టంగా చెప్పాడు; అతను దేవుని కుమారదని – దేవుడని. ఆ వ్యక్తికి ఈ విషయం చెప్పబడినప్పుడు, “ప్రభువా నేను విశ్వసించుచున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను” (యోహాను 9:38). తరువాత, యేసు పునరుత్థానం తర్వాత, ఆయన అపోస్తులులకు కనిపించి, తన చేతుల్లో మరియు ప్రక్కలో ఉన్న గాయాలను వారికి చూపించినప్పుడు,

తోమా ఆయనతో,

నా ప్రభువా, నా దేవా అనెను (యోహాను 29:28). ప్రకటన 5లో యేసును దేవుని గొఱ్ఱెపిల్లగా చిత్రీకరిస్తుంది. ఆయన ముందు పెద్దలు మరియు పరలోకమందలి సమస్త సృష్టము క్రొత్త పాట పాడినట్లుగా

కనబడుతుంది. వధింపబడిన గొఱ్ఱెపిల్ల స్తోత్రమును పొందనర్హుడు. (ప్రకటన 5:12).

## క్రీస్తు పాపాలను దేవునిగా క్షమించారు (Christ forgave sins as Deity)

ఆయన దైవత్వానికి మరొక సాక్ష్యం ఏమిటంటే ఆయన పాపములను క్షమించాడు. ఎవరైనా వ్యక్తి నన్ను బాధపెట్టినట్లయితే, నేననుకుంటే అతన్ని క్షమించే అధికారం నాకు ఉన్నది. కాని పాపాలు దేవునికి వ్యతిరేకంగా జరుగుతాయి, అందువలన పాపాలను క్షమించే హక్కు మరియు అధికారం దేవునికి మాత్రమే ఉంది.

యూదులు ఈ వాస్తవాన్ని అర్థం చేసుకున్నారు (మత్తయి 9:2) యేసు పక్షవాయువుగల వానితో "కుమారుడా ధైర్యముగా ఉండుము, నీ పాపములు క్షమింపబడియున్నవని వానితో చెప్పినప్పుడు ఆయనని ఉద్దేశించిన యూదుల తక్షణ ప్రతిస్పందన "ఇతను దేవదూషణ చేయు చున్నాడు".

మీ హృదయములలో దురాలోచనలు చేయుచున్నారు? నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా, లేచి నడువుమని చెప్పుట సులభమా? అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలుసుకొనవలెను అని చెప్పి, ఆయన పక్షవాయువుగల వాని చూచి – నీవు లేచి నీ మంచమెత్తికొని నీ యింటికి పొమ్మని చెప్పగా వాడు లేచి తన యింటికి వెళ్లెను (మత్తయి 9:4–7). మరల (లూకా 7:48,49) "నీ పాపములు క్షమింపబడి యున్నవి" అని యేసు ఆమెతో అనెను. యేసు తన కన్నీళ్లతో పాదాలు తడిపిన స్త్రీతో ఈ విధముగా చెప్పెను.

"నీ పాపములు క్షమింపబడియున్నవి". అప్పుడాయనతో భోజన పంక్తిని కూర్చుండినవారు – పాపములను క్షమించుచున్న యితడెవడని తమలో తాము అనుకొనసాగిరి". కాబట్టి, మనిషి ఎలా మనిషిగా కాకుండా ఉండలేడో, దేవుడు కూడా దేవుడుగా కాకుండా ఉండలేడు. వాక్యము మానవ శరీరము ధరించినప్పటికీ దేవుడే.

అలాంటప్పుడు, వాక్యం శరీరధారి అయ్యి మనుష్యులలో నివసించిందని (యోహాను 1:14) తన్ను తాను ఖాళీ చేసుకొని దాసుని రూపాన్ని ధరించిందని లేఖనాలు చెబుతున్నప్పుడు వాటి అర్థం ఏమిటి? (ఫిలిప్పీ 2:7). దేవత్వంలోని సంబంధాన్ని మార్చుకోవడంలో ఏమి ఇమిడివుంది? మార్పు కేవలం వస్త్రాలు మార్చడం వంటిదా, బయట మానవ వస్త్రమును ధరించి లోపల ఆయన శాశ్వతంగా ఎలా ఉన్నారో అలానే ఉండిపోయారా? ఒకవేళ దేవుని కుమా రుడిగా, క్రీస్తు దేవుడిగా మరియు న్యాయబద్ధంగా దేవునిగా ఆరాధించ బడగలిగితే "అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను అంటే ఏమిటి? (హెబ్రీ 2:17).

# 4. మానవుని సహోదరుడు

## (The Brother of Man)

మునుపటి అధ్యాయంలో ప్రకటన చేయబడింది, మరియు దేవుని గురించిన లేఖనాలను సరిగ్గా విభజించడంలో విఫలమైతే అనేక అపార్థాలకు కారణవుతుందని నొక్కి చెప్పారు.

మనం యేసుక్రీస్తుని వ్యక్తిగా అర్థం చేసుకోవాలంటే రెండవ అంశం గురించి జ్ఞానం కూడా అంతే ముఖ్యము.

“అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసి వచ్చెను” (హెబ్రీ 2:17).

ఇది కేవలం మంచి పదాల ప్రకటన కాదు; ఆయన ఉన్నది ఉన్నట్లుగా చెబుతున్నారు. మనము క్రీస్తును గురించి అధ్యయనం చేస్తున్నప్పుడు ఈ నియమాన్ని మనస్సులో ఉంచుకుంటే గ్రంథములో చాలా విషయాలు మనకు స్పష్టమవుతాయి.

ఒక గొప్ప రాజ్యాన్ని ఊహించుకోండి, అత్యంత శక్తివంతమైన రాజులతో ఏలబడుతుంది. కాని ప్రజలలో తెగులు వ్యాపించి వేల మందిని చంపేస్తుంది. రాజు, తన ప్రజల పట్ల ప్రేమ మరియు జాలితో, తన కిరీటాన్ని మరియు తన రాజ వస్త్రాలను ప్రక్కన పెట్టాడు. అతను సాధారణ ప్రజల దుస్తులు ధరించి, అనారోగ్యంతో మరణిస్తున్న వారికి సహాయం చేయడానికి రాజభవనం నుండి బయలుదేరాడు.

పాపంతో బాధపడుతున్న ప్రపంచానికి దేవుడు చేసినది ఇదే.

“ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను... ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను (యోహాను 1:1,14)

(హెబ్రీ 10:5)లో ఒక శరీరము వాక్యము కొరకు సిద్ధం చేయబడింది; తద్వారా ఆయన మనుష్యులలో ఒకనిగా ఉండగలడు.

(హెబ్రీ 2:14-12) ఇలా చెబుతుంది, “కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాల మంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను”.

మన ఊహాత్మకు కథలోని రాజు తనంతట తానుగా ఉండకుండా ఉండలేనట్లే, వాక్యం దైవ సారాంశంతో ఉండటాన్ని ఆపలేదు. అయిన ప్పటికీ, రాజు రాజ్యంలో అంతర్లీనంగా ఉన్న తన అధికారులను మరియు అధికారాన్ని ప్రక్కన పెట్టడంతో, వాక్యం తనను తాను ఖాళీచేసుకొని మనిషిలా తయారైంది.

## కుమారునిగా మారడం
## (Becoming the Son)

సంబంధంలో మార్పు ప్రవచింపబడింది (కీర్తన 89:24-29) మరియు దేవుడు క్రీస్తుతో చెప్పినట్లు వివరించబడిన ప్రవచనాన్ని మనము కనుగొన్నాము (హెబ్రీ 1:5).

"నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను అనియు, నేను ఆయనకు తండ్రినైయుందును, ఆయన నాకు కుమారుడై యుండును".

ఈ ప్రకటనలు క్రీస్తు దేవుని కుమారుడిగా మారిన ఒక నిర్దిష్ట సమ యాన్ని సూచిస్తాయి. "నేను ఆయనకు తండ్రినైయుందును, ఆయన నాకు కుమారుడై యుండును; అనే ప్రవచనం చేయబడిన సమయంలో వాక్యం దేవుని కుమారుడు కాలేదని చూపిస్తుంది. ఆ సమయంలో మనిషి రూపాన్ని తీసుకోవడానికి వాక్యం తనను తాను ఖాళీ చేసుకోలేదు; అతను అప్పటికి దేవత్వములో స్వాభావిక సమానత్వ స్థానమును కలిగి ఉన్నాడు.

కానీ, దేవుడు కాలానుగుణంగా చూస్తూ, కాలము సంపూర్ణమైనప్పుడు "వాక్యం శరీరములో దేవునికి జన్మిస్తుందని, ఆ వాక్యము ఆయనకు కుమారుడనబడుతుందని చెప్పెను. మనుష్యునికి కుమారుడని చెప్పలేదు కాని ఆయనకు కుమారుడని చెప్పెను.

ఈ పదాల ఎంపిక ముఖ్యమైనది, ఎందుకంటే యేసు మనుష్య కుమారునికి మరియు దేవుని కుమారుని మధ్య తేడాను చూపాడు, రెండు గుర్తింపులను తనకు అన్వయించుకున్నాడు.

## దేవుని వాగ్ధానం ఎప్పుడు నెరవేరింది (When was God's Promise fulfilled)

గబ్రియేలు దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో కన్యక యొద్దకు దేవుని చేత పంపబడెను. ఆ దూత ఆమెను చూచి "మరియా, భయపడకుము, దేవుని వలన నీవు కృపపొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును (లూకా 1:26-32)

అందుకు మరియ "యిదేలాగు జరుగునని దూతతో అనగా, దూత - పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.

(లూకా 1:34,35) ఈ భాగాల నుండి రెండు ముఖ్యమైన అంశాలను గమనించాలి. మొదట వారు కుమారుని హోదాకు భవిష్యత్తు కాలాన్ని ఇవ్వడంలో (హెబ్రీ 1:5)తో ఏకీభవించరు. ప్రకటన "పరిశుద్ధుడు కుమారుడు లేదా పరిశుద్ధుడు ఎల్లప్పుడూ కుమారుడే అని చెప్పలేదు కాని అవి "ఆయన కుమారుడని పిలువబడెను" అని చెబుతున్నాయి. రెండవది 35వ వచనం పరిశుద్ధాత్మ యొక్క పని ద్వారా యేసు మరియ గర్భంలో గర్భం దాల్చాడని చెబుతుంది (మత్తయి 1:18-20) ఇంకా వివరిస్తుంది.

ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది.

# ఆత్మయొక్క పాత్ర
## (The Agency of the Spirit)

యేసును దేవుని కుమారుడు అని ఎందుకు పిలుస్తారు? ఎందుకు ఆత్మ కుమారుడు కాదు? ఈ నిజం గందరగోళాన్ని పెంచే విధంగా ఎందుకు చెప్పబడింది? ఎందుకంటే, మొదట, దేవుడు తన ఏకత్వాన్ని పునఃస్థాపించాడు. మరియు రెండవది, పరిశుద్ధాత్మ యొక్క లక్షణం ఏమిటంటే జీవితాన్ని వేగవంతం చేయడం. క్రీస్తు ప్రపంచంలోనికి వచ్చిన తరువాత దేవుని విమోచన ప్రణాళిక విప్పబడుతూనే ఉంటుంది కాబట్టి మానవులు కూడా ఆత్మ యొక్క పాత్ర ద్వారా దేవుని పిల్లలుగా మార గలరని మనం చూస్తాము. ఇందులో కూడా, క్రీస్తు మరియు ఆయన సోదరుల మధ్య ఉన్న సమాంతర నమూనా బలంగా కట్టుబడి ఉంటుంది.

యేసు ఇట్లనెను, ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 3:5)

"మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసినవారై యుందురు గాని ఆత్మచేత శరీర క్రియలను చంపిన యెడల జీవించెదరు. దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు" (రోమా 8:13,14).

మన ప్రశ్నకు తిరిగి వచ్చినప్పుడు... (కీర్తన 89:24-29)లో చెప్పబడిన ప్రవచనాత్మక ప్రకటన ఎప్పుడు నెరవేరింది? వాక్యము దేవుని కుమారు డయ్యాడు, అదే సమయంలో ఆయన మనుష్యకుమారుడు అయ్యాడు. అంటే, ఆయన తనను తాను ఖాళీ చేసుకున్నప్పుడు దేవునికి లోబడి మరియు ఆయనకు విధేయుడిగా మారి, మానవ రూపంలో ప్రపంచంలో జన్మించారు. (హెబ్రీ 1:6) ఈ క్షణాన్ని వివరిస్తుంది.

“మరియు ఆయన భూలోకమునకు ఆది సంభూతుని మరల రప్పించి నప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పు చున్నాడు”.

(లూకా 2:7-14)లో తన తొలిచూలు కుమారుని కని, పొత్తి గుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశు వుల తొట్టిలో పరుండబెట్టెను. ఆ దేశములో కొందరు గొఱ్ఱెల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొనుచుండగా ప్రభువు దూత వారి యొద్దకు వచ్చి నిలిచెను; ప్రభువు మహిమ వారి చుట్టూ ప్రకాశించినందున, వారు మిక్కిలి భయపడిరి. అయితే ఆ దూత, భయ పడకుడి, ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను; దావీదు పట్టణ మందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు దానికిదే మీకానవాలు; వెంటనే పరలోక సైన్య సమూహము ఆ దూతతో కూడనుండి... సర్వోన్నత మైన స్థలములలో దేవునికి మహి మయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగునుగాక అని దేవునికి స్తోత్రము చేయు చుండెను”.

## మొదటి సంతానము
## (The First Born)

యేసు క్రీస్తును (హెబ్రీ 1:6)లో దేవుని మొదటి సంతానముగా పిలువబడ్డారు. మానవ కుటుంబములో మొదటి సంతానం తన తల్లిదండ్రులకు మొదట పుట్టిన బిడ్డ. ఇతర సోదరులు మరియు సోదరీ మణులు అనుసరించ వచ్చు, కానీ పుట్టిన క్రమం మొదటి బిడ్డకు ఇతరు లందరికంటే ప్రత్యేకతను ఇస్తుంది. అన్ని కాలాలలోను విధేయులైన

నీతిమంతులందరితో కూడిన దేవుని కుటుంబములో మొదట సంతాన ముగా యేసుక్రీస్తు ఉన్నాడు. భవిష్యత్తులో అబ్రాహాము దేవుని బిడ్డగా పిలువబడవచ్చు, లేదా దావీదు దేవుని బిడ్డగా పిలువబడవచ్చు, ఎందు కంటే యేసు దేవునికి జ్యేష్ఠునిగా రావడం వలన ఆయన ముందు ఉన్న వీరికి మరియు ఆయన తర్వాత వచ్చే వారికి కుమారత్వానికి మార్గం తెరుస్తారు.

ఈ అవగాహన సరైనదని మనం ఎలా తెలుసుకోగలము? ఈ ప్రశ్నకు సాధారణ సమాధానం ద్వారా; ఏ వ్యక్తి, క్రీస్తుకు పూర్వం కాల క్రమాను సారంగా జన్మించి, తన స్వంత యోగ్యతపై దేవునిని సంప్రదించ గలడు? ఎవరూ లేరు. వాదన లేకుండా, క్రీస్తు దేవుని కుమారుడు కాకపోతే, ఏ మానవునికి కుమారత్వం ఉండేది కాదు.

ఈ సత్యానికి సమాంతర భావన (హెబ్రీయులు 9:15)లో అందించ బడింది ఇక్కడ క్రీస్తు మరణం నేటి ప్రపంచంలోని వారిని శుద్ధి చేయడమే కాకుండా "పాత నిబంధన క్రింద ఉన్న అతిక్రమముల విముక్తి కోసం" కూడా తిరిగి చేరుకుంటుందని మనము తెలుసుకుంటాము. అదే విధంగా నేడు, తండ్రితో ఆయన కుమారత్వం మరియు మానవునితో ఆయన సహోదరభావం ద్వారా, మానవులు యేసుక్రీస్తు ద్వారా ఆయన పిల్లలుగా మారుతున్నారు.

(రోమా 8:29) దేవుడు తన పిల్లలందరూ తనకుమారుని స్వరూ పములో ఏర్పడాలని ముందే నిర్ణయించాడని చెబుతుంది.

"తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడు ఎవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గల వారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను"

(గలతీ 4:4-7) వివరిస్తుంది. యేసు దేవుని కుమారుడిగా జన్మించి తద్వారా మనము దత్తపుత్రులము కావలెనని, "మీరు కుమారులై యున్నందున నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను.

ఈ వాక్యభాగం దేవునితో మన పుత్రత్వం, యేసుక్రీస్తు పుత్రత్వం ద్వారానే సాధ్యమవుతుందని బోధిస్తుంది.

(కొలస్సీ 1:15-18) చెబుతోంది : "ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడైయున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసన ములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారా ఆయన బట్టియు సృజింపబడెను.

ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు, సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయన అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను"

ఈ వచనాలు యేసుకు అన్ని విషయాలపై ఉన్న ప్రాధాన్యతను చూపుతాయి, ఎందుకంటే ఇది ఆయన ద్వారా మరియు ఆయన కోసం సృష్టించబడింది. కాని మొదటి సంతానం అనేపదం దానికి ఉన్న సాధారణ ప్రాముఖ్యత కంటే గొప్ప అర్థాన్ని కలిగి ఉంది. ఇది యేసును దేవుని జ్యేష్ఠ కుమారుడని, తండ్రి స్వరూపమును కలిగి ఉన్నాడని (వ15), మరియు దేవుని వారసునిగా ప్రకటిస్తుంది (హెబ్రీ 1:2; గలతీ 4:7).

ఈ వచనాల నుండి మనకు ఈ వాస్తవాలు తెలుస్తాయి.

1. శరీరములో జన్మించుటకు వాక్యము తన్ను తాను రిక్తునిగా చేసుకున్నారు.
2. ఆయన దేవునికి జ్యేష్ఠకుమారుడయ్యారు, తద్వారా ఇతరులను దేవుని పిల్లలగుటకు మార్గాన్ని తెరిచారు.
3. ఆయన తన తండ్రికి లోబడ్డారు.

## యేసుక్రీస్తు యొక్క మానవత్వం
## (The Humanity of Jesus Christ)

ఈ పాఠములో మనం క్రీస్తు యొక్క మానవ లక్షణాలు మరియు బలాలను చూపించే వాక్యభాగాలను పరిశీలిస్తాము. తదుపరి పాఠంలో దేవుడు, తాను వచ్చిన పనిని చేయడానికి అవసరమైన సాధనాలుగా ఆయనకు ఏమి తిరిగి ఇచ్చాడో చూపించే వాక్యములను మనము చూస్తాము.

## ఆయన పెరిగారు
## (He Grew)

క్రీస్తు తన సహోదరులవలె అన్ని విషయాలలో సృష్టించబడ్డాడు కాబట్టి ఆయన పెరిగారని మనం తెలుసుకుంటాము. (కీర్తనలు 22:9-11)లో ప్రవచనాత్మకంగా చదువుతాము.

గర్భము నుండి నన్ను తీసినవాడవు నీవేగదా...నేను నా తల్లి యొద్ద స్తన్యపానము చేయుచుండగా నీవే గదా నాకు నమ్మికపుట్టించితివి. గర్భవాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే... నా తల్లి నన్ను కన్నది మొదలుకొని నా దేవుడవు నీవే. (లూకా 2:52) యేసు చిన్న తనంలో ఆయన గురించి చెబుతుంది. “యేసు జ్ఞానమందును, వయస్సు

నందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లు చుండెను".

(హెబ్రీ 5:8)లో కూడా కుమారునిగా "ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమలవలన విధేయత నేర్చుకొనెను".

ఈ ప్రకటనలు నిజంకాగలవు ఎందుకంటే ఆయన వాస్తవానికి దైవంలో అంతర్లీనంగా ఉన్న శక్తులను ప్రక్కన పెట్టాడు, మరియు దేవునిపై ఆధారపడిన మానవునిగా పనిచేయడానికి తనను తాను పరిమితం చేసుకున్నాడు.

## ఆయన శోధన ఎదుర్కొన్నారు
## (He Faced Temptation)

తనను తాను ఖాళీ చేసుకోవడం వల్ల కలిగే ప్రభావానికి మరొక సాక్ష్యం శోధన. (యాకోబు 1:13) చెబుతుంది, దేవుడు కీడు విషయమై శోధింప బడనేరడు అయినప్పటికీ, (హెబ్రీ 4:15) యేసు గురించి చెబుతూ, "సమస్త విషయములలోను మనవలె శోధింపబడిననూ ఆయన పాపము లేనివాడుగా నుండెను".

ఆయన చెడును ఎదుర్కొన్నాడు అనవచ్చు. అయినప్పటికీ నిజమైన శోధనలేదు, ఎందుకంటే ఆయన మానవ శరీరంలో ఉన్న దేవుడని, అయితే హెబ్రీలో ఉన్న వాక్యము యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, యేసు అన్ని శోధనలను ఎదుర్కొన్నాడని మరియు వాటిని అధిగమించాడని చూపించడం. ఎలాగంటే మనము ఎలా శోధించబడతామో అలాగే శోధనకు వాస్తవికత లేకుంటే, ఆయన మన బలహీనతలపై సానుభూతి చూపగలడని భరోసా ఇచ్చే ప్రకటనగా అది పని చేసి ఉండేదికాదు.

"మన బలహీనతలయందు సహానుభావము కలవాడు (హెబ్రీ 4:15) మరియు "తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడువారికిని

సహాయము చేయగలవాడైయున్నాడు” (హెబ్రీ 2:18). అయితే ఆయన ఈ లోకంలో పాపరహితుడుగా ఉండేలా అన్ని శోధనలను ఎలా ఎదిరించ గలిగాడు, ఎలా జీవించగలిగాడు? ఒక్క నిమిషం మనల్ని మనం పరిశీ లిద్దాం. చాలా పాపాత్ముడైన వ్యక్తి దేవుని కుటుంబములో జన్మించి, అతడు గతంలో పాపంచేసిన అనేక రంగాలలో శోధనలను ఎదుర్కొన్న ప్పుడు, ఆ ప్రలోభాలు అతని స్వభావములో అనేక సమాధాన తీగలను తాకాయి. అతను పెరుగుతున్న కొద్దీ, శోధనలకు తక్కువ ప్రతిస్పందనలు ఇవ్వబడతాయి. పరిణితి చెందిన క్రైస్తవుడు అనైతికత, హత్య, దొంగ తనం, మద్యపానం లేదా అనేక ఇతర విషయాల పాపాలకు పాల్పడే ప్రలోభాల వల్ల ఏమాత్రం కదిలించబడడు. ఎందుకంటే అవి అతని స్వభావానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. మనం పరిశుద్ధతకు ఎంత దగ్గరవు తున్నామో మనపై అంత శోధనల శక్తి తగ్గుతుంది. క్రీస్తు అదే భావోద్వేగాలతో మరియు నిర్ణయాలకు దారితీసిన ఆలోచన ప్రక్రియలతో మానవునిగా పనిచేసాడు. కానీ ఆ ప్రక్రియల ద్వారా శోధనలు తన మార్గంలో పనిచేసినప్పుడు మరియు చెడు తనలో తానుగా చేరినప్పుడు ఎక్కడా చెడు సమాధానం చెప్పే తీగలేదు “రెండవ ఆదాము” అనగా అక్కడ సంపూర్ణమైన పవిత్రత మాత్రమే ఉంది. ఆయన మనలను మార్చడానికే వచ్చాడు: దేవుడు సృష్టించినప్పటి ఆదాము యొక్క పరిపూర్ణతకు.

## ఆయన జరగబోయే సంఘటనలను ముందే యెరిగియున్నారు
## (He Fore knew events that were to Happen)

మరొక పరిశీలనలో ఆయన ముందస్తు జ్ఞానం యొక్క ప్రశ్న ఉంటుంది. సువార్త వృత్తాంతాలలో, యేసుకు తన చుట్టూ ఉన్నవారి

ఆలోచనలు తెలుసునని పదే పదే చెప్పబడింది. తన పనిలో మరియు తన సాక్షులకు తన స్వంత గుర్తింపును నిర్ధారించడంలో అతీంద్రియ శక్తిని ఉపయోగించడం అవసరమయ్యే సందర్భాలు ఇవి:

తన్ను అప్పగింపబోవువాడెవడో మొదటి నుండి యేసునకు తెలియును (యోహాను 6:64).

"అయితే యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని ఆంతర్యమును ఎరిగినవాడు గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు" (యోహాను 2:24,25).

నతనయేలు నీవు నన్ను ఎలాగు ఎరుగుదువని ఆయనను అడుగగా, యేసు – ఫిలిప్పు నిన్ను పిలువకమునుపే, నీవు ఆ అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే నిన్ను చూచితినని అతనితో చెప్పెను" (యోహాను 1:48).

"అయితే ఆయన వారి ఆలోచనలెరిగెను (లూకా 6:8) అలాగే (మార్కు 9:33–37; లూకా 19:1–10)

## ఆయన సమాచారాన్ని అడిగారు
## (He asked Information)

యేసు సమాచారం అడిగినప్పుడు లేదా ఇవ్వబడిన సమాచారానికి ప్రతి స్పందనగా వ్యవహరించిన సందర్భాలు కూడా నమోదు చేయబడ్డాయి. "యేసు ఆ సంగతి విని దోనె యెక్కి, అక్కడ నుండి అరణ్య ప్రదేశమునకు ఏకాంతముగా వెళ్ళెను" (మత్తయి 14:13).

"అందుకాయన – మీ యొద్ద ఎన్ని రొట్టెలున్నవి? పోయి చూడుడని వారితో చెప్పెను. వారు చూచి తెలిసికొని అయిదు రొట్టెలు రెండు

చేపలు నున్నవనిరి. అప్పుడు ఆయన వారికాజ్ఞాపింపగా (మార్కు 6:38,39).

"ఆకులుగల ఒక అంజూరపు చెట్టును, దూరము నుండి చూచి, దానిమీద ఏమైనను దొరుకునేమో అని వచ్చెను" (మార్కు 11:13). "ఒకప్పుడాయన ఒంటరిగా ప్రార్థన చేయుచుండగా ఆయన శిష్యు లాయన యొద్ద ఉండిరి. నేనెవడనని జనసమూహములు చెప్పుకొనుచు న్నారని ఆయన వారిని అడుగగా" (లూకా 9:18). లాజరు అనా రోగ్యంలో... అతని అక్క చెల్లెండ్రు ప్రభువా యిదిగో నీవు ప్రేమించువాడు రోగియై యున్నాడని ఆయన యొద్దకు వర్తమానము పంపిరి. యేసు అది విని... (యోహాను 11:3,4)

తరువాత సహోదరీల వద్దకు వచ్చి,

ఆయన – అతని నెక్కడ నుంచితిరని అడుగగా, వారు – ప్రభువా వచ్చి చూడుమని ఆయనతో చెప్పిరి. (యోహాను 11:34)

తాను సిలువ వేయబడక ముందు, ఆయన ప్రార్థించినప్పుడు, "నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగిపోనిమ్ము" (మత్తయి 26:39; లూకా 22:42).

యేసు ఆయన రెండవ రాకడ సమయం గురించి చెబుతూ, "ఆ దినమున గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మను ష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు" (మార్కు 13:32).

చాలా సందర్భాలలో తన స్వంత సమాచారం కోసం కాకుండా వినేవారి ప్రయోజనం కోసం ప్రశ్నలు అడిగారనేది నిజమే అయినప్పటికీ, (మార్కు 13:32)లో ఆయన రెండవరాకడ సమయం ఆయనకు కూడా తెలీదు అని స్పష్టంగా చెబుతుంది.

అలాగే యేసు జ్ఞానంలో పెరిగాడు మరియు ఆయన విధేయత నేర్చుకున్నాడు అనే ప్రకటనల సత్యాన్ని పరిశీలిస్తే, ఆయన మానవుల ఆలోచనలు మరియు హృదయాలను తెలుసుకోవాల్సిన అవసరం వచ్చిన ప్పుడల్లా, దేవుడు ఆ జ్ఞానంతో పరిశుద్ధాత్మ ద్వారా ఆయనకు శక్తినిచ్చాడని స్పష్టమవుతుంది; మరియు అతీంద్రియ జ్ఞానం అవసరం లేనప్పుడు, ఆయన మనలాగే సమాచారాన్ని పొందాడు. విచారణ ద్వారా ఈ ముగింపు ఆయన మానవత్వానికి సంబంధించిన ఇతర బహిర్గత కారకాలకు అనుగుణంగా ఉంది.

## భౌతిక మరియు భావోద్వేగ ప్రతిస్పందన (Physical and Emotional Response)

క్రీస్తు ఇచ్చిన భౌతిక మరియు భావోద్వేగ సంగ్రహావలోకనంలో మనిషితో ఆయన సోదరభావాన్ని కూడా మనం చూస్తాము. ధనవంతుడైన యువ పాలకుని కథలో, ఆ యువకుడు ఇలా చెప్పినప్పుడు

"బోధకుడా, బాల్యమునుండి ఇవన్నియు అనుసరించుచూనే యుంటి నని చెప్పెను. యేసు అతని చూచి అతని ప్రేమించి (మార్కు 10:20,21) "ఆయన వచ్చి ఆ గొప్ప సమూహమును చూచి, వారి మీద కనికరపడి" (మత్తయి 14:14). లాజరు మరణం సందర్భంగా, యోహాను సువార్త యేసు ప్రతిస్పందనను ఈ మాటలలో చిత్రీకరిస్తుంది.

"ఆమె ఏడ్చుటయు, ఆమెతో కూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచు అతని నెక్కడ నుంచితిరని అడుగగా– వారు ప్రభువా, వచ్చి చూడుమని ఆయనతో చెప్పిరి. యేసు కన్నీళ్లు విడిచెను" (యోహాను 11:33–35).

తరువాత, ఆయన అనుభవించబోయే ద్రోహం మరియు మరణాన్ని ముందే చెప్పడంలో (యోహాను 13:21) ఇలా చెబుతుంది. "యేసు ఈ మాటలు పలికిన తరువాత ఆత్మలో కలవరపడి" యెరూషలేము గురించి ఆయనను తిరస్కరించడం ద్వారా రాబోయే వినాశనం గురించి (లూకా 9:41)లో "ఆయన పట్టణమునకు సమీపించినప్పుడు దానిని చూచి దాని విషయమై యేడ్చి"

(యోహాను 4:6) ఇలా చెబుతుంది, "యేసు ప్రయాణము వలన అలసియున్న రీతి" ఆయనకు ఆకలి (మత్తయి 4:2) మరియు దాహము (యోహాను 19:28) తెలుసు. ఆయన తోటలో, ఆయన మరణంలో మానవుని యొక్క పాపాలను భరించే వేదనను ఎదుర్కొంటున్నప్పుడు యేసు అపోస్తలులతో ఇలా అన్నాడు, "మరణమగునంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగియున్నది; మీరు ఇక్కడ నిలిచి, నాతో కూడా మెలకువగా నుండుడని వారితో చెప్పెను" (మత్తయి 26:38).

(లూకా 22:44) ఇంకా వివరిస్తుంది, "ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్త బిందువులవలెనాయెను"

(హెబ్రీ 5:7) యేసు గురించి చెబుతుంది, "శరీరధారియైయున్న దినములలో మహారోదనముతోను, కన్నీళ్లతోను తన్ను మరణమునుండి రక్షింప గలవానికి ప్రార్థనలను, యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను". ఆయన చేదు అవ సరానికి ప్రతిస్పందనగా (లూకా 22:43) చెబుతుంది, "అప్పుడు పర లోకము నుండి యొక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను".

తనను తాను ఖాళీ చేసుకోవడం అంటే దైవత్వాన్ని ప్రక్కన పెట్టడం కాదు గాని దైవత్వంలో ఉన్న స్వాభావికమైన హక్కులు మరియు అధికారాలు అని మనం తెలుసుకున్నాము.

మనం ఇంకా నేర్చుకున్నాము, తన సహోదరులవలె అన్ని విషయాలలో తయారు చేయబడడమంటే, యేసు శరీరంలో పాపంలేని మానవునిగా జీవించాడని మరియు మానవుడు ఎలా అధారపడతాడో తాను కూడా ప్రతిదానికి దేవుని మీద ఆధారపడ్డాడని అర్థము. ఆయన ప్రతీదీ విడిచిపెట్టాడు, ఆపై దేవుడు తనకు అవసరమైనప్పుడు ఆయన చేయవలసిన పనిని చేయడానికి పరిశుద్ధాత్మ శక్తి ద్వారా ఆయనకు తిరిగి ఇచ్చాడు. ఈ విధేయత మరియు ఆధారపడటాన్ని సమర్థించే ఇతర గ్రంథాలు ఉన్నాయా? యోహాను సువార్తలోని అనేక సమాచార సూచనలను మనం జాగ్రత్తగా పరిశీలిద్దాము.

# 5. తండ్రి ద్వారా పంపబడ్డారు

## (Sent by the Father)

దేవుని కుమారునిగా మరియు మనుష్యకుమారునిగా ప్రపంచంలో వాక్యం యొక్క జననం ఆయన ఉనికిలో మరియు దేవత్వములోని ఆయన సంబంధంలో గొప్ప మార్పును గుర్తించిందని మనము అర్థం చేసుకోకపోతే గ్రంథంలోని అనేక భాగాలు అర్థవంతంగా కాకుండా విరుద్ధంగా అనిపించ వచ్చు.

ఉదాహరణకు (యోహాను 1:4) చెబుతుంది, "ఆయనలో జీవముండెను"

ఇది ఆయన స్వీయ-అస్తిత్వానికి మాత్రమే కాకుండా, దైవంలో అంతర్లీనంగా ఉన్న జీవితంపై శక్తిని కూడా సూచిస్తుంది. కాని (యోహాను 5:26) ఒక క్రొత్త ఆధారపడటంను చూపిస్తుంది, కుమారుని పాత్రలో మాత్రమే ఆ లక్షణాన్ని చూపుతుంది.

"తండ్రి యేలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో అలాగే కుమారుడును తనంతట తానే జీవము గలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను"

ఆయన స్వీయ-అస్తిత్వ జీవితం (మనిషిలోని ఆత్మకు కొంత సమాంతరంగా ఉంటుంది, ఒకసారి ప్రారంభమైన తరువాత ఎప్పటికీ ఆగనిది) మారలేదు. కాని ఆయన మనిషిగా జన్మించినప్పుడు, దేవుడు తన స్వంత భౌతిక శరీరంలోని జీవితంపై ఆయనకు శక్తిని ఇచ్చాడు, ఆయన దానిని పడుకోబెట్టి, ఇష్టాను సారంగా మళ్ళీ తీసుకోవచ్చు; మరియు ఇతరులలో జీవితంపై ఆయనకు అధికారం ఇచ్చారు. ప్రభావం - జీవిత శక్తి - ఒక్కటే; తేడా ఏమిటంటే వాక్యంగా శక్తి ఆయనలో అంతర్లీనంగా ఉంది; ఖాళీచేయబడిన కుమారునిగా, తన సహోదరులవలె అన్ని విషయాలలో తయారు చేయబడినట్లుగా, ఆయన జీవపుశక్తిని కలిగిఉన్నాడు ఎందుకంటే అది తండ్రి ద్వారా ఆయనకు మంజూరు చేయబడినది.

యేసు దేవునిపై ఆధారపడే ఇతర వాక్యములను పరిశీలించడానికి ముందు, ఆయన గురించి ఈ వాస్తవాలను గుర్తు చేసుకుందాం.

## ఆయన శరీరధారి కాకముందు
## (Before his Birth in the Flesh)

1. ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను (యోహాను1:1)
2. సమస్తమును ఆయన మూలముగా కలిగెను (యోహాను 1:3)
3. నేను ఉన్నవాడను అనువాడనైయున్నానని మోషేతో చెప్పెను (నిర్గమ. 3:14,15).

4. ఆయన ఇశ్రాయేలీయులతో ఉన్న బండ (1కొరింథీ 10:4)
5. ఆయన ప్రవక్తల ద్వారా సాక్ష్యమిచ్చే వాక్యము (1పేతురు 1:11)
6. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండెను (ఫిలిప్పీ 2:6)
7. ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయుండెను (హెబ్రీ 1:3).
8. ఆయన తండ్రి ద్వారా దేవుడు అని పిలువబడ్డాడు (హెబ్రీ 1:8)
9. ఇమ్మానుయేలు (దేవుడు మనతోఉన్నాడు), ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అనే పేర్లు ఆయనవి (యెషయా 9:6)
10. ఆయన దేవత్వములోని వాక్యము; గ్రంథంలో ఎలోహిమ్ 3000 సార్లు కంటే ఎక్కువ దేవత్వమును సూచిస్తుంది.

అయినప్పటికీ, ఆయన జననంతో మనకు పూర్తి మార్పు కనిపిస్తుంది. సంపూర్ణ అధికారం, సంపూర్ణ విధేయత భర్తీ చేయబడింది. ఆయన కుమారుడు, అన్ని విషయములలో విధేయత కలిగినవాడు.

## యోహాను సువార్త నుండి
## (From the Gospel of John)

(యోహాను 3:35) తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించియున్నాడు.(గమనిక: ఆయన సృష్టి కర్త; ఇప్పుడు ఆయన సృష్టించిన వస్తువులు ఆయనకు ఇవ్వబడ్డాయి).

(యోహాను 5:19,20) తండ్రి యేది చేయుట కుమారుడు చూచెనో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరదు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును అలాగే చేయును. తండ్రి, కుమారుని ప్రేమించుచు,

తాను చేయువాటి నెల్లను ఆయనకు అగుపరచుచున్నాడని నిశ్చయముగా చెప్పుచున్నాను (పనిచేయడానికి అధికారం పొందాడు).

(యోహాను 5:22) తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు. (తీర్పు తీర్చే అధికారాన్ని పొందాడు).

(యోహాను 5:26) తండ్రి యేలాగు తనంతట తానే జీవముగలవాడై యున్నాడో అలాగే కుమారుడును తనంతట తానే జీవముగలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను (జీవము యొక్క శక్తిని పొందాడు).

(యోహాను 5:27) మరియు ఆయన మనుష్యకుమారుడు గనుక తీర్పు తీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను. (యోహాను 5:30) " నా అంతట నేనేమియు చేయలేను; నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపిన వాని చిత్త ప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది" (దేవుడే పంపినవాడు, పంపబడిన వాడు వాక్యము)

(యోహాను 5:36) నేను నెరవేర్చుటకై తండ్రియే క్రియలను నాకిచ్చి యున్నాడో, నేను చేయుచున్న ఆ క్రియలే తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

(యోహాను 5:37) మరియు నన్ను పంపిన తండ్రియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాడు.

(యోహాను 5:43) నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను.

(యోహాను 6:29) ఆయన పంపినవానియందు మీరు విశ్వాస ముంచుటయే దేవుని క్రియయని వారితో చెప్పెను.

(యోహాను 6:37) తండ్రి నాకు అనుగ్రహించిన వారందరును నా యొద్దకు వత్తురు.

(యోహాను 6:38) నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితిని.

(యోహాను 6:57) జీవముగల తండ్రి నన్ను పంపెను గనుక నేను తండ్రి మూలముగా జీవించుచున్నట్టే...

(యోహాను 7:16) నేను చేయుబోధ నాదికాదు; నన్ను పంపిన వానిదే...

(యోహాను 7:28,29) నాయంతట నేనే రాలేదు, నన్ను పంపినవాడు సత్యవంతుడు; ఆయన నన్ను పంపెను గనుక నేను ఆయనను ఎరుగుదును...

(యోహాను 7:33) ఇంక కొంతకాలము నేను మీతో కూడా నుందును; తరువాత నన్ను పంపినవాని యొద్దకు వెళ్లుదును.

(యోహాను 8:16) నేను ఒక్కడనైయుండక, నేనును నన్ను పంపిన తండ్రియు కూడ నున్నాము.

(యోహాను 8:18) నన్ను పంపిన తండ్రియు, నన్ను గూర్చి సాక్ష్య మిచ్చుచున్నాడు...

(యోహాను 8:26) నన్ను పంపినవాడు సత్యవంతుడు; నేను ఆయన యొద్ద వినిన సంగతులే లోకమునకు బోధించుచున్నాను...

(యోహాను 8:28) నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాట్లాడుచున్నానని...

(యోహాను 8:29) నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదు...

(యోహాను 8:38) నేను నా తండ్రి యొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను.

(యోహాను 8:42) నేను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చి యున్నాను, నా అంతట నేనే వచ్చియుండలేదు, ఆయన నన్ను పంపెను.

(యోహాను 8:55) నేనాయనను ఎరుగుదును, ఆయన మాట గైకొనుచున్నాను

(యోహాను 9:4) నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండ వలెను.

(యోహాను 10:18) నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను.

(యోహాను 10:25) నేను నా తండ్రి నామమందు చేయుచున్న క్రియలు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి.

(యోహాను 10:29) వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటే గొప్పవాడు.

(యోహాను 10:32) తండ్రి యొద్ద నుండి అనేకమైన మంచి క్రియలు మీకు చూపితిని.

(యోహాను 10:36) తండ్రి ప్రతిష్ఠచేసి యీలోకములోనికి పంపిన వానితో నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?

(యోహాను 10:37) నేను నా తండ్రి క్రియలు చేయని యెడల నన్ను నమ్ముకుడి.

(యోహాను 11:41) తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

(యోహాను 11:42) నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును.

(యోహాను 12:44) నా యందు విశ్వాసముంచువాడు నాయందు కాదు నన్ను పంపినవానియందే విశ్వాసముంచుచున్నాడు.

(యోహాను 12:45) నన్ను చూచువాడు నన్ను పంపినవానినే చూచు చున్నాడు.

(యోహాను 12:49) నేను ఏమనవలెనో యేమి మాట్లాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ యిచ్చియున్నాడు.

(యోహాను 12:50) నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను.

(యోహాను 13:3) తండ్రి తన చేతికి సమస్తమును అప్పగించెనని యేసు ఎరిగి

(యోహాను 13:20) నేనెవని పంపుదునో వాని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనువాడగును.

(యోహాను 14:10) నేను మీతో చెప్పుచున్న మాటలు నాయంతట నేను చెప్పుట లేదు; తండ్రి నాయందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు.

(యోహాను 14:16) నేను తండ్రిని వేడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్యస్వరూపి యగు ఆత్మను మీకనుగ్రహించును.

(యోహాను 14:24) మీరు వినుచున్న మాట నా మాట కాదు, నన్ను పంపిన తండ్రిదే.

(యోహాను 14:31) నాకు ఆజ్ఞాపించినది నెరవేర్చుటకు నేనీలాగు చేయుచున్నాను.

(యోహాను 15:10) నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమ యందు నిలిచియున్న ప్రకారము

(యోహాను 15:15) నేను నా తండ్రి వలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని.

(యోహాను 15:21) వారు నన్ను పంపిన వానిని ఎరుగరు గనుక నీ నామము నిమిత్తము వీటన్నిటినీ మీకు చేయుదురు.

(యోహాను 16:5) ఇప్పుడు నన్ను పంపిన వాని యొద్దకు వెళ్లు చున్నాను

(యోహాను 16:28) నేను తండ్రి యొద్ద నుండి బయలుదేరి లోకము నకు వచ్చియున్నాను.

(యోహాను 17:1) తండ్రీ నీ కుమారుని మహిమపరచుము

(యోహాను 17:2) నీ కుమారునికి సర్వ శరీరుల మీద అధికారము ఇచ్చితిని.

(యోహాను 17:4) చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణ ముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమపరచితిని.

(యోహాను 17:6) లోకము నుండి నీవు నాకు అనుగ్రహించిన మనుష్యులకు నీ నామమును ప్రత్యక్షపరచితిని. వారు నీవారైయుండిరి, నీవు వారిని నాకు అనుగ్రహించితివి.

(యోహాను 17:7) నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారి కిచ్చి యున్నాను.

(యోహాను 17:8) వారా మాటలను అంగీకరించి, నేను నీ యొద్ద నుండి బయలుదేరి వచ్చితినని నిజముగా ఎరిగి, నీవు నన్ను పంపితివని నమ్మిరి.

(యోహాను 17:9) నేను వారి కొరకు ప్రార్థన చేయుచున్నాను; లోకము కొరకు ప్రార్థన చేయుటలేదు, నీవు నాకు అనుగ్రహించి యున్నవారు నీవారై నందున వారికొరకే ప్రార్థన చేయుచున్నాను.

(యోహాను 17:11) మనము ఏకమైయున్నలాగున వారును ఏకమై యుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన నీ నామమందు వారిని కాపాడుము.

(యోహాను 17:12) నీవు నాకు అనుగ్రహించిన వారిని నీ నామ మందు కాపాడితివి.

(యోహాను 17:21) నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని...

(యోహాను 17:23) వారియందు నేనును నాయందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారిని కూడా ప్రేమించితివనియు, లోకము తెలుసుకొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని.

(యోహాను 17:24) తండ్రీ, నేనెక్కడ ఉందునో అక్కడ నీవు నాకు అనుగ్రహించిన వారును నాతో కూడ ఉండవలెననియు, నీవు నాకు అనుగ్రహించిన నా మహిమను వారు చూడవలెననియు కోరుచున్నాను.

(యోహాను 17:25) నేను నిన్ను ఎరుగుదును; నీవు నన్ను పంపితివని వీరెరిగియున్నారు.

(యోహాను 18:9) నీవు నాకు అనుగ్రహించిన వారిలో ఒకనినైనను నేను పోగొట్టుకొనలేదని...

(యోహాను 18:11) తండ్రీ నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా...

యేసు దేవునికి లోబడడం మరియు ఆయన చెప్పిన మరియు చేసిన అన్నింటికీ దేవునిపై ఆధారపడడం గురించి ఈ అనేక వాక్యములను చదవడం అసాధ్యం, నిజంగా మనిషికి సహోదరుడిగా మారడం ఆయన పాత్రలో పూర్తిమార్పు అని ముగించలేదు. ఆయన దైవం యొక్క స్వాభావిక శక్తుల నుండి తనను తాను రిక్తునిగా చేసికొని, ఆయన తన సహోదరుల వలె అన్ని విషయా లలో సృష్టించబడ్డాడు మరియు ఆ తరువాత ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ తండ్రి యొక్క అధికారం ద్వారా జరిగిందని మనం చూశాము. అయితే మానవుని రక్షణ కోసం చేసిన త్యాగంలో ఇంకా ఏమి ఇమిడిఉంది.

# 6. ముగింపులో నిబద్ధత

## (The Commitment in Finally)

యేసుక్రీస్తు జీవితానికి సంబంధించిన నాలుగు వృత్తాంతాలలో ఆ పరిస్థితి ఏవిధంగా ఉండవచ్చనే దానితో సంబంధం లేకుండా, ఆయన నిరంతర ఆ దేశంతో మనము ఆకట్టబడ్డాము. పన్నెండేళ్ల వయసులో యోసేపు మరియు మేరీలచే యెరూషలేములో విడువబడిన యేసు, ఆయనను కనుగొన్నప్పుడు ఆలయ నాయకత్వానికి లేఖనాల గురించిన జ్ఞానంతో ఆశ్చర్యపరిచాడు. (లూకా 2:46,47). ఆయన బాప్తిస్మము తరువాత అరణ్యంలో సాతాను ఆయనను శోధించినప్పుడు, యేసు ప్రతి ఘర్షణకు సిద్ధంగా సమర్ధవంతమైన సమాధానాన్ని కలిగి ఉన్నాడు (మత్తయి4) యెరూషలేములోని దేవుని ఆలయము లోనికి ప్రవేశి స్తున్నప్పుడు, అక్కడ జరుగుతున్న క్రయ విక్రయాలు మరియు దొంగతనా లకు, త్రాళ్లతో కొరడాలు చేసి, డబ్బు మార్చేవారిని, బలులకోసం జంతువు లను విక్రయించేవారిని తరిమికొట్టడానికి ఆయన బహిరంగంగా ఆగ్ర హంతో ప్రతిస్పందించారు (యోహాను 2:14-17). అధికారులు యేసును బంధించడానికి పరిసయ్యులు మరియు ప్రధాన యాజకుల ద్వారా పంప బడినప్పుడు, వారు రిక్తహస్తాలతో తిరిగి వచ్చి, వారి వైఫల్యానికి వివరణ ఏమిటంటే "ఎవరూ ఈ వ్యక్తిలా మాట్లాడలేదు". పదే పదే సందేహాస్ప దులు మరియు అవిశ్వాసులు తనను అడిగిన ప్రశ్నలకు యేసు ఇచ్చిన సమాధానాలు మరియు ప్రజల ముందు ఆయనను అప్రతిష్ట పాలు చేయడానికి వారి ప్రయత్నాలకు ప్రతిస్పందనగా ఆయన అడిగిన ప్రశ్న లలో, ఆయన పూర్తి నియంత్రణలో ఉన్నాడు.

"ఎవడును మారు మాట చెప్పలేకపోయెను. మరియు ఆ దినము నుండి ఎవడును ఆయనను ఒక ప్రశ్నయు అడుగ తెగింపలేదు" (మత్తయి 22:46).

## తోటలో వేదన
## (The Agony in the Garden)

లేఖనాలు యేసు గురించి ఒక సమయంలో,

మహా రోదనముతో కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింప గలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి... (హెబ్రీ 5:7) ఆయన తన శిష్యులతో చెప్పినప్పుడు.

“మరణమగునంతగా నా ప్రాణము బహు దుఃఖములో మునిగి యున్నది; కొంత దూరము వెళ్లి సాగిలపడి, ప్రార్థించెను (మత్తయి 26:38,39). అప్పుడు పరలోకమునుండి యొక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరిచెను. ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేలపడుచున్న గొప్ప రక్త బిందువువలె ఆయెను” (లూకా 22:43,44) యేసు జీవిత చరిత్రలో ఆయన మానసిక, భావోద్వేగ మరియు ఆత్మీయ జీవితానికి అలాంటి సవాలును మనం చూడలేము.

తోటలో ఒంటరిగా ఈ ఒక్క గంటలో చాలా స్పష్టంగా వర్ణించబడిన వేదనను సిలువవేయడం కూడా అతని నుండి తీసివేయలేదు. ఇక్కడ యేసు యొక్క భయానక ఆత్మను చూడడానికి మనకు అనుమతి ఉంది, ఆయన త్వరలో త్రాగబోయే గిన్నె నుండి వెనక్కి తగ్గాడు.

## వేదనకు ఆయన శారీరక ప్రతిస్పందన
## (His Physical Response to Agony)

భయం మరియు భరించలేని భయాందోళన బలంగా ఉన్నప్పుడు మానవ శరీరం చల్లని చెమటతో నిండిపోతుంది. కాని యేసుని చెమట వర్ణించడానికి లూకా ఉపయోగించిన పదం “త్రాంబోయ్” అంటే “రక్తం

గడ్డకట్టడం” అని అర్థం. చారిత్రాత్మకంగా మరియు ఆధునిక వైద్యంతో కూడా తీవ్రమైన మానసిక వేదన అటువంటి రక్తపు చెమటలకు దారితీసిన సందర్భాలు ఉన్నాయి, మరణం తర్వాత సంభవించినది. “మరణమగు నంతగా నా ప్రాణము బహు దుఃఖముతో మునిగియున్నది” అని యేసు చెప్పినప్పుడు అతిశయోక్తి లేదు (మత్తయి 26:38) ఆయన ఏమి అను భూతి చెందుతున్నాడు? ఆయన త్వరలోనే సిలువపై మరణ శిక్ష విధించ బడతాడని మరియు వేదన ఆయన మానవత్వానికి నిదర్శనమని చాలా మంది చెప్పినట్లు ఆయనకి తెలుసా? శారీరక నొప్పి మరియు ఆయన భరించే మరణం గురించి ఆయన భయమా?

## అనుచరుల విశ్వాసము
## (The Faith of his Folowers)

ఒక నిర్ణయానికి వచ్చేముందు, మొదటి శతాబ్దంలో క్రీస్తుపై విశ్వాసం కోసం అమరులైన వారి యొక్క ప్రవర్తనను మనం పరిగణించాలి. ఆ క్రైస్తవులు సిలువవేయడం, నూనెలో ఉడకబెట్టడం, అడవి జంతు వులను ఎదుర్కోవడం, సజీవదహనం మరియు అనేక ఇతర రకాల బాధాకరమైన హింసలను భరించడం ద్వారా దుర్భరమైన మరణాలతో చనిపోయారని చారిత్రక రికార్డులు చెబుతున్నాయి. అయినప్పటికీ, వేలాదిమంది దేవుని స్తుతిస్తూ వారి మరణాలకు వెళ్లారు, మరియు నొప్పి, మరణాన్ని ఎదుర్కొనే వారిధైర్యం చాలా అసాధారణమైనది మరియు ఆదర్శప్రాయమైనది. చాలామంది అవిశ్వాసులను క్రీస్తుకు గెలుచుకున్నారు.

గెత్సెమనే నుండి మొదటి శతాబ్దం వరకు చూస్తే, యేసు శిష్యులకు ఆయన కంటే ఎక్కువ ధైర్యం ఉందని మనం నిజంగా అనుకోవచ్చా?

ఆయ నను అనుసరించిన వారు ధైర్యం యొక్క సారాంశం అయితే, ఆయన చెమటలు పట్టేంత వరకు మరణానికి భయపడి ఉంటాడా? ఖచ్చితంగా మరొక వివరణ ఉండాలి మరణం యొక్క ప్రశ్నను నిష్పక్ష పాతంగా పరిశీలిస్తే, ఆ తొలి క్రైస్తవులు తమ ఆత్మలను బలపరచడానికి వారి విశ్వాసం కంటే బలమైనది ఏమీ లేదు వారు యేసు వాగ్ధానాలను విశ్వసించారు. "నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును" (యోహాను 11:25).

"మీ హృదయమును కలవరపడనియ్యకుడి, దేవునియందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును. వాగ్దానాలు నిజమని వారు నమ్మారు, కాని వారి స్వంత అనుభవం నుండి వారికి తెలియదు. వారు జీవంలోనికి ప్రవేశించడానికి మరణం గుండా వెళ్లలేదు. వారు తండ్రి యింటిని చూడలేదు, అయినప్పటికీ వారి విశ్వాసం మరణాన్ని ఎదుర్కొన్నప్పుడు వారికి మద్దతు నిచ్చింది.

అయితే క్రీస్తు సంగతేంటి? ప్రపంచంలో ఆయన పుట్టుకముందు ఆయన శాశ్వతంగాఉన్నాడు. ఆయన వచ్చిన ప్రదేశాన్ని ఆయన చూసాడు మరియు ఆయన ఎక్కడకి వెళ్తున్నాడో ఆయనకి తెలుసు. మరణం ఆయన ఆత్మను తాకదని ఆయనకు తెలుసు. ఆయన శరీరం మూడు దినాలలో పునరుత్థానం చేయబడుతుందని ఆయనకి తెలుసు. ఆయనకు దేవుని గురించి జీవంయొక్క శక్తి గురించి తెలుసు. అలాంటప్పుడు

మనం ఆయనను అలాంటి బలహీనతతో ఎలా నిందించగలం? ఆయన అనుచరుల కంటే భౌతిక మరణాన్ని ఎదుర్కోవడం ఆయనకు చాలా వేదన కలిగించిందని మనం ఎలా చెప్పగలం?

## ఆయన వేదనకు కారణమేమిటి?
## (What caused his Agony)

కాబట్టి క్రీస్తు ఆత్మకు అలాంటి పోరాటాన్ని తెచ్చింది శరీరక నొప్పి మరియు మరణం కాకపోతే, ఆయన తోటలో ఏమి ఎదుర్కొన్నాడు? ఆయన ఏ కూడలికి చేరుకున్నాడు? వాస్తవానికి అది గొప్ప సవాలు. ఆయన విచారణలో మరియు సిలువపై కూడా, ఆయన పూర్వపు పూర్తి నియంత్రణ వైఖరి ద్వారా భర్తీ చేయబడిన వేదనను మనం ఎందుకు చూస్తున్నాము.

## సిలువ ప్రభావాలు
## (The effects of the Cross)

యేసును సిలువ రెండు విధాలుగా ప్రభావితం చేస్తుంది; భౌతికంగా, ఆయన మరణంలో, మరియు ఆత్మీయంగా మనిషి కొరకు “పాపముగా చేయబడుట” (2కొరింథీ 5:21).

తోటలో ఆయన బాధ/భయం భౌతిక మరణానికి సంబంధించినది కాకపోతే, అది తప్పనిసరిగా ఆయన త్యాగం తీసుకురాబోయే ఆధ్యాత్మిక పరిణామాలకు సంబంధించినది. పాపంగా చేయబడడం వలన కలిగే పరిణా మాలు ఏమిటి?

# పాపము
## (Sin)

మానవులుగా మనం పాపంతో చుట్టుముట్టబడ్డాము మరియు దానికి చాలా అలవాటు పడ్డాము. ఎంతలా అంటే అది మనకు కొంచెమే బాధకలిగించేంతగా. కాబట్టి ఈ ప్రశ్నపై క్రీస్తు భావాలను మనం అర్థం చేసుకోవటానికి ప్రారంభించలేము. పాపం దేవుని స్వభావానికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. అది ఆయన సమక్షంలో సహించబడదు. అందుకే తన రక్షకుడు లేని మానవుడు, తాను చేసిన పాపాల ద్వారా తడిసినవాడు, దేవుని నుండి పూర్తిగా వేరు చేయబడతాడు. ఒక్క పాపం అంటే దేవుని ఊపిరి పీల్చుకున్న మనిషి యొక్క శాశ్వతభాగమైన ఆత్మను శాశ్వతంగా కోల్పోవడం అని మనం గ్రహించినప్పుడు, పాపం యొక్క శక్తి మరియు భయంకరతను మనం కొంచెం అర్థం చేసుకోగలము. దేవుడు భౌతిక శరీరాన్ని అమూల్యమైన ద్వంద్వ స్వభావంతో చేసింది పాపం కారణంగా అమూల్యమైన భాగాన్ని నరకంలోకి నెట్టడానికి కాదు. దీనికి ప్రత్యా మ్నాయం ఉండాలి.

పాపం మనిషిపై దాని శక్తితో, దేవునికి సంపూర్ణ వ్యతిరేకత. తోటలో ఈ దృశ్యాలలో మనకు కనిపించేది ఏమిటంటే, శాశ్వతంగా పవిత్రమైన వ్యక్తి అంతిమ నిబద్ధతతో ముఖాముఖిగా వస్తున్నాడు. అన్ని కాలాల కోసం మానవాళి యొక్క అన్ని పాపాలను తనపైకి తీసుకునే వాస్తవిక క్షణం, అయినప్పటికీ ఆయన వాటిలో ప్రతి ఒక్కటి చేసినట్లుగా ఆయన కట్టుబడి యున్నారు.

మనం వ్యక్తిగతంగా “తెల్ల” అబద్ధాలు మరియు చిన్న పాపాల వల్ల బాధపడకపోవచ్చు కానీ మరణశిక్షలో ఉన్న నేరస్థులందరి యొక్క ఘోరమైననేరాలు మరియు వక్రబుద్ధితో అకస్మాత్తుగా మనపేర్లపై

అభియోగాలు మోపబడి, మనము దోషులుగా ప్రకటించబడితే మనము కూడా లోపల నలిగిపోతాము.

## పాపముగా చేయబడుట
## (Being made Sin)

తోటలో జరిగిన ఘర్షణ వాస్తవానికి "పాపముగా చేయబడుట" ఇది సమీపించే గిన్నె నుండి ఆయన త్రాగవలసివచ్చింది మరియు దానినుండి భయంతో కుంచించుకుపోయాడు, ఎందుకంటే ఆ గిన్నె నుండి త్రాగడం అనేది శాశ్వతమైన పరిణామాలను సూచిస్తుంది.

ఆ సమయానికి ముందు నిత్యత్వం నుండి మరియు భౌతిక శరీరంలో నివసించిన ముప్పైమూడు సంవత్సరాలు కూడా వాక్యం స్వచ్ఛమైనది. పాపము ఆయనను తాకలేదు. ఏ సమయంలోనైనా ఆయన మానవత్వం యొక్క ఉచ్చులను తొలగించి, దేవత్వములో తన సరైన మహిమకు తిరిగి రాగలరు. అలా చేయడం వల్ల మనిషి తన స్వంత పాపాలకు శిక్ష విధించబడుతుంది. ఏ ఒక్క ఆత్మ రక్షింపబడదు. కాని వాక్యము ఎంపికను కలిగి ఉంది. ఆయన ఆ ఎంపిక చేసి ఉండవచ్చు. ఆ అవకాశం ఆయనకు తెరచి ఉండకపోతే ఎటువంటి పోరాటం ఉండదు, ప్రార్థన అవసరంలేదు. సమర్పణ ప్రకటనలు అవసరం లేదు; తరువాత ఆయనే చెప్పారు : "ఈ సమయమున నేను నా తండ్రిని వేడుకొనలేననియు, వేడుకొనిన యెడల ఆయన పండ్రెండు సేనా వ్యూహములకంటె ఎక్కువ మంది దూతలను ఇప్పుడే నాకు పంపడనియు నీవనుకొనుచున్నావా?" (మత్తయి 26:53)

విముక్తి వుంది ఆయన దాని ఎన్నుకోవలసి వచ్చింది. కాబట్టి గెత్సేమనే పోరాటం, సాతానుకు వ్యతిరేకం కాదు తనలో తాను పడినది. అది ఒక కూడలి; నేను అంతర్గతంగా నాదానికి మరియు న్యాయబద్ధంగా తిరిగి చేరుకోవడమా లేదా నేను పాపం మరియు దాని పరిణామాలన్ని

టినీ స్వంతం చేసుకుంటూ మనిషి పట్ల నిబద్ధతతో ఈ మార్గంలో ముందుకు సాగుతున్నానా? దేవునికి కృతజ్ఞతలు, దేవునికి కృతజ్ఞతలు, ప్రేమ విజయం సాధించింది, మరియు పోరాటం ముగింపు ఏమిటంటే "తండ్రీ, నేను దీనిని త్రాగితేనే గాని యిది నా యొద్ద నుండి తొలగిపోవుట సాధ్యము కాని యెడల, నీ చిత్తమే సిద్ధించుగాక" (మత్తయి 26:42)

# 7. మరణము

## (The Death)

ఆదాము మొదటి పాపము మరియు పాపానికి క్షమాపణ కొరకు బలిగా రక్తాన్ని చిందించినప్పటి నుండి ప్రతి త్యాగం ఒక రోజు పూర్తి ప్రాయశ్చిత్తం చెల్లించబడుతుందనే వాగ్దాన ప్రకటన వలె ఉంది. ఆ వాగ్దానాలను విమోచించే సమయం వచ్చింది మరియు యేసుక్రీస్తు పాపానికి చెల్లింపుచేయడానికి గెత్సేమనేలో తనను తాను అప్పగించు కొన్నాడు. పోరాటం ముగిసింది మరియు విమోచించే ప్రక్రియ యొక్క చివరి పనులు చలనంలో ఉంచబడ్డాయి.

## బంధించుట మరియు విచారణ

## (The Arrest and Trial)

"అప్పుడాయన తన శిష్యుల యొద్దకు వచ్చి, ఇక నిద్రపోయి అలసట తీర్చుకొనుడి, ఇదిగో ఆ గడియ వచ్చియున్నది; మనుష్యకుమారుడు పాపుల చేతికి అప్పగింపబడుచున్నాడు" (మత్తయి 26:45).

"ఆయన ఇంకను మాటలాడుచుండగా, ఇదిగో జనులు గుంపుగా వచ్చిరి. పండ్రెండు మందిలో యూదా అనబడినవాడు వారికంటె ముందుగా నడిచి, యేసును ముద్దు పెట్టుకొనుటకు ఆయన యొద్దకు

రాగా, యేసు... యూదా, నీవు ముద్దుపెట్టుకొని మనుష్యకుమారుని అప్పగించుచున్నావా అని వానితో అనగా" (లూకా 22:47,48). యేసు తనకు సంభవింపబోవునవన్నియు ఎరిగినవాడై వారి యొద్దకు వెళ్లి (ప్రధానయాజకులు మరియు పరిసయ్యులు యొక్క అధికారులు లాంతర్లు, టార్చిలు మరియు ఆయుధాలతో వచ్చినప్పుడు) మీరెవరిని వెదకు చున్నారని వారిని అడిగెను. వారు నజరేయుడైన యేసునని ఆయనకు ఉత్తరమియ్యగా యేసు... ఆయనను నేనే అని వారితో చెప్పెను; ఆయనను అప్పగించిన యూదాయు వారి యొద్ద నిలుచుండెను. ఆయన – నేనే ఆయననని వారితో చెప్పగా వారు వెనుకకు తగ్గి నేలమీద పడిరి. మరల ఆయన మీరు ఎవరిని వెదకుచున్నారని వారిని అడిగెను. అందుకు వారు నజరేయుడైన యేసునని చెప్పగా, యేసు వారితో నేనే ఆయననని చెప్పితిని గనుక మీరు నన్ను వెదకుచున్న యెడల వీరిని పోనియ్యుడని చెప్పెను (యోహాను 18:4–8).

"వారాయనను పట్టి యీడ్చుకొనపోయి ప్రధాన యాజకుని యింటి లోనికి తీసికొనిపోయిరి" (లూకా 22:54).

"యేసును పట్టుకొని మనుష్యులు ఆయనను అపహసించి కొట్టి, ఆయన ముఖము కప్పి... నిన్ను కొట్టిన వాడెవడో ప్రవచింపుమని ఆయ నను అడిగి ఆయనకు విరోధముగా ఇంకను అనేక దూషణ వచనము లాడిరి" (లూకా 22:63–56)

ప్రధాన యాజకులును మహా సభవారందరును, యేసును చంపవలె నని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెదకుచుండిరి కాని అబద్ధ సాక్షులనేకులు వచ్చినను సాక్ష్యమేమియు దొరకలేదు. తుదకు ఇద్దరు మనుష్యులు వచ్చి... వీడు దేవాలయమును పడగొట్టి, మూడు దినము లలో దానిని కట్టగలనని చెప్పెననిరి. ప్రధాన యాజకుడు లేచి, నీవు

ఉత్తరమేమియు చెప్పవా? వీరు నీ మీద పలుకుచున్న సాక్ష్యమేమని అడుగగా యేసు ఊరకుండెను. అందుకు ప్రధానయాజకుడు ఆయనను చూచి... నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను. అందుకు యేసు... నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వ మున కూర్చుండు టయు, ఆకాశ మేఘారూఢుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పగా... ప్రధానయాజకుడు తన వస్త్రము చింపుకొని... వీడు దేవదూషణ చేసెను, మనకిక సాక్షులతో పని ఏమి? ఇదిగో ఈ దూషణ మీరిప్పుడు విన్నారు; మీకేమి తోచుచున్నదని అడిగెను. అందుకు వారు వీడు మరణమునకు పాత్రుడనిరి. అప్పుడు వారు ఆయన ముఖము మీద ఉమ్మివేసి, ఆయనను గుద్దిరి; కొందరు ఆయనను అరచేతులతో కొట్టి... క్రీస్తు, నిన్ను కొట్టిన వాడెవడో ప్రవచింపుమనిరి" (మత్తయి 26:59–68). దాదాపు ఏడు వందల సంవత్సరాల క్రితం, ఈ ప్రభువు, రక్షకుడు, విమోచకుడు, యాకోబు యొక్క శక్తిమంతుడుకి రాత్రి జరగ వలసిన అన్యాయం మరియు శారీరక వేధింపుల గురించి యెషయా ద్వారా వాక్యం మాట్లాడింది.

"కొట్టువారికి నా వీపును అప్పగించితిని... వెంట్రుకలు పెరికివేయు వారికి నా చెంపలను అప్పగించితిని... ఉమ్మివేయు వారికిని అవమాన పరచు వారికిని నా ముఖము దాచుకొనలేదు. (యెషయా 50:6).

## అడగబడిన కీలకమైన ప్రశ్న
## (The Crucial Question Asked)

శారీరక హింసకు సంబంధించిన విచారణ ప్రారంభమైనది. ఆయనను బంధించిన తరువాత, రాత్రంతా యేసు ఖైదీగా ఉంచబడ్డాడు

మరియు మొదట అన్నా చేత తరువాత ఇశ్రాయేలు మహాసభ యొక్క ప్రధాన యాజకుడైన కయపచేత ప్రశ్నించబడ్డాడు. ఆయనపై తప్పుడు అభియోగాల తర్వాత తప్పుడు అభియోగాలు మోపబడ్డాయి. మరియు కయప తనను తాను రక్షించుకోమని సవాలు చేసాడు. ఆయన సమాధానం మౌనం, అయినప్పటికీ ఆయన మౌనంలో కూడా రాత్రి మొత్తం జరిగిన ప్రక్రియలను నియంత్రించాడు. చివరిగా, మరణానికి అర్హమైన అభియోగాన్ని రుజువు చేయడంలో వైఫల్యంతో స్పష్టమైన ఉద్రేకంతో కయప "నీవు దేవుని కుమారు డవైన క్రీస్తువో కాదో మాకు చెప్పు అని అడిగాడు. ఇది యుగయుగాల ప్రశ్న. నీవు క్రీస్తువని చెప్పుకుంటున్నావా? కాని "నీవు క్రీస్తువా, దేవుని కుమారుడివా?"

తప్పుడు ఆరోపణలు యేసు నుండి ఎటువంటి ప్రతిస్పందనను రేకెత్తించ లేదు, కాని ఇప్పుడు కీలకమైన ప్రశ్న అడిగారు. మనుష్యులందరు ఆయన ఖండించబడటానికి అసలు కారణం తెలుసుకోవాలి; "నువ్వు క్రీస్తువా? అనే విచారణను అర్ధరాత్రి అపహాస్యం చేయడంలో కూడా ఉచ్చరించిన సత్యాన్ని వారు తప్పక తెలుసుకోవాలి. మరియు ఆయన "నేనే" అని ఉత్తరమిచ్చెను (మార్కు 14:61).

రాబోవు మెస్సీయ గురించి ప్రవచనాలను తెలుసుకునేలా లేఖనాలను అధ్యయనం చేసిన ఆ మనుష్యులు, ఈయన నిజంగా రక్షకుడైతే, తాము ఎదురు చూసిన రక్షకుడనే విషయాన్ని ఆలోచించడానికి కూడా విరామం ఇవ్వకపోవడం ఎంత వింతగా అనిపిస్తుంది. వారు దేవునికి వ్యతిరేకంగా పోరాడుతున్నారా అని ఎప్పుడు ప్రశ్నించుకోలేదు. వారి సన్నిహిత మనస్తత్వంలో వారు అప్పటికే యేసును "చార్లటన్" (జ్ఞానం ఉన్నట్టు కనిపించే వ్యక్తి) గా నిర్ధారించారు. ఆయన జవాబు, వారి మార్గములను ఆపకుండా, ఆయన దైవ దూషణ వాదాలు చేస్తున్నాడని వారి తీర్పును ధృవీకరించింది. కాబట్టి వారు ఆయనకు మరణ శిక్ష విధించారు.

# పిలాతుకు అప్పగింపబడ్డారు
## (Delivered to Pilate)

ఆయనను బంధించి, తీసికొనిపోయి, అధిపతియైన పొంతి పిలాతునకు అప్పగించెను (మత్తయి 27:2). కావున పిలాతు బయట ఉన్నవారి యొద్దకు వచ్చి ఈ మనుష్యుని మీద మీరు ఏ నేరము మోపుచున్నారనెను. అందుకు వారు – వీడు దుర్మార్గుడు కాని యెడల వీనిని నీకు అప్పగించి యుండమని అతనితో చెప్పిరి. పిలాతు మీరతని తీసికొనిపోయి మీ ధర్మశాస్త్రము చొప్పున అతనికి తీర్పు తీర్చుడనగా ఎవనికిని మరణ శిక్ష విధించుటకు మాకు అధికారము లేదని అతనితో చెప్పిరి" (యోహాను 18:29–32).

"ఇతడు మా జనమును తిరుగబడి ప్రేరేపించుచు, కైసరుకు పన్నియ్య వద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయన మీద నేరము మోపసాగారు. పిలాతు – నీవు యూదుల రాజువా అని ఆయనను అడుగగా ఆయన నీవన్నట్టే అని అతనితో చెప్పెను" (లూకా 23:43).

"యేసు – నీ అంతట నీవే యీ మాట అనుచున్నావా? లేక యితరులు నీతో నన్నుగూర్చి యిది చెప్పిరా? అని అడిగెను. అందుకు పిలాతు – నేను యూదుడనా యేమి? నీ స్వజనమును ప్రధాన యాజకులును నిన్ను నాకు అప్పగించిరి గదా, నీవేమి చేసితివని అడుగగా – యేసు నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు... నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను. అందుకు పిలాతు – నీవు రాజువా? అని ఆయనను అడుగగా యేసు – నీవన్నట్టు నేను రాజునే; సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని.

ఇందు నిమిత్తము యీ లోకమునకు వచ్చితిని. సత్య సంబంధియైన ప్రతివాడును నా మాట వినుననెను. అందుకు పిలాతు – సత్యమనగా ఏమిటి? అని ఆయనతో చెప్పెను. అతడు ఈ మాట చెప్పి బయటనున్న యూదుల యొద్దకు తిరిగి వెళ్లి అతనియందు ఏ దోషమును నాకు కనబడలేదు" (యోహాను 18:34–38) అని చెప్పెను.

## హేరోదు ప్రయత్నించాడు
## (Tried by Herod)

"అయితే వారు – ఇతడు గలిలయ దేశము మొదలుకొని ఇంత వరకును యూదయ దేశమందంతట ఉపదేశించుచు ప్రజలను రేపు చున్నాడని మరింత పట్టుదలతో చెప్పిరి. పిలాతు ఈ మాట విని... ఈ మనుష్యుడు గలిలయుడా అని అడిగి... ఆయన హేరోదు అధికారము క్రింద ఉన్న ప్రదేశపు వాడని తెలిసికొని హేరోదు నొద్దకు ఆయనను పంపెను. హేరోదు ఆ దినములలో యెరూషలేములో ఉండెను. హేరోదు యేసును చూచి మిక్కిలి సంతోషించెను. ఆయనను గూర్చి చాలా సంగ తులు విన్నందున ఆయన ఏదైనను ఒక సూచక క్రియచేయగా చూడ నిరీక్షించి, బహుకాలము నుండి ఆయనను చూడగోరెను. ఆయనను చూచినప్పుడు చాలా ప్రశ్నలు వేసినను ఆయన అతనికి ఉత్తరమేమియు ఇయ్యలేదు. ప్రధాన యాజకులును శాస్త్రులును నిలువబడి ఆయన మీద తీక్షణముగా నేరము మోపిరి. హేరోదు తన సైనికులతో కలిసి, ఆయనను తృణీకరించి అపహసించి, ఆయనకు ప్రశస్తమైన వస్త్రము తొడిగించి పిలాతునొద్దకు మరల పంపెను" (లూకా 23:5–11).

# గుంపు యొక్క ఎంపిక
## (The Choice of the Mob)

జనులు కోరుకొనిన యొక ఖైదీని పండుగలో విడుదల చేయుట అధిపతికి వాడుక. ఆ కాలమందు బరబ్బ అను ప్రసిద్ధుడైన యొక ఖైదీ చెరసాలలోఉండెను. కాబట్టి జనులు కూడి వచ్చినప్పుడు పిలాతు నేనెవనిని విడుదల చేయవలెనని మీరు కోరుచున్నారు? బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా? అనివారిని అడిగెను. ఏలయనగా వారు అసూయ చేత ఆయనను అప్ప గించిరని అతడు ఎరిగి యుండెను.

ప్రధానయాజకులును, పెద్దలును, బరబ్బను విడిపించుమని అడుగుటకును, యేసును సంచరించుటకును జనసమూహములను ప్రేరే పించిరి. అధిపతి... ఈ యిద్దరిలో నేనెవనిని విడుదల చేయవలెనని కోరుచున్నారని వారినడుగగా వారు బరబ్బానే అనిరి. అందుకు పిలాతు – అలాగైతే క్రీస్తనబడిన యేసును ఏమిచేతునని వారినడుగగా – సిలువవేయుమని అందరును చెప్పిరి" (మత్తయి 27:15–22).

"పిలాతు యేసును విడుదల చేయగోరి వారితో తిరిగి మాటలాడి నను... వారు – వీనిని సిలువవేయుము సిలువవేయుము అని కేకలు వేసిరి. మూడవ మారు అతడు ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెను? ఇతనియందు మరణమునకు తగిన నేరమేమియు నాకు అగపడలేదు. గనుక ఇతని శిక్షించి విడుదల చేతునని వారితో చెప్పెను. అయితే వారొకే పట్టుగా పెద్ద కేకలు వేసిరి, వీనిని సిలువ వేయుమని అడుగగా వారి కేకలే గెలిచెను" (లూకా 23:20–23).

## సైనికుల అపహాస్యం
## (Mockery by the Soldiers)

అప్పుడు అధిపతి యొక్క సైనికులు యేసును అధికార మందిరము లోనికి తీసికొనిపోయి, ఆయన యొద్ద సైనికులనందరిని సమకూర్చిరి. వారు ఆయన వస్త్రములు తీసివేసి, ఆయనకు ఎఱ్ఱని అంగీ తొడిగించి... ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లును ఆయన కుడిచేతిలో నుంచి, ఆయన యెదుట మోకాళ్లూని – యూదుల రాజా, నీకు శుభమని ఆయనను అపహసించి, ఆయన మీద ఉమ్మివేసి, ఆ రెల్లును తీసికొని దానితో ఆయనను తలమీద కొట్టిరి" (మత్తయి 27:27–30).

## పిలాతు మరింత ప్రశ్నించాడు
## (Pilate's further Questioning)

"అప్పుడు పిలాతు యేసును పట్టుకొని ఆయనను కొరడాలతో కొట్టించెను" (యోహాను 19:1)

పిలాతు మరల వెలుపలికి వచ్చి – ఇదిగో ఈయనయందు ఏ దోషమును నాకు కనబడలేదని మీకు తెలియునట్లు ఈయనను మీ యొద్దకు వెలుపలికి తీసికొని వచ్చుచున్నానని వారితో అనెను. ఆ ముండ్ల కిరీటమును ఊదారంగు వస్త్రమును ధరించినవాడై, యేసు వెలుపలికి రాగా పిలాతు – ఇదిగో ఈ మనుష్యుడు అని వారితో చెప్పెను. ప్రధాన యాజకులును బంట్రౌతులును ఆయనను చూచి సిలువవేయుము సిలువ వేయుము అని కేకలు వేయగా పిలాతు–ఆయనయందు ఏ దోషమును నాకు కనబడలేదు. అందుకు యూదులు మాకొక నియమము కలదు; తాను దేవుని కుమారడని ఇతడు చెప్పుకొనెను గనుక ఆ నియమము చొప్పున ఇతడు చావవలెనని అతనితో చెప్పిరి.

పిలాతు ఆ మాట విని మరి యెక్కువగా భయపడి తిరిగి అధికార మందిరములో ప్రవేశించి, నీవెక్కడ నుండి వచ్చితివని యేసును అడిగెను; అయితే యేసు అతనికి ఏ ఉత్తరము ఇయ్యలేదు.

గనుక పిలాతు – నాతో మాటలాడవా? నిన్ను విడుదల చేయుటకు నాకు అధికారము కలదనియు, నిన్ను సిలువ వేయుటకు నాకు అధికారము కలదనియు నీ వెరుగవా? అని ఆయనతో అనెను. అందుకు యేసు – పైనుండి నీకు ఇయ్యబడియుంటేనే తప్ప నా మీద నీకు ఏ అధికారమును ఉండదు; అందుచేత నన్ను నీకు అప్పగించిన వానికి ఎక్కువ పాపము కలదనెను. ఈ మాటను బట్టి పిలాతు ఆయనను విడుదల చేయుటకు యత్నము చేసెను గాని యూదులు – నీవు అతని విడుదల చేసితివా కైసరునకు స్నేహితుడవు కావు; తాను రాజునని చెప్పుకొను ప్రతివాడును కైసరునకు విరోధముగా మాటలాడుచున్నవాడే అని కేకలు వేసిరి. పిలాతు ఈ మాటలు విని యేసును బయటికి తీసికొని వచ్చి, రాళ్లు పరచిన స్థలమందు న్యాయపీఠము మీద కూర్చుండెను. హెబ్రీ భాషలో ఆ స్థలమునకు గబ్బతా అని పేరు. ఆ దినము పస్కాను సిద్ధపరచుదినము; అప్పుడు ఉదయం ఆరు గంటలు కావచ్చెను. అతడు – ఇదిగో మీ రాజు అని యూదులతో చెప్పగా... అందుకు వారు – ఇతనిని సంహరించుము, సంహరించుము, సిలువ వేయుము అని కేకలు వేసిరి. మీ రాజును సిలువవేయుదునా? అని వారిని అడుగగా ప్రధాన యాజకులు కైసరు తప్ప మాకు వేరొక రాజు లేడనిరి" (యోహాను 19:1–15)

"పిలాతు అల్లరి ఎక్కువగుచున్నదే గాని తన వలన ప్రయోజనమేమి యు లేదని గ్రహించి, నీళ్లు తీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే

చూచుకొనుడని చెప్పెను. అందుకు ప్రజలందరు – వాని రక్తము మామీదను మా పిల్లల మీదను ఉండునుగాకనిరి" (మత్తయి 27:24–25).

ఏడు వందల సంవత్సరముల క్రితం ప్రవచన నెరవేరింది. ప్రేరణ ద్వారా యెషయా ఈ సంఘటనలు కూడా వివరించాడు.

"అతడు తృణీకరింపబడినవాడు ఆయెను, మనుష్యుల వలన విసర్జించ బడినవాడును, వ్యసనాక్రాంతుడుగాను వ్యాధిననుభవించిన వాడు గాను, మనుషులు చూడనొల్లని వాడును ఆయెను. అతడు తృణీకరింపబడిన వాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతిమి. నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను; మన వ్యసనములను వహించెను, అయినను మొత్తబడిన వానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను, శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి. మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను, మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను, అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది, మనమందరము గొఱ్ఱెవలె త్రోవ తప్పిపోతిమి, మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను, యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను, అతడు దౌర్జన్యము నొందెను, బాధింపబడినను అతడు నోరు తెరువలేదు, వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు, బొచ్చు కత్తిరించు వాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు, అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పు నొందినవాడై అతడు కొనిపోబడెను. అతడు నా జనుల యతిక్రమమును బట్టి మొత్తబడెను గదా! (యెషయా 53:3–8).

విచారణలో వెనుకకు తిరిగి చూస్తే మహాసభ ప్రశ్నించడం మరియు వారి కాపలాదారులచే కొట్టబడిన రాత్రి నుండి యేసు ఖచ్చితంగా

అలసిపోయాడు. (యెషయా 52:14) ఆయనని ఈ పదాలలో వర్ణిం చాడు. "నిన్ను చూచి యే మనిషి రూపము కంటె అతని ముఖమును, నరరూపము కంటె అతని రూపమును చాలా వికారమని చాలామంది యేలాగు విస్మయ మొందిరో".

రోమా అధిపతియగు పిలాతు నొద్దకు తీసికొని రాబడెను. మొదట ఆయన మీద చేసిన ఆరోపణలు సాకులు మరియు బంధించుట వెనుక అసలు కారణం అసూయ అని అతను గ్రహించినందున పిలాతు యేసును విడిపించాలనే ఉద్దేశ్యంతో ఉన్నాడు. పిలాతు ప్రయత్నాల ద్వారా యూదుల నాయకులు వెనకకు తగ్గి చివరకు సత్యాన్ని అంగీకరించారు. యేసు తనను తాను దేవుని కుమారునిగా చేసుకున్నందున మరణించ వలసి వచ్చింది.

దేవునికి భయపడే మహా సభకంటే అన్యుడైన అధిపతి, యేసు తల్లి దండ్రుల ప్రకటన ద్వారా మరింత బలంగా ప్రభావితమయ్యాడు. అతను తన ప్రశ్నలను పునరుద్ధరించాడు, "మీరు ఎక్కడ నుండి వచ్చారు?

కాబట్టి మళ్ళీ యేసు విచారణ యొక్క రికార్డు స్పష్టంగా చెబుతుంది. ఆయన దేవుని కుమారుడని విచారించబడ్డాడు మరియు ఖండించ బడ్డాడు. మహాసభ విచారణలో ఇతర అభియోగాల నెపం పూర్తిగా విఫలమైంది. యేసును విడిపించడానికి పిలాతు చేసిన ప్రయత్నాలు యూదుల నాయకుల దృఢ నిశ్చయం ముందు ఫలించలేదు. చివరిగా జనసమూహము ఎదుట ఈ మొత్తం విషయం నుండి చేతులు కడుక్కొని జనసమూహము కోరినట్లుగా కొరడాలతో కొట్టేందుకు మరియు సిలువ వేయడానికి ఆయనను అప్ప గించెను.

ఆ సమయానికి యేసు దాదాపు 30 గంటల పాటు నిద్రపోలేదు. ఆయన రాత్రి సమయంలో ఆలయ కాపలాదారుని చేత కొట్టబడ్డాడు

మరియు ఇప్పుడు రోమా సైనికులకు ఇవ్వబడ్డాడు. అవమానకరంగా ఆయన బట్టలు విప్పబడి కొరడా స్తంభానికి బంధించబడ్డాడు. శిక్షణ పొందిన సైనికుని చేతిలో హత్యాయుధం ఉంది. జెండాలా తయారు చేయడానికి అనేక ఉక్కు చివరలతో కూడిన తోలు ఒకదానితో ఒకటి బంధించబడ్డాయి, తద్వారా ప్రతి కొరడా దెబ్బలు అతని శరీరాన్ని కప్పి ఉంచే లోతైన కోతలు మరియు రక్తస్రావంను గుణించాయి.

కొరడా లేచి పడిపోయింది మరియు ఖైదీ వికృతమైన, వణుకుతున్న మాంసాన్ని కలిగి ఉన్నాడు. కొరడాలతో కొట్టడం ముగిసినప్పుడు ఆయన ఖచ్చితంగా స్పృహలో లేడు మరియు కఠినమైన సైనికులు ఆయన "యూదుల రాజు" అని చెప్పుకోవడం గురించి వారు విన్న ఆరోపణను హాస్యాస్పదంగా చిత్రీకరించాలని నిర్ణయించుకున్నారు, ఆయన తలకు ముళ్ల కిరీటాన్ని తయారు చేసి, ఆయన చేతిలో రాజదండము పెట్టి, ఆయనకి నమస్కరిస్తూ "యూదుల రాజా" ఆయన ముఖానికి నమస్కారము అని కేకలు వేసారు. వారు ముఖము మీద కొట్టి, ఉమ్మివేసి, ఆయన చేతిలో నుండి రెల్లును తీసికొని ఆయన తలమీద కొట్టారు.

యేసు శరీరంపై ఉన్న వందలాది గాయాలు మరియు వాపు, రక్తస్రావం వేదనతో కొట్టి మిట్టాడుతున్నాయి. ఆయన పుర్రెలోని పలుచని మాంసానికి ముళ్లు గుచ్చుకుని ఎముకలకు తగిలి రక్తం ధారాళంగా ప్రవహించింది. రక్తం మరియు శరీర ద్రవాలను కోల్పోవడం ఆయన బలాన్ని మరింత దోచుకుంది; ఆయనను బంధించినప్పటి నుండి చాలా గంటలు నిద్ర, ఆహారం, మరియు నీరులేకపోవడం వలన అప్పటికే క్షీణతకు దగ్గరగా ఉంది. సిలువ ఆయన భుజాలపై వేయబడిన సమయానికి, నేరస్థులను సిలువ వేసే యెరూషలేము గోడల వెలుపల ఉన్న కొండపైకి ఆయన భౌతికంగా బరువును మోయలేడని రోమా శతాధిపతికి కూడా స్పష్టమైంది.

# గొల్గోతాకు
# (To Golgotha)

వారు వెళ్లుచుండగా కురేనీయుడైన సీమోనను ఒకడు కనబడగా ఆయన సిలువ మోయుటకు అతనిని బలవంతము చేసిరి. వారు కపాల స్థలమను అర్థమిచ్చు గొల్గొతా అనబడిన చోటికి వచ్చి... చేదు కలిపిన ద్రాక్షారసమును ఆయనకు త్రాగనిచ్చిరి గాని ఆయన దానిని రుచి చూచి త్రాగనొల్లక పోయెను. వారు ఆయనను సిలువ వేసిన పిమ్మట చీట్లువేసి ఆయన వస్త్రములను పంచుకొనిరి. అంతట వారక్కడ కూర్చుండి ఆయనకు కావలియుండిరి. (మత్తయి 27:32-36).

యేసు - "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను" (లూకా 23:34)

ఇతడు యూదుల రాజైన యేసు అని ఆయన మీద మోపబడిన నేరము వ్రాసి ఆయన తలకు పైగా ఉంచిరి. మరియు కుడివైపున ఒకడును ఎడమ వైపున ఒకడును ఇద్దరు బందిపోటు దొంగలు ఆయనతో కూడా సిలువ వేయబడిరి. ఆ మార్గమున వెళ్లుచుండిన వారు తలలూచుచు - దేవాలయ మును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవే రక్షించుకొనుము. నీవు దేవుని కుమారుడవైతే సిలువ మీద నుండి దిగుమని చెప్పుచూ ఆయనను దూషించిరి. అలాగే శాస్త్రులును, పెద్దలును ప్రధాన యాజకులును కూడా ఆయనను అపహాసించుచు, వీడు ఇతరులను రక్షించెను, తన్ను తానే రక్షించు కొనలేదు; ఇశ్రాయేలు రాజుగదా యిప్పుడు సిలువ మీద నుండి దిగిన యెడల వాని నమ్ముదుము. వాడు దేవునియందు విశ్వాసముంచెను, నేను దేవుని కుమారుడనని చెప్పెను గనుక ఆయనకిష్టుడైతే ఆయన ఇప్పుడు వానిని తప్పించునని చెప్పిరి" (మత్తయి 27:37-43).

## విశ్వసించిన దొంగ
## (The Believing Thief)

వ్రేలాడవేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచు – నీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మును కూడా రక్షించుమని చెప్పెను. అయితే రెండవ వాడు వానిని గద్దించి – నీవు అదే శిక్షావిధిలోఉన్నావు కదా దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే; మనము చేసిన వాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి... ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందుకాయన వానితో, నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను" (లూకా 23: 39–43).

## మరియకు చివరి మాటలు
## (Final words to Mary)

ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు యేసు సిలువ యొద్ద నిలుచుండిరి. యేసు తన తల్లియు తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి అమ్మా, యిదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను; తరువాత శిష్యుని చూచి – యిదిగో నీ తల్లి అని చెప్పెను. ఆ గడియనుండి ఆ శిష్యుడు ఆమెను తన యింట చేర్చుకొనెను" (యోహాను 19:25–27).

# నా దేవా నా దేవా
## (My God, My God)

మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమం దంతట చీకటి కమ్మెను. ఇంచుమించు మూడు గంటలప్పుడు యేసు – ఏలీ, ఏలీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేకలు వేసెను. ఆ మాటకు నా దేవా, నా దేవా నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థము. అక్కడ నిలిచియున్న వారిలో కొందరు ఆ మాట విని ఇతడు ఏలీయాను పిలుచు చున్నాడనిరి. వెంటనే వారిలో ఒకడు పరుగెత్తికొని పోయి, స్పంజీ తీసికొని చిరకలో ముంచి, రెల్లున తగిలించి ఆయనకు త్రాగనిచ్చెను. తక్కినవారు – ఊరకుండుడి ఏలీయా అతని రక్షించవచ్చునేమో చూతమనిరి" (మత్తయి 27:45–49).

"అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేక వేసి – తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను (లూకా 23:46; కీర్తనలు 31:5)

"అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చిని గెను; భూమి వణకెను; బండలు బద్దలాయెను; సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధు లలో నుండి బయటికివచ్చి ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి. శతాధిపతియు అతనితో కూడా యేసు నకు కావలియున్న వారును, భూకంపమును జరిగిన కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడి – నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి" (మత్తయి 27:51–54). "ఆ దినము సిద్ధపరచు దినము; మరుసటి విశ్రాంతి దినము మహాదినము గనుక ఆ దేహములు విశ్రాంతి దినమున సిలువ మీద ఉండకుండునట్లు, వారి కాళ్లు విరుగగొట్టించి

వారిని తీసివేయించుమని యూదులు పిలాతును అడిగిరి. కాబట్టి సైనికులు వచ్చి ఆయనతో కూడా సిలువవేయబడిన మొదటి వాని కాళ్లను రెండవవాని కాళ్లను విరుగగొట్టిరి. వారు యేసునొద్దకు వచ్చి, అంతకు ముందే ఆయన మృతి పొందియుండుట చూచి ఆయన కాళ్లు విరుగ గొట్టలేదు గాని, సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును, నీళ్లును కారెను. ఇది చూచినవాడు సాక్ష్యమిచ్చు చున్నాడు; అతని సాక్ష్యము సత్యమే. మీరు నమ్మునట్లు అతడు సత్యము చెప్పుచున్నాడని ఆయనెరుగును. అతని యెముకలలో ఒకటైనను విరువ బడదు అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను. మరియు తాము పొడిచిన వాని తట్టు చూతురు అని మరియొక లేఖనము చెప్పుచున్నది. అటుతరువాత, యూదుల భయము వలన రహస్యముగా యేసు శిష్యుడైన అరిమతయియ యోసేపు, తాను యేసు దేహమును తీసికొని పోవుటకు పిలాతు నొద్ద సెలవడిగెను. పిలాతు సెలవిచ్చెను. గనుక అతడు వచ్చి యేసు దేహమును తీసికొనిపోయెను. మొదట రాత్రివేళ ఆయన యొద్దకు వచ్చిన నికొదేము కూడా బోళముతో కలిపిన అగరు రమారమి నూట ఏబది సేర్లు యెత్తు తెచ్చెను. అంతట వారు యేసు దేహమును ఎత్తికొని వచ్చి, యూదులు పాతిపెట్టు మర్యాద చొప్పున ఆ సుగంధ ద్రవ్యములు దానికి పూసి నారబట్టలు చుట్టిరి. ఆయనను సిలువవేసిన స్థలములో ఒక తోట యుండెను; ఆ తోటలో ఎవడును ఎప్పుడును ఉంచబడని క్రొత్త సమాధి యొకటి యుండెను. ఆ సమాధి సమీపములో ఉండెను గనుక ఆ దినము యూదులు సిద్ధపరచు దినమైనందున వారు అందులో యేసును పెట్టిరి" (యోహాను 19:31-42)

## సిలువ మరణాన్ని తిరిగి చూస్తూ
## (Looking back at the Crucifixion)

కాలక్రమేణా దాదాపు రెండు వేల సంవత్సరాల శిఖరము నుండి తొలగించబడి, మన జీవితమంతా సిలువ యొక్క మహిమలో చదువు కున్నందున, పిలాతు సిలువ శిక్షను ప్రకటించిన గంట నుండి ఏమి జరిగిందో మన మనస్సులలో పునర్నిర్మించడం కష్టం. యోసేపు రాతి–కత్తిరించిన సమాధి ముందు రాతిని తొలగించడం యేసు కథ ముగింపుకు గుర్తుగా ఉంది.

కాని గొల్గొతాకు ఊరేగింపు యొక్క దయనీయ దృశ్యంలో అద్భుత మైనది ఏమీ లేదు. యేసు చాలా గొంటలు తన పాదాలపై ఉన్నాడు, బహుశా ఆహారం మరియు నీరు లేకుండా ఆయన యూదులచే కొట్ట బడ్డాడు మరియు రోమీయులచే కొరడాలతో కొట్టబడ్డాడు. కొరడాతో కొట్టడం, (సాధ్యమైనంత గొప్ప శారీరకవేదనను కలిగించడానికి తయారు చేయబడింది) ఇంకా మరణంతో ఆగిపోయింది, దాని పని చేసింది. ఆయన ముఖము మరియు శరీరం గాయాలతో వాపుతో గుర్తించడానికి వీలులేకుండా ఉంది మరియు కొరడాతో కొట్టడం ముగిసేలోపు ఆయన స్పృహ కోల్పోయేలాచేసింది. ఆయన శరీరమంతా ఒక వేదనగా మారింది. రక్తం ఆయన శరీరంపై ఉన్న గాయాల నుండి, అలాగే ఆయన తలపై ముళ్ళు గ్రుచ్చిన ప్రదేశాల నుండి స్వేచ్ఛగా బయటకి పారింది. మరియు ఎండిపోయిన రక్తం ఈగలు మరియు ఇతర కీటకాలను ఆకర్షించింది. గొల్గొతా వద్ద యేసు యొక్క చేతులు సిలువపై చాపబడి మరియు రోమీ యుల మేకులు ఆయన మాంసం గుండా నడపబడి, సిలువకు కట్టి వేసారు. ఆ తరువాత సిలువను పైకి ఎత్తడం సంప్రదాయ విధానం. నిటారుగా శిక్షించబడిన వ్యక్తిని లాగడం మరియు పైకి లేపడం, ఆయన శరీరం యొక్క బరువు మొత్తం ఆయన చేతుల క్రింద ఉన్న రెండు

మేకుల మీద పడేలాగా చేస్తారు. ఆయన కుడి పాదం ఎడమ పాదం మీద ఉంచబడి, ఒక మేకు రెండు పాదాల గుండా నడుపబడింది.

చలనచిత్రాలలో చూపించే సిలువ దృశ్యంలో వ్యక్తిని నిశ్చలంగా మరియు దాదాపు శాంతియుతంగా సిలువపై ఉంచబడి, చేతులు చాపబడి నట్లుగా చూపిస్తాయి.

కాని కొంచెం ఆలోచిస్తే ఆ దృశ్యాన్ని తిరిగి వ్రాయొచ్చు. శరీరం యొక్క బరువు మొత్తం రెండు మేకులతో వ్రేలాడుతూ, చేతులపై భరించ లేనంత నొప్పి కలిగించి, చేయి మరియు ఛాతి కండరాలన్నింటిలో విప రీతమైన తిమ్మిరిని కలిగిస్తుంది. ఊపిరితిత్తులు గాలి బయటకు పంప లేనంతగా ఆ కండరాలు పక్షవాతానికి గురవుతాయి. ఊపిరి పీల్చు కోవడం మానేయడం ఎవరూ చేయరు కాబట్టి, శరీరం అసంకల్పితంగానే పీల్చే మరియు శ్వాస (నిశ్వాసల) యొక్క జీవనాధార లయను కొన సాగించడానికి అవసరమైనదంతా చేస్తుంది; కాబట్టి సిలువపై ఉన్న ఖైదీ తన పాదాలలోని మేకును నెట్టడం, ఆయన శరీరాన్ని ఎత్తడం మరియు విశ్రాంతి తీసుకోవడం చేస్తాడు.

ఆయన తన శరీరంలోని పై భాగంలోని ప్రతి కండరం ద్వారా మళ్ళీ విపరీతమైన నొప్పిని అనుభవిస్తూ చిన్నగా ఊపిరి పీల్చుకుంటాడు. కాని చిరిగిన మాంసాన్ని అతని మొత్తం బరువుతో ఇనుప మేకుల మీద నెట్టబడటంతో అతని పాదాలలో వేదన త్వరగా భరించలేనిదిగా మారు తుంది మరియు అతను మళ్ళీ మేకులతో వ్రేలాడదీసే వరకు క్రిందికి కుంగిపోతాడు.

యేసు సిలువపై ఉన్న గంటలలో, తీవ్రంగా కొట్టబడిన శరీర నొప్పు లతో పాటు, గాయాలకు బాధ కలిగించే కీటకాలతో పాటు, కండరాల

తిమ్మిరి నుండి వచ్చే నొప్పితో పాటు, ఆయన పాదాలలో లేదా ఆయన చేతులలోఉన్న మేకుపై ఆయన శరీరం యొక్క బరువుతో ప్రతి నిమిషం పోరాటం చేసారు. ఆయన ఒక బాధ నుండి మరొక దానికి మాత్రమే మార్చుకోగలిగాడు కాని దాని నుండి ఉపశమనం పొందలేదు.

వందల సంవత్సరాల క్రితం దావీదు ద్వారా దేవుడు ప్రవచించి నట్లుగానే సైనికులు యేసు వస్త్రాల కోసం జూదం ఆడారు. అప్పుడు వారికి అప్పగించిన విధిని నెరవేర్చడానికి, వారు గొల్గొతా చుట్టూ స్థాన ములు స్వీకరించి శిక్షింపబడిన వాని మరణం పూర్తి అయ్యేంతవరకు గంటలు వేచి ఉన్నారు.

యాజకులు మరియు చాలామంది గుంపు కూడి చూసారు, కాని మౌనంగా లేదా పశ్చాత్తాపంతో కాదు వారి వెక్కిరింపులు గాలిని నింపాయి. యేసు తనకు తాను కలిగి ఉన్నానని చెప్పుకున్న కొంత శక్తిని తన కోసంఉపయోగించమని సవాలు చేసారు. ఆయన నిజంగా దేవుని కుమారుడైతే, ఆ గుంపు కళ్లముందు అద్భుతంగా సిలువ నుండి దిగివచ్చే సమయం ఇది. నిశ్చయంగా అప్పుడు వారు ఆయనను విశ్వసించి ఉంటారు.

ఇద్దరు దొంగలు కూడా వెక్కిరించారు, కాని వారిలో ఒకరి మాటలు మారడం ప్రారంభించాయి. యేసు గురించి తెలుసుకోవడానికి అతనికి ఎలాంటి అవకాశం లభించిందో మనకి తెలియదు, కాని ఆయన మాట లాడిన మాటలు, పరిస్థితులు, అద్భుతమైన అవగాహనను చూపాయి.

అమరికను పరిగణించండి, యేసు బంధించబడటంతో అపోస్తలులు ఆయన పనిని, దైవత్వానికి సంబంధించిన ఆయన రుజువులు మరియు ఆయన రాబోయే రాజ్యం గురించి దృష్టిని కోల్పోయినట్లు అనిపించింది. వారు ఆయనతో ఉన్నారు మరియు వారు ఆయనను బాగా తెలుసుకొని

ఉండాలి, అయినప్పటికీ ఆయన మరణం అంతా మ్రింగివేసింది. వారి స్వంత పిరికితనం మరియు భయం మరియు విశ్వాసం లేకపోవడం వలన యోహాను తప్ప మిగిలిన వారంతా హింసింపబడిన ప్రదేశం నుండి పారిపోయారు.

అలాంటి సమయంలో మరియు ఊహించని మూలం నుండి విశ్వాసం యొక్క ప్రకాశవంతమైన కాంతి దృశ్యాన్ని వెలిగిస్తుంది. సిలువపై మరణశిక్షను తానే తెచ్చుకున్న వ్యక్తి, కొట్టబడిన రక్తంతో తడిసి, మర ణిస్తున్న యేసు రూపాన్ని చూసి "ప్రభూ..." ఇటువంటి విరుద్ధమైన పరిస్థితుల నేపథ్యంలో, దొంగ యేసుతో తాను "ప్రభువు" అని సంబోధిం చిన దైవాన్ని ఎలా గుర్తించగలిగాడు? అతను యేసు గురించి ఎలాంటి జ్ఞానాన్ని పొందాడు? యేసు, ప్రభువు అని అతనికి పూర్తిగా నమ్మకం కలిగించిన అనుభవం అతని స్వంత జీవితంలో ఏమి ఉంది?

"నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకం చేసికొను మనెను" మరి ఇక్కడ సిలువపై కూడా, మరణము క్రీస్తు రాబోవు రాజ్యము యొక్క వాస్తవికతకు ఎటువంటి ముప్పును కలిగించదని అతడు ఎలా అర్థం చేసుకున్నాడు? అటువంటి విశ్వాసము మరియు స్వచ్ఛమైన అవ గాహన ఎక్కడ నుండి వచ్చింది? అతని ప్రకటనలు, అతను మరియు యేసు సహిస్తున్న మరణం లేఖనాల్లో కనిపించే అత్యంత ఆశ్చర్యకర మైనవి.

అటువంటి విశ్వాసానికి ప్రతిస్పందనగా, ఇది ఆశ్చర్యం కలిగించదు. యేసు "నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను".

మధ్యాహ్నం నుండి మూడుగంటల వరకు, భూమి (మరియు ఇతర ప్రదేశాలలో చారిత్రక రికార్డుల ప్రకారం, ప్రపంచం మొత్తం) చీకటితో కప్పబడిఉంది. ఆ సమయంలో యేసు ఇలా ప్రార్థించారు “తండ్రీ వీరిని క్షమించుము, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు” ఆయన తన తల్లితో మరియు యోహానుతో కూడా మాట్లాడారు, ఆమెను తన సంరక్షణకు అప్పగించారు. యేసు తన బాధల ముగింపులో “నా దేవా నా దేవా నీవు నన్నేల విడనాడితివి? 22వ కీర్తన సిలువ వేయడం యొక్క భవిష్య వర్ణనల కీర్తన, ఆ దయనీయమైన వేదనతో ప్రారంభమైంది. ఆయన అర్థంఏమిటి? ఆయనను విడిచిపెట్టినట్లు ఎలా భావించాడు? విచారణలో మరియు సిలువవేయడంలో జరిగినదంతా దేవుని ముందస్తు జ్ఞానాన్ని బట్టి జరిగింది. జగత్తు పునాది వేయబడక ముందే రూపొందించబడిన విమోచన ప్రణాళికలో అవన్నీ అవసరమైన భాగం (ప్రకటన 13:4-8). కాబట్టి ఆయన ఎలా విడిచిపెట్టబడ్డాడు.

బహుశా ఈ ఆలోచనలు ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సహాయ పడతాయి. దేవుని బిడ్డ దేవుని కుటుంబములో జన్మించినప్పుడు, అతని శరీరం పరిశుద్ధాత్మకు నివాసస్థలం అవుతుంది.(1కొరింథీ 6:19). మన ప్రవర్తన ఆత్మను దుఃఖపరచగలదని (ఎఫెసి 4:30), ఆర్పగలదని (1థెస్స. 5:19), మరియు ఆత్మ మనలను విడిచిపెట్టేంతగా పాపం చేయడం మనకు సాధ్యమే అని హెచ్చరించబడ్డాము. (హెబ్రీ10:25-29; 6:4-8; 2కొరింథీ 13:5)

యేసుక్రీస్తు తన సహోదరులవలె అన్ని విషయములలో చేయబడ్డాడు. ఆయన జీవితాంతం మనలాగే శోధనలు ఎదుర్కొన్నాడు, అయినప్పటికీ ఆయన పాపం చేయలేదు. దేవుని కుటుంబములో మొదటి సంతానంగా, ఆయనకి కొలమానం లేకుండా ఆత్మ ఇవ్వబడింది. ఆయన అద్భుతాలు

దేవుని అధికారం ద్వారా, ఆత్మద్వారా జరిగాయి. ఆయన నీతిలో నిజానికి దేవత్వంలో అతని సహవాసం నిజమైనది మరియు సంపూర్ణమైనది.

కాని యేసు మరణంలో, ఆయన పాపముగా చేయబడ్డాడు. బదిలీ సమయం వచ్చింది. మన పాపాలు ఆయనవిగా మారాయి మరియు మనుష్యకుమారునిపై పాపం కుమ్మరించటం ద్వారా పరిశుద్ధాత్మ అతని నుండి నడపబడింది. తన ఆత్మ యొక్క నిర్జనమైన ఒంటరితనం నుండి యేసు "దేవా దేవా నన్నేల విడనాడితివి". ఈ చేదు క్షణంలో, మనము వాక్యమును చూస్తాము, ఆయన స్వంత హక్కులు మరియు దైవత్వము యొక్క శక్తులు ఖాళీ చేయబడి, అంతర్లీనంగా దేవుని ఆత్మచే విడిచిపెట్ట బడింది. మనుష్యుల పాపాల కోసం మనుష్యకుమారునిగా ఆయన ఒంట రిగా చనిపోవడం మనము చూస్తాము.

(యోహాను 19:28) "నేను దప్పిగొనుచున్నాను అనే ఆఖరి విన్నపము తరువాత, యేసు దేవుడు తనకు అధికారం ఇచ్చిన దానిని చేసాడు. ఆయన జీవితంపై తన శక్తిని ఉపయోగించాడు. మరణానికి లొంగి పోవడానికి సిద్ధమవుతూ, "తండ్రీ నీ చేతుల్లోకి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాను" అని అరచి, ఆపై ఆయన విమోచన పనికి ముగింపు పలికాడు; "ఇది సమాప్తమైనది" ఆయన తలవంచాడు మరియు ఆయన ఆత్మ తన శరీరాన్ని విడిచిపెట్టాలని కోరుకున్నాడు.

# 8. భౌతిక మరణం సరిపోతుందా?

## (Was Physical Death Enough) ?

ఇది చాలా సరళంగా చెప్పబడింది, ఈ త్యాగం, ఈ యుగాల సాఫల్యం; క్రీస్తు మనకొరకు మరణించాడు. అయినప్పటికీ, మనము మొత్తం చిత్రాన్ని ఎంత తక్కువగా అర్థం చేసుకున్నాము?

ఆ రోజు ముందు పరిస్థితి ఏమిటి? దేవుడు శాశ్వతమైన, ఆధ్యాత్మిక పాపరహితుడు అతను ప్రేమించిన సృష్టినుండి పాపం ద్వారా వేరు చేయబడ్డాడు. మానవుడు దేవునికి వ్యతిరేకంగా చేసిన భౌతిక మరియు ఆధ్యాత్మిక అతిక్రమణలకు దోషిగా ఉన్నాడు, మరియు ఆ పాపాలను తన ఆత్మ నుండి తొలగించడానికి అతడు నిస్సహాయంగా ఉన్నాడు.

దేవుని చేతులు కూడా బంధించబడినట్లు కనిపించాయి. పాపం యొక్క అన్యాయాన్ని శిక్షించకుండా ఉండడానికి ఆయన అనుమతించాలంటే, ఆయన స్వభావమే మారడం తప్పనిసరి. కాని దేవుని స్వభావం అంతర్లీనంగా ఉంది మరియు మార్చబడనిది. ఆయన ప్రేమ క్షమాపణను విస్తరించాలని కోరుకుంది; ఆయన న్యాయానికి మనిషి ఆయనకి వ్యతి రేకంగా చేసిన ఉల్లంఘనలకు చెల్లింపు అవసరం.

కాని మనిషి తన ఆత్మ విలువకు సరిపోయేది ఇవ్వడానికి ఏమీ లేదు కాబట్టి, అతను నిస్సహాయంగా ఉన్నాడు. క్షమాపణ ఇవ్వబడాలంటే దేవుడు మార్గాన్ని రూపొందించడం అవసరమైంది.

# దేవుని పరిష్కారం
## (God's Solution)

కాబట్టి వాక్యం కొరకు శరీరం సిద్ధం చేయబడింది. ఆయన ముప్పై మూడు సంవత్సరాలు శరీరంతో జన్మించి నివసించాడు. అప్పుడు ఆ శరీరం సిలువ మరణం పొందింది. అన్నింటికీ ధర చెల్లించబడింది. దానిని అంగీకరించే వారికి క్షమాపణ అందుబాటులోకి వచ్చింది.

కాని మన అవగాహన కోసం, మనం ఇంకొన్ని ప్రశ్నలు అడుగుదాం. మనిషి కలుషితం చేసిన పాపం భౌతికమైనది మరియు ఆధ్యాత్మికమైనది. దాని పర్యవసానాలు శారీరక బాధ మరియు మరణాన్ని సూచిస్తాయి, కాని పాపం దేవునినుండి వేరుచేయడం ద్వారా శాశ్వతమైన, ఆధ్యాత్మిక మరణాన్ని కూడా తెచ్చింది.

దేవుని న్యాయ బద్ధతకు పాపానికి వ్యతిరేకంగా సమతుల్యం చేసే చెల్లింపుఅవసరం. వాక్యము పరలోక మహిమను విడిచిపెట్టి, భౌతిక శరీరంలో ముప్పైమూడు సంవత్సరాలు జీవించారు. అప్పుడు ఆయన ఆ శరీరం యొక్క మరణాన్ని అనుభవించాడు.

కాని వాక్యం శాశ్వతంగా ఉంటుంది. ఆయనకు ఆది లేదు అంతం లేదు. కాబట్టి, నిజాయితీగా, ఆయన శాశ్వతమైన ఉనికితో పోలిస్తే, సిద్ధపరచబడిన శరీరంలో ముప్పైమూడు సంవత్సరాలు ఏమిటి? మరియు సిలువ వేయడం ఎంత బాధాకరమైనదో, ఇది అన్నిటికంటే శరీరం యొక్క పరిమితుల నుండి విడుదలకు ద్వారం కాబట్టి త్యాగం ఇదే అయితే, భౌతిక శరీరంలో నిత్యత్వం యొక్క ఒక్క క్షణం గడిపి, ఆపై ఆ గజిబిజిగా ఉన్న శరీరాన్ని చిందించడం, త్యాగం కేవలం చిహ్నంగా కాదా?

ఇంకా పాపం చాలా గొప్పది, అది మనిషిని తన దేవుని నుండి శాశ్వతంగా వేరు చేస్తుంది. ఆధ్యాత్మిక జీవితానికి బదులుగా భౌతికమైన, అరువు తెర్చుకున్న మరణం ద్వారా, ఒక త్యాగం ద్వారా అంత పరిణా మంలో ఉన్న దాన్ని తొలగించడం సాధ్యమేనా?

ఇప్పుడు కూడా క్షమాపణ అనే పతాకం క్రింద జీవిస్తూ, దేవుడు తన బిడ్డలను అడుగుతాడు. "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని... ఇట్టి సేవ మీకు యుక్తమైనది (రోమా 12:1).

దేవుడు ఈనాడు, మన ఆధ్యాత్మిక మరియు భౌతిక స్వభావాలను ఆయనకు అప్పగించడం కంటే తక్కువ కాకుండా మననుండి అంగీ కరించినట్లు యితే పాపానికి చెల్లింపుగా, భౌతిక త్యాగం ఎలా ఆమోద యోగ్యమైనది. కొందరు ఇలా తర్కించవచ్చు, "అయితే అది ఆమోద యోగ్యమైనది ఎందుకంటే యేసు మానవుని కొరకు మరణిస్తున్న దైవం" అయితే దైవం చనిపోయిందా? దైవం చనిపోతుందా? అసాధ్యం! కనుక మరణించినది క్రీస్తు ఆత్మ కాకపోతే, ఆ త్యాగం సిద్ధమైన భౌతిక శరీరం మాత్రమే అయితే, ఆ త్యాగం ఎవరికైనా ఎంత ఖర్చు అవుతుంది?

మెరుగైన శరీరం అభివృద్ధి చెందుతున్నప్పుడు మధ్యంతర నివాసంగా ఇచ్చిన పట్టుకాయను సీతాకోకచిలుక పారద్రోలినప్పుడు ఆ వికారమైన, తాత్కాలికమైన దానిని తొలగించడం త్యాగంగా పరిగణించబడుతుందా?

అదేవిధంగా, క్రీస్తు మనకోసం చేసిన త్యాగం భౌతిక శరీరాన్ని తొలగించడం మాత్రమే అయితే, మన రక్షణకి ఎవరికైనా ఏమి ఖర్చు వుతుంది?

భౌతిక రాజ్యంలో మాత్రమే సమర్పించబడిన ఏదైనా అర్పణ ఆధ్యాత్మిక పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఉపయోగపడుతుందా? ఆధ్యాత్మికతకు భౌతికం ఇవ్వవచ్చా? ఇది సాధ్యం అనిపించడం లేదు, ఎందుకంటే తాత్కాలిక భౌతిక విషయాలను ఆధ్యాత్మికం యొక్క శాశ్వతమైన స్వభావంతో పోల్చలేము.

## మరణం, బంధించే అంశం
## (Death, the Binding factor)

క్రీస్తు మనకొరకు చనిపోయాడని మనము చెప్తాము ఆయన అలాగే చేసెను. జ్వరము మన భౌతిక శరీరాలలో ఏదోతప్పును సూచిస్తున్నట్లుగా, క్రీస్తు మరణం ఆయనలో జరుగుతున్న లోతైన విషయం యొక్క ఫలితం అది ఏమిటి?

1. పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23)
2. (1పేతురు 2:24) చెబుతుంది, ఆయన తానే తన శరీరమందు మన పాపములను ప్రానుమీద మోసికొనెను.
3. (2కొరింథీ 5:21) వివరిస్తుంది, మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.

... యెహోవా మనయందరి దోషమును అతని మీద మోపెను.

ఈ వచనాలు బైబిల్ విద్యార్థులకు సుపరిచితమే, అయితే వాటి అర్థం ఏమిటి? మన పాపాలు క్రీస్తుకు ఎలాబదిలీ చేయబడ్డాయి? ఎలా ఆయన మన కోసం పాపంగా చేయబడ్డారు? మనము ఎలా ఆయనలో

నీతి అవుతాము? క్రీస్తు పాపి అయ్యాడా? లేక పాతనిబంధన కాలపు ప్రతీకాత్మకమైన జంతు బలుల మాదిరిగానే ఆయన మనకోసం బలి అర్పించబడ్డాడని వాక్యం చెబుతుందా?

క్రీస్తు పాపి అని లేఖనాలు చెప్పలేదు. “పాపి” అనే పదం సూచించి నట్లు ఆయన ఎప్పుడు పాపం చేయలేదు. అవును ఆయన బలి అర్పించిన శరీరం కంటే ఎక్కువ. క్రీస్తుకు మనిషికి మధ్య జరిగిన మార్పిడిలో సమతుల్యత ఏర్పడింది. మనం ఆయనలో మారేనీతి నిజమైనది. ఆయన పాపముగా చేయబడడం, ఆయనపై మోపబడిన అన్యాయం కూడా అంతే నిజం. ఇది ఎందుకు జరిగింది? ఎందుకంటే దేవుని స్వభావమే అలాంటిది, ఆయన సన్నిధిలో నీతి మాత్రమే జీవించగలదు, పాపానికి మరణశిక్ష ఉంటుంది. పాపంతో తడిసిన మానవుడు ఆయన ముందుకు వెళ్లలేడు. అలాంటప్పుడు మనం ఆయన పిల్లలుగా ఎలా ఉండగలం? క్రీస్తుయొక్క నీతి ద్వారా, మనకు ఆయన ఇచ్చినది, మరియు అది మనకు రక్తం యొక్క శుద్ధి వస్త్రంగా మారుతుంది. కాబట్టి పాపం లేని కుమారులు మరియు కుమార్తెలుగా మనము ఆయన సన్నిధిలో ప్రవేశి స్తాము, ఎందుకంటే మనము ఆయనలో నీతిగా మారాము అదే వివ రణలో, క్రీస్తు పాపం చేయని దేవుని కుమారుడిగా బలి ఇవ్వబడి ఉంటే అది న్యాయానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ఉల్లంఘిం చేది. ఆయన ఎలా చనిపోయాడు? న్యాయం ఎలా సంతృప్తి చెందింది? “మన అందరి దోషము ఆయనపై వేయబడెను” ఆయన మరణించిన అధర్మం, దేవుని లెక్కింపులో మనం నిజంగా రక్షింపబడిన నీతి క్రీస్తుది. ఆయన కేవలం మన పాపాలను ఊహించాడు మరియు అవి అతనివిగా మారాయి.

## చెల్లింపు ఎలా జరిగింది?
## (How was payment made?)


అయితే మానవులలోని పాపం మనం దేవుని సన్నిధిలోకి అనుమతించ బడకుండా అడ్డుకుంటే, అది క్రీస్తుపై ఎలాంటి ప్రభావంచూపింది? ఈ రోజు ఆయన దేవుని సన్నిధిలో ఉన్నాడు; అయినప్పటికీ కల్వరిలో ఆయన మన పాపాలను తీసుకున్నాడు. కనిపించే ఈ వైరుధ్యం ఎలా సాధ్యం?

మనకు తెలిసిన ఒక సాధారణ ఉదాహరణ, ఏమి జరిగిందో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఆమ్లహరిణి ద్రావణంలో కొన్ని చుక్కల ఆమ్లము కలిసినప్పుడు, ఫలితం ఏమిటి? ఆమ్లము శోషించబడుతుంది, తద్వారా అది అదృశ్యమవుతుంది. కానీ తటస్థీకరణ ప్రక్రియ కూడా ఆమ్లహరిణి యొక్క కొంతబలాన్ని ఉపయోగిస్తుంది మరియు ఇది ప్రారంభంలో ఉన్న అదే ద్రావణంగా మళ్ళీ ఎప్పటికీ ఉండదు.

ఈ దృష్టాంతాన్ని దృష్టిలో ఉంచుకుని, క్రీస్తు తన నీతిని మనకు ఎలా ఇచ్చాడు అనే ప్రశ్నను పరిశీలిద్దాం. ప్రారంభంలో ఆయన దేవత్వములో సమానంగా ఉన్నాడు. మానవత్వంలో పాలుపంచుకోవడానికి తనను తాను ఖాళీ చేసుకోవడం అవసరం.

మనము దీనిని ఈ పట్టిక ద్వారా చూడగలము.

## పాపం నీతిని మింగేసింది
## (Sin swallowed up in Righteousness)




## రహస్యం వివరించబడింది
## (The Mystery Explained)

(1తిమోతి 3:16) దైవభక్తి యొక్క గొప్ప రహస్యం గురించి మాట్లాడుతుంది. "ఆయన శరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను... ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పు నొందెను. ఆయన ఆత్మ విషయములో నీతిపరుడవ్వడం అంటే అర్థం ఏమిటి? సిలువపై మనుష్యుని సహోదరుడు మానవుని పాపాల కొరకు చనిపోవడాన్ని మనం చూస్తాము. ఇంకా ఆధ్యాత్మిక ప్రాయశ్చిత్తం యొక్క ధర భౌతికంగా చెల్లించబడలేదు. ఇది ఆధ్యాత్మికం

నుండి తీసుకోవలసి వచ్చింది. ఆయన తన భౌతిక సహోదరులతో ఏక త్వంలో పాలుపంచు కోవడానికి వీలుగా వాక్యం యొక్క స్వాభావికంగా ఉన్న హక్కులు, అధికారాలు ప్రక్కన పెట్టబడ్డాయి. కాని ఇప్పుడు దేవత్వ ములో సమాన భాగస్వామిగా ఆయన నిల్వాలు అవసరం. మనిషి పాపాలు క్రీస్తు మరణంలో ఆయనపై తీసుకోబడ్డాయి, అవి గతంలో మనిషి యొక్క ఆత్మకు వ్యతిరేకంగా లెక్కించ బడినట్లే ఆయన ఆత్మకు వ్యతిరేకంగా లెక్కించబడ్డాయి.

క్రీస్తు యొక్క నీతి అన్ని పాపాలను గ్రహించడానికి సరిపోతుంది మరియు ఇంకా దేవుని ముందు పవిత్రంగా పరిగణించబడుతుంది.

“వారి రక్షణ కర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును” (హెబ్రీ 2:10).

కాని మనకోసం పాపంగా మార్చబడడం లేదా మన పాపాలను గ్రహిం చడం ద్వారా మనం క్రీస్తు రక్తం యొక్క పరిపూర్ణతలో దేవుని ముందు నిలబడగలము.

ఇది, అప్పుడు త్యాగం ఈ విధంగా మనకు రక్షణ సాధించబడింది, మన నుండి పాపము తొలగించడం ద్వారా అది ఆయన మరణంలో క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త రక్తంలో కలిసిపోతుంది. ఈ సమయం నుండి పని పూర్తయ్యింది మరియు వెనక్కి తగ్గేది లేదు. రక్షణ మరియు దేవునికి దాని ఖర్చుపై ముద్ర స్థిరపడింది.

# 9. మరణం తర్వాత

## (After Death)

యేసు చెప్పెను "మనుష్యకుమారుడు పాపిష్ఠులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవ దినమందు లేవవలసి యున్నది" (లూకా 24:7).

చాలామంది మనుష్యులు క్రొత్త మత వ్యవస్థలను రూపొందించారు మరియు వాటిని విశ్వసించే శిష్యులు ఉన్నారు. ఆ మనుష్యులలో కొందరు వారు బోధించిన దాని కోసం అమరవీరులుగా కూడా చనిపోయారు. అయితే వారికి మన యేసు క్రీస్తుకు ఉన్న ముఖ్యమైన వ్యత్యాసం ఏమి టంటే, వారు పునరుత్థానం కోసం ఈరోజు వరకు సమాధిలో ఉన్నారు. కాని యేసు "పునరుత్థానమును జీవమును నేనే" (యోహాను 11:25), తాను చేస్తానని చెప్పినట్లుగా మూడవ దినాన సమాధి నుండి బయటకు రావడం ద్వారా తన ప్రకటనను నిరూపించాడు.

పునరుత్థానం అనేది చరిత్ర యొక్క వాస్తవం. ఇది ఏ అవిశ్వాసి లేదా సంశయవాదులు ఖండించలేకపోయారు. ఈ అధ్యయనంలో మన పరిశీలన ఒక సంఘటనగా పునరుత్థానం కాదు, కాని యేసుక్రీస్తు ఉనికిలో ఉన్నాడు మరియు మరణంపై ఆయన విజయం తర్వాత ఉనికిలో ఉన్నాడు.

## పునరుత్థానంలో క్రీస్తు స్వభావం

## (The Nature of Christ in the Resurrection)

నిత్యత్వం నుండి, ఆయన మనుష్య కుమారునిగా మారే వరకు, వాక్యం పూర్తిగా దేవుని స్వభావాన్ని మాత్రమే కలిగి ఉందని మనకు తెలుసు. దేవుడు ఆత్మ... (యోహాను 4:24). కాబట్టి వాక్యము ఆత్మ,

అయితే తన్ను తాను ఖాళీ చేసుకున్నప్పుడు మానవుడు రక్తమాంసము గలవాడైనందున ఆయన కూడా రక్తమాంసములో పాలివాడాయెను (హెబ్రీ 2:14). ఆయన మనిషిగా చనిపోయాడు. ఆయన సమాధి నుండి ఎలా బయటకు వచ్చాడు? వాక్యంగా, ఆత్మగా మాత్రమేనా? లేక పున రుత్థానమైన వ్యక్తిగానా? (లూకా 24:36-43) మన ప్రశ్నకు సమాధాన మిస్తుంది, "వారు ఈలాగు మాటలాడుచుండగా ఆయన వారి మధ్యను నిలిచి మీకు సమాధానమవుగాకని వారితో అనెను. అయితే వారు దిగులు పడి భయాక్రాంతులై భూతము తమకు కనబడెనని తలంచిరి. అప్పుడా యన - మీరెందుకు కలవరపడుచున్నారు? మీ హృదయ ములలో సందేహములు పుట్టనేల? నేనే ఆయనను అనుటకు నా చేతులను నా పాదములను చూడుడి, నన్ను పట్టిచూడుడి, నాకున్నట్టుగా మీరు చూచు చున్న యెముకలను మాంసమును భూతములకుండవని చెప్పి, తన చేతులను పాదములను వారికి చూపెను. అయితే వారు సంతోషము చేత ఇంకను నమ్మక ఆశ్చర్యపడుచుండగా ఆయన - ఇక్కడ మీ యొద్ద ఏమైన ఆహారము కలదా అని వారినడిగెను. వారు కాల్చిన చేప ముక్కను ఆయనకిచ్చిరి. ఆయన దానిని తీసికొని వారి యెదుట భుజించెను. కాబట్టి వాక్యం మనిషిగా జీవించారు, మనిషిగా మరణించారు మరియు మనిషిగా తిరిగి లేచారు.

(1యోహాను 3:2) మన జ్ఞానాన్ని పెంచుతుంది; "ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లు గానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందు మని యెరుగుదుము". ఈ వాక్యము నుండి మనము రెండు విషయాలు నేర్చుకుంటాము:

1. క్రీస్తు రెండవ రాకడలో, ఆయనకి మరియు మనిషికి మధ్య ఏక త్వము కొనసాగుతుంది..
2. ఆయన ఇప్పుడు ఏమైనప్పటికీ మనం అవుతాము. ఇది మన స్థితిని మరియు భవిష్యత్ ప్రపంచంలో ఆయన స్థితిని సూచిస్తుంది.

ఆయనతో సమానమైన ఈ వాగ్ధానం గురించి కూడా పరిశీలన చేయ వచ్చు.

## మృత్యువును జయించిన ప్రధముడు
## (The First Born from the Dead)

మృత్యువునుండి మన స్వంత పునరుత్థానం యొక్క నిశ్చయత క్రీస్తు పునరుత్థానంలో ముడిపడి ఉంది.

"ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రధమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు" (1కొరింథీ 15:20). ఇది (కొలస్సీ 1:18)కి సమాంతర ప్రకటన, ఇక్కడ యేసును చనిపోయిన వారి నుండి "మొదటి సంతానం అని పిలుస్తారు. దేవునికి విధేయత చూపే వారందరికీ కుమార త్వానికి మార్గాన్ని తెరచిన యేసు, దేవునికి విధేయతతో జీవించి మర ణించే వారందరికీ జీవితపు తలుపులు తెరిచాడు. నిజమే యేసు పునరుత్థా నమునకు ముందు చనిపోయి తిరిగి లేచిన వారువున్నారు కాని వారు బ్రతికింది తిరిగి మరణించడానికే. మనము ఎలా ఉండబోతున్నామో అలా నిత్యజీవానికి పునరుత్థానం చేయబడిన మొదటి వ్యక్తి క్రీస్తు.

(1కొరింథీ 15:51,52) ఇలా చెప్పబడింది,"మనమందరము నిద్రిం చము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మన మందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము.

“మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించిన యెడల, మృతులలో నుండి క్రీస్తుయేసును లేపిన వాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింప జేయును” (రోమా8:11)

“మన పౌరస్థితి పరలోకమందున్నది; అక్కడ నుండి ప్రభువైన యేసు క్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమ గల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును” (ఫిలిప్పీ 3:20,21).

కాబట్టి మన స్వంత పునరుత్థానం యొక్క వాగ్దానాలు, అలాగే మన శరీరములు మహిమగల శరీరములుగా మార్చబడడం అనేవి క్రీస్తు పునరుత్థానం యొక్క వాస్తవికతలో కట్టుబడి ఉంటాయి. ఆయన ఎలా ఉంటారో మనము కూడా అలాగే ఉంటాము. దీని అర్థం ఆయన మరణం మనిషితో తన ఏకత్వాన్ని ముగించలేదు.

## ఎవరి శక్తితో ఆయన లేచారు?
## (By Whose Power has He Raised?)

క్రీస్తు పునరుత్థానం గురించి మనం ఇంకా ఏమి నేర్చుకుంటాము? (రోమా 8:11) ఎవరి శక్తి ద్వారా పునరుత్థానం జరిగిందో మాట్లాడు తుంది. “మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ”.

(యోహాను 10:17,18) ఈ విషయం మీద మరింత వెలుగు నిస్తుంది. “నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందువలనే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణము తీసికొనడు (జీవితం మీద ఆయన శక్తికి సంబంధించిన ప్రవచనాత్మక

ప్రకటన మరియు "ఆయన తలవంచి ఆత్మను అప్పగించెను" యోహాను 19:30).

నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధి కారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు. నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను".

ఆదియందు వాక్యానికి జీవం యొక్క శక్తి ఉంది, దేవత్వములో ఒకనిగా తనలో అంతర్లీనంగా ఉంది. కుమారుడైన యేసుక్రీస్తు మాన వాళిలో పాలు పంచుకున్నందున, ఆయనకి జీవం యొక్క శక్తి ఉంది, ఎందుకంటే దేవుడు దానిని ఆయనకు ఇచ్చాడు. (యోహాను 5:26; రోమా 8:11) మరియు (యోహాను 10:17) యేసును తిరిగి బ్రతికించిన వారి గురించి వైరుధ్యం కాదు; యేసు స్వయంగా తన పునరుత్థానంపై తన శక్తిని పొందానని చెప్పాడు.

"నా తండ్రి వలన ఈ ఆజ్ఞను పొందితిని".

## పునరుత్థానం తరువాత యేసు స్థితి
## (Jesus state after the Resurrection)

(యోహాను 17:5) యేసు ప్రార్థించెను, తండ్రీ, లోకము పుట్టక మునుపు నీ యొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమపరచుము.

ఈ ప్రార్థన ఆయన అప్పగింపబడిన రాత్రి ప్రార్థించబడింది. ఆయన పరలోకానికి తిరిగి వచ్చిన తరువాత దేవత్వము ఉన్న ప్రతీదీ ఆయన తనను తాను ఖాళీ చేసుకునేముందు ఎలా ఉంటుందో యేసు చెప్పినట్లు, సమానత్వం మరియు కీర్తి పునరుద్ధరించబడతాయి.

ఆ వర్ణన నిజమే, లోకము పుట్టక మునుపు నీ యొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహిమతోనన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమ పరచుము". మహిమ అలాగే ఉంటుంది; తేడా ఏమిటంటే ఈ మహిమ పూర్వమందుఉన్నట్లుగా కాకుండా దేవుని నుండి ఆయనకు ఇవ్వబడు తుంది.

## రాజులకు రాజు
## (Made King of Kings)

యేసు రాజులకు రాజు మరియు ప్రభువులకు ప్రభువు అని పిలువ బడ్డాడు (మత్తయి 28:18) యేసు మానవుని పాపాలకు మరణశిక్షను చెల్లించాడు మరియు ఆయన పునరుత్థానంలో మరణాన్ని అధిగ మించాడు. ఆయనలో అన్ని విషయాలు ఖాళీ చేయడానికి ముందులా ఉంటాయా? ఈ వాక్యములో ఆయన ఇలా అన్నారు.

"పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది". పునరుత్థానము చేయబడిన ప్రభువుగా యేసు యొక్క అధికార పరిధికి సంబంధించి ఈ ప్రకటన స్పష్టంగా ఉంది. ఆయన పరలోక మందును భూమి మీదను రాజ్యం చేస్తాడు. కాని ఆయన ఎలా పరిపాలి స్తారు? దేవుడు ఆయనకి ఇచ్చిన అధికారం ద్వారా.

## దేవునిచే హెచ్చింపబడెను
## (Exalted by God)

ఫిలిప్పీయులకు 2వ అధ్యాయం గొప్పది. క్రీస్తు శూన్యమవడం మరియు ఆయన మనిషిరూపాన్ని ధరించడం మరియు సిలువపై మర ణానికి తనను తాను తగ్గించుకోవడం గురించి వర్ణనను అనుసరించి, మనకు 9–11 వచనాలలో చెప్పబడింది.

"అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతి వాని మోకాలును యేసు నామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను.

యేసు నామము ప్రతి నామమునకు పైనామము మరియు ప్రతి మోకాలును యేసు నామమున వంగును. మళ్ళీ, ఆయన ప్రాధాన్యత గురించి ఎటువంటి ప్రశ్న లేదు, కాని ఆయన ఈ స్థానాన్ని ఎలా ఆక్ర మించారు? ఎందుకంటే దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పైనామము ఆయనకు అనుగ్రహించెను.

## రాజ్యం ఇయ్యబడింది
## (Given a Kingdom)

అపోస్తలుల మొదటి అధ్యాయంలో ఆరోహణ దృశ్యం స్పష్టంగా వివరించబడింది. అపోస్తలులు యేసును గూర్చిన చివరి వీక్షణను 9వ వచనంలో వివరించబడింది.

"ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణ మాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయ నను కొనిపోయెను" (దానియేలు 7:13,14) పరలోకపు దృశ్యాన్ని చూచు టకు అనుమతి నిస్తుంది.

"రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్యకుమారుని పోలిన యొకడు వచ్చి, ఆయన సము ఖమునకు తేబడెను. సకల జనులును, రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహి

మయు, ఆధిపత్యమును ఆయనకీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వత మైనది. అదెన్నటికిని తొలగిపోదు. ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు.

(మత్తయి 28:18; ఫిలిప్పీ 2:9–11) మరియు (దానియేలు 7:13,14) అంగీకరిస్తున్నాయి. ఈ మూడు భాగాలు క్రీస్తు ఆయన రాజ్యంపై రాజుగాఉన్నాడని, ఆయన పరలోకానికి ఆరోహణమై క్రీస్తు రెండవ రాకడ మధ్య కాలంలో విశ్వంలో ఆయన ఆధిపత్యాన్ని సూచి స్తాయి.అత్యున్నత శక్తి మరియు అధికారం, అలాగే రాజ్యం కూడా దేవుడు యేసుకు అనుగ్రహించారని ఈ మూడు భాగాలు చూపిస్తున్నాయి.

కాబట్టి దేవుని కుమారునిగా మరియు మనుష్య సహోదరునిగా, మనిషి యొక్క రూపాన్ని తీసుకోవడంలో, దేవునిపై ఆధారపడే స్థితిలో తనను తాను ఉంచడంలో వాక్యం అంగీకరించిన పాత్ర అంతం కాలేదు. సిలువపై ఆయన మరణం ద్వారా పాపానికి ప్రాయశ్చిత్తము చెల్లించడంతో పాటు ఇప్పుడు కూడా విజయవంతమైన పునరుత్థానమైన ప్రభువుగా, ఆయన రాజ్యంపై రాజుగా, ఆయన తన శక్తిని మరియు అధికారాన్ని దేవుని నుండి పొందాడు. ఇప్పుడు కూడా తండ్రి కుమారుని సంబంధం కొనసాగుతుంది.

"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు (1తిమోతి 2:5). త్యాగం ఆయన మరణంలో ముగిసింది, కాని మన స్వంత శిక్ష ఆత్మీయం మరియు శాశ్వతమైనది (నరకంలో దేవునినుండి మనలను మనం వేరుచేయడం), కాబట్టి ఆయన త్యాగం ఆత్మీయం మరియు శాశ్వతమైనది. క్రీస్తుకు, కొనుగోలు ధర– మరణం, ఆయన మన పాపాలకు పూర్తి ప్రాయశ్చిత్తంగా దేవుని పాదాల వద్ద పూర్తి చెల్లింపును విడిచిపెట్టాడు.

# 10. మన ప్రతిస్పందన

## (Our Response)

ఒకవైపు నిరంతర తయారీని చూస్తాము, పొరలమీద పొరలు నిర్మించి, చివరకు మనిషికి దేవునితో సమాధానపడటానికి బహిరంగ మార్గాన్ని అందించింది. యేసు మరణంలో పాపానికి భౌతికశిక్ష చెల్లించబడింది; ఆధ్యాత్మిక నిబంధ్ధత చేయబడింది, ఆయనను మాన వాళితో బంధించడం మరియు ఆయన పుత్రత్వం ద్వారా దేవునితో కుమారత్వాన్ని సాధ్యం చేయడం.

ఇది మన ముందు ఉంచబడింది మరియు మన ప్రతి అవసరాన్ని తీర్చడానికి సరిపోతుంది. కాని మరోవైపు క్షమాపణ అనే దుప్పటి ప్రతి మనిషిని కప్పదు. మనం దానిని మనకు ఎలా సముచితం చేసుకోవాలి. మనము దేవునికి వ్యక్తిగతంగా ఎలా ప్రతిస్పందిస్తాము?

(యోహాను 6:45) చెబుతుంది, "తండ్రి వలన విని నేర్చుకొనిన ప్రతివాడును నా యొద్దకు వచ్చును" ప్రపంచ జనాభాలో, అందరూ నిజంగా తండ్రిసందేశం నుండి నేర్చుకొనరు (2థెస్స. 2:14) బోధిస్తుంది.

"ఆయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను" కాబట్టి తండ్రి సందేశం, సువార్త మన హృదయాలను పిలుస్తుంది (1కొరింథీ 15:3,4) లో ఇలా నిర్వచించబడింది. "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాప ముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను; లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను".

# నిబద్ధత
## (The Commitment)

కొంతమంది సందేశాన్ని విని తిరస్కరించారు. ఇతరులు వింటారు మరియు దాని పిలుపు వారి హృదయాలను చీలుస్తుంది, వారి ప్రతిస్పందన దేవుని పట్ల భావోద్వేగ ప్రేమను వెల్లడిస్తుంది. దానితో పాటు, వారి చిత్తాన్ని ఆయనకు సమర్పించాలనే కోరికతో ఉంటారు. వారు తమ జీవితాలలో గంభీరమైన స్థితికి చేరుకున్నారు మరియు అది వారికి తెలుసు. దుర దృష్టవశాత్తూ చాలామంది తమ మనసు మార్చుకోవడం మరియు దేవుని పట్ల వారికున్న క్రొత్త ప్రేమ కారణంగా వారు అనుభవించే సంతోషం, వారు తమ పాపాల క్షమాపణను అనుభవించారని మరియు దేవుని కుటుం బములో ఆత్మీయంగా జన్మించారని చెప్పడానికి నిదర్శనమని చాలామంది తప్పుగా నమ్ముతారు.

ఎటువంటి సందేహం లేదు, మలుపు, నిబద్ధత యొక్క క్షణం, రక్షణ ప్రక్రియలో కీలకమైన భాగం. మన అధ్యయనంలో సమాంతర సంఘటనను ఎప్పుడు పరిగణించాము? యేసు మానవునికి అంతిమ నిబద్ధత స్థాయికి చేరుకున్నప్పుడు, పాపముగా చేయబడడం భయంకరమైనది అయినప్పటికీ దేవుని చిత్తానికి లొంగిపోవడానికి కష్టపడింది గెత్సేమనే తోటలో కాదా?

ఆయన ఆ నిర్ణయాన్ని ఎదుర్కోవలసి వచ్చినట్లే, మరియు మనము ఎన్నుకోవడమో లేదా తిరస్కరించడమో, ఆయన దేవుని చిత్తానికి పూర్తిగా లొంగిపోయినట్లే మనలో ప్రతి ఒక్కరూ ఆ నిర్ణయాన్ని ఎదుర్కోవలసి ఉంటుంది. మనము దేవునిని తండ్రిగా ఎన్నుకోవాలో లేదా తిరస్కరించాలో, మనము మన మానవ సంకల్పాలను ఆయనకు సమర్పిం

చాలి. క్రీస్తు మన పాపాలు మోయడానికి ఎంచుకున్నట్లుగా, పాపానికి ఇకపై సేవ చేయకూడదనే కోరికతో వాటిని మన నుండి తీసుకునేలా మనం ఎన్నుకోవాలి.

కాని, క్రీస్తు తోటలో మానసిక నిబద్ధతతో ఆగిపోయాడనుకుందాం. ఆ సమయంలో తిరిగి ఆలోచించండి; ఆయన పోరాటం ముగిసింది. ఆయన తనతో శాంతితో ఉన్నాడు. దేవునిచే క్షమించబడిన బిడ్డగా ఉండాలనే కోరికతో ప్రేమతో ఆయన వైపు తిరిగిన అనేక హృదయాలను ఇది వర్ణించలేదా? అప్పుడు ఆయన ఆగిఉంటే, సిలువ ఉండదు, చిందిం చిన రక్తం ఉండదు, పాపాలకు ప్రాయశ్చిత్తం కలుగదు, మనం దేవుని పిల్లలుగా మారడం సాధ్యపడదు.

అదే పద్ధతిలో, వారి స్వంత వ్యక్తిగత నిబద్ధత వద్ద ఆగిపోయిన వారు పాపానికి చనిపోవడం మరియు క్రీస్తుతో సమాధిచేయబడడం మరియు ఆయనతో పునరుత్థానం చేయబడే ప్రక్రియ ద్వారా ఎన్నడు వెళ్లరు.

## క్రీస్తుతో మరణించడం
## (Dying with Christ)

ఆయన మరణంలో క్రీస్తును ఎలా అనుకరిస్తాము?

(రోమా 6:17,18) ఇలా చెబుతుంది, "మీరు పాపమునకు దాసులై యుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా లోబడినవారై, పాపమునుండి విమోచింప బడి నీతికి దాసులైతిరి".

అందువలన, మనము దేవుని సందేశాన్ని వింటాము, అది క్రీస్తు మరణం, సమాధి మరియు పునరుత్థానం. ఆయన ప్రేమ యొక్క శక్తి

మన హృదయాలను పిలుస్తుంది, మనము దానిని అర్థం చేసుకుని పాపం నుండి వైదొలగడానికి మన ఆత్మలను ఆయనకు అప్పగించేలా చేస్తుంది. అప్పుడు మనం ఆ సిద్ధాంతం యొక్క రూపాన్ని హృదయ పూర్వకంగా పాటిస్తాము, మరణం, సమాధి, పునరుత్థానం యొక్క సువార్త మన జీవితాల్లో ఏ రూపాన్ని తీసుకుం టుంది?

(రోమా 6:3-11) ఈ ప్రశ్నకు సమాధానమిస్తుంది. "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తీస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తీస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము. ఏమనగా మనమింకను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్ధకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని యెరుగు దుము. చనిపోయినవాడు పాప విముక్తుడని తీర్పు పొందియున్నాడు. మనము క్రీస్తుతో కూడా చనిపోయిన యెడల మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయన మీద ప్రభు త్వము లేదనియు ఎరిగి, ఆయనతో కూడా జీవించుదుమని నమ్ము చున్నాము. ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విష యమై, ఒక్కమారే చనిపోయెను గాని ఆయన జీవించుటచూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను దేవుని విషయమై క్రీస్తు యేసు నందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి.

కాబట్టి, యేసు మరణం ద్వారా సాధ్యమైన కుమారత్వాన్ని మన వ్యక్తిగత ఆత్మలకు సముచితం చేయాలనుకుంటే, మనము ఆయన మరణం యొక్క నమూనాలో పాపానికి చనిపోవాలి. బాప్తిస్మములో ఆయనతో సమాధి చేయబడాలి, మరియు తరువాత పునరుత్థానం చేయబడాలి లేదా బాప్తిస్మము నుండి లేపబడాలి. దేవుని కుటుంబములో క్రొత్త వ్యక్తిగా క్రొత్త జీవితాన్ని గడపడానికి ఇది అవసరమైయున్నది. ఈ మరణం మరియు క్రొత్తగా జన్మించడం లేకుండా క్రొత్త జీవితం ఉండదని దేవుని ముందు వ్యక్తులుగా మనం అర్థం చేసుకోవడం చాలా ముఖ్యము.

## నూతన పురుషుని జననం
## (The Birth of the "New Man")

ఏం జరిగింది? పాత మనిషి మరణంతో క్రొత్త పుట్టుక వచ్చింది యేసు బోధించినట్లే,

"ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యంలో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పు చున్నాననెను".

క్రొత్తగా జన్మించిన వ్యక్తి ఈ విధంగా వర్ణించబడ్డాడు, "కాగా ఎవ డైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2కొరింథీ 5:17).

## బాప్తీస్మము ఎందుకు చాలా ముఖ్యమైనది?
## (Why is Baptism so Important?)

బాప్తీస్మము యొక్క చర్యను చూస్తే "బాప్తీస్మము ఎందుకు ముఖ్య మైనది? అది ఆచారమేనా? అది ఒక ఆచారమైతే మనము ఆయన

బిడ్డలుగా ఉండక ముందే దానికి లోబడాలని ఎందుకు దేవుడు కోరతాడు? ఈ ప్రశ్నలు మన పరిశీలనకు అర్హమైనవి మరియు వాటి సమాధానాలను అర్థం చేసుకోవడం ఈ కీలకమైన సిద్ధాంతాన్ని దృష్టిలో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

పాతనిబంధన చట్టం క్రింద అనేక ఆచారాలు ఉన్నాయన్నది నిజం, దేవుని ప్రజలలో విధేయతతో కూడిన జీవన విధానాన్ని రూపొందించడంలో సహాయపడే ఆచారాలు విధించబడ్డాయి. క్రొత్తనిబంధన చట్టం సత్యం మరియు వాస్తవికత యొక్క ప్రధాన భాగాన్ని తాకుతుంది. ఆచార వ్యవహారాల పనితీరు కంటే అంకితమైన హృదయాలు మరియు జీవితాలు అవసరం. (మార్కు 16:16) ఇలా ఎందుకు చెబుతుంది?

"నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" ఆచారంగా కనిపించే దానికి ఎందుకు అంత ప్రాముఖ్యత ఇవ్వబడింది? బాప్తీస్మము యొక్క అనుకరణలో సమాధానం ఉంటుంది. సిలువపై మరణాన్ని అనుభవించి నప్పుడు క్రీస్తు మన పాపాలను స్వీకరించడం అనేది మనిషి పట్ల క్రీస్తు నిబద్ధత యొక్క బంధించే అంశం. ఆ గంటముందు ఆయన స్వేచ్ఛగా ఉన్నాడు; కాని అప్పటి నుండి మానవజాతితో బంధం ఏర్పడింది. నిత్యత్వమంతా దేవత్వము మరియు దేవుని చేతుల సృష్టి సిలువపై ఆ క్షణాలలో జరిగిన దాని బట్టి ప్రభావితం చేయబడింది మరియు మార్చబడింది.

దేవునితో మన నిబద్ధత కోసం మనం భౌతికంగా మరణించాల్సిన అవసరం లేదు, కాని మన జీవితంలో ముందును మరియు తరువాతను వేరుచేసేది ఒకటి ఉండాలి. దేవుడు ఈ విధంగా రూపొందించాడు, మనం బాప్తీస్మము ద్వారా క్రీస్తు మరణంలో నిబద్ధతను అనుకరిస్తున్న

ప్పుడు, ఆయన మనకోసం చనిపోయాడని మరియు మనల్ని మనం ఆయనకు సమర్పించుకుంటున్నామని ప్రపంచానికి క్రొత్తగా సాక్ష్య మిస్తున్నాము. స్పష్టంగా బాప్తిస్మము ఒక ఆచారం కంటే చాలా ఎక్కువ. పశ్చాత్తాపం మరియు మన చిత్తాన్ని దేవునికి అప్పగించడం ద్వారా మన మానసిక నిబద్ధత గెత్సెమనేకు మన సమాధానమైతే, బాప్తీస్మము కల్వరికి మన సమాధానము మరియు సిలువ లేకుండా మొత్తం మాన వాళికి రక్షణ సాధ్యం కానట్లే, ప్రాచీన పురుషుని మరణం మరియు బాప్తీస్మము ద్వారా నూతన పురుషుని పుట్టుక లేకుండా వ్యక్తిగత ఆత్మకు రక్షణను కేటాయించడం సాధ్యం కాదు. లేఖనాలు ఈ సత్యాన్ని చాలా స్పష్టంగా బోధిస్తున్నాయి. అయినప్పటికీ చాలా మంది ప్రజలు పొరపాట్లు చేసే ఒకఅంశం ఇది. చాలా మతశాఖలు బాప్తిస్మము యొక్క ప్రాము ఖ్యతను తిరస్కరించాయి. చాలామంది బోధకులు బాప్తిస్మమునకు రక్షణకు సంబంధం లేదని బోధిస్తారు. ఈ గందరగోళంఎందుకు అభివృద్ధి చెందిం ది మరియు లేఖనాల యొక్క స్పష్టమైన సిద్ధాంతాన్ని ఎందుకు తిరస్క రించారు?

## మనిషి యొక్క ఆత్మకోసం దేవుడు మరియు సాతాను యుద్ధం

## (God and Satan war for Man's Soul)

సమాధానం స్పష్టంగా ఉంది. మానవజాతిపై ప్రభువుగా ఉండే ఇద్దరు జీవులు ఉన్నారు. దేవుడు మరియు సాతాను. దేవుడు మన శాశ్వత రక్షణను కోరుకొంటున్నాడు; మనలను దేవుని నుండి వేరు చేయాలని సాతాను కోరుకుంటున్నాడు. దేవుడు ఆయన కుమారుని మరణం ద్వారా మరియు ఆయన మరణానికి మన ప్రతిస్పందన ద్వారా

క్షమాపణను సాధ్యంచేసారు. ఆ సత్యాన్ని వినడం, విశ్వసించడం, పాపపు జీవితం నుండి మారడం మరియు క్రీస్తుపై మనకున్న విశ్వాసాన్ని ఇతరుల ముందు ఒప్పుకోవడం ఆ ప్రతి స్పందనలో భాగమే. కాని ప్రపంచ రాజ్యములోనుండి కుమారుని రాజ్యంలోకి మనలను అనువదించేది బాప్తీస్మము.

మనల్ని రక్షించడానికి సరిపోనంతవరకు మనం ఎంత సత్యాన్ని అంగీకరించినా సాతాను పట్టించుకోడు. ప్రజలు దేవునిని విశ్వసిస్తున్నారా లేదా వారు ఆయనను ప్రేమిస్తున్నారా లేదా, వారు ఆయన నైతిక చట్టాలను అనుసరిస్తారనేది అతనికి పట్టింపులేదు. అయితే సాతానుకు కీలకమైన అంశం ఏమిటంటే ప్రజలు దేవుని కుటుంబములో జన్మించకుండా నిరోధించడమే.

బాప్తీస్మముతో ముడిపడి ఉన్న క్రొత్త జన్మ యొక్క అవగాహనను మబ్బు చేయడం ద్వారా, అతను తన సొంత రాజ్యంలో మంచి మంచి ఉద్దేశం ఉన్న వ్యక్తులను ఉంచుకోగలడు. అందుకే అతను ఈ ఒక్క సత్యాన్ని వక్రీకరించడంపై తన ప్రయత్నాన్ని చాలా కేంద్రీకరించాడు.

## కుటుంబాల ఎంపిక
## (Choice of Families)

మన భౌతిక పుట్టుకతో మనం ఏ కుటుంబములో జన్మించాలో ఎంపిక చేసుకోలేదు. పుట్టిన తరువాత నిజముగా ఆ కుటుంబములో భాగం మరియు ఆ ఒక్క కుటుంబంలో మాత్రమే భాగమైయున్నాము. ఆధ్యాత్మికంగా మనము ఏ కుటుంబములో భాగం అవుతామో ఎంచుకుంటాము, దేవునిదా లేదా సాతానుదా. ఎంపిక చేసుకున్నంత మాత్రాన మనల్ని దేవుని బిడ్డగా చేయదు. మనము ఆయన కుటుంబములోకి

పుట్టే ప్రక్రియద్వారా వెళ్ళాలి. నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించడం - బాప్తీస్మము.

(1పేతురు 1:22,23) మరియు (2:1,2) ఈ ఆధ్యాత్మిక పుట్టుకను మరింత వివరిస్తుంది. "మీరు క్షయబీజము నుండి కాక శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింప బడిన వారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు..."

"క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాల వలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి".

"తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అను గ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తము వలననైనను, శరీరేచ్ఛ వలననైనను మనుషేచ్ఛ వలననైనను పుట్టినవారు కారు" (యోహాను1:12,13). "యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దానప్రకారము వారసులై యున్నారు. మరియు మీరు కుమారులైయున్నందున-నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయముల లోనికి పంపెను, కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడ వైతే దేవుని ద్వారా వారసుడవు". (గలతీ 3:26,27,29; 4:6,7).

## క్రీస్తు సహోదరత్వం యొక్క కొనసాగింపు
## (The Continuation of Christ's Brotherhood)

ఇతర ప్రస్తావనలు దేవుడు మరియు క్రీస్తు మధ్య కొనసాగుతున్న తండ్రి కుమారుల సంబంధాన్ని చూపుతాయి, క్రీస్తుతో సహోదర భావం ద్వారా దేవునికి పిల్లలుగా మన స్వంత సంబంధాన్ని సాధ్యం చేస్తుంది. "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చు చున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము. క్రీస్తుతో కూడా మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము. (రోమా 8:16,17)

"పరిశుద్ధ పరచువారికిని పరిశుద్ధ పరచబడువారికిని అందరికి ఒక్కటే మూలము. ఈ హేతువు చేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక... కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యము నకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడా రక్తమాంసము లలో పాలివాడాయెను. కావున ప్రజల పాపములకు పరిహారము కలుగ జేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కని కరమును నమ్మకమును గల ప్రధాన యాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటి వాడు కావలసి వచ్చెను" (హెబ్రీ 2:11,14,15,17)

"అయితే క్రీస్తు కుమారుడైయుండి, ఆయన యింటి మీద నమ్మ కముగా ఉన్నాడు"... క్రీస్తులో పాలివారమైయుందము (హెబ్రీ 3:6,14). క్రీస్తు మానవ స్వభావాన్ని ఖాళీచేసుకున్నట్లే, ఆయన సహోదరులు క్రీస్తు

యొక్క సంపూర్ణతతో నిండినప్పుడు దైవిక స్వభావంతో భాగస్వామ్యులు అవుతారు.

"తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చి నట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక.

ఆ మహిమా గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును, అత్యధికములునైన వాగ్ధానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్ధానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవ స్వభావమందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2పేతురు 1:3,4).

"జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తి గలవారు కావలెననియు ప్రార్థించుచున్నాను". (ఎఫెసీ3:19). తనను ప్రేమించేవారి గూర్చి దేవుడు ఉద్దేశించడు, "దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను" (రోమా 8:29).

"మీ దేహములు క్రీస్తునకు అవయవములైయున్నవని మీరెరుగరా?... అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయైయున్నాడు (1కొరింథీ 6:15,17). కాబట్టి మానవాళికి మధ్యవర్తిత్వం వహించే తన పనిని కొనసాగించడానికి ప్రభువైన యేసు పరలోకానికి తిరిగి వచ్చాడు. ఆయన దేవుని కుమారుడు మరియు మనుష్యకుమారుడు. పునరుత్థానుడు, రూపాంతరం చెందిన విమోచకుడు, ఆధ్యాత్మికంగా మనం ఆయనలో దైవిక స్వభావంలో పాలివారమవుతున్నాము".

# 11. జ్ఞాపకార్థము

## (The Memorial)

క్రైస్తవ జీవితంలో తరచుగా తప్పుగా ఆచారంగా వర్గీకరించబడే మరొక విషయం ఉంది: మన ఆరాధనలో ఒక భాగమైన స్మారక భోజనం. మొదటి శతాబ్ధపు క్రైస్తవుల గురించి లేఖనాలు చెబుతున్నాయి.

"ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు (అపో.కా. 20:7) ఆవిధంగా సమావేశ ఉద్దేశ్యం, ఆరాధన యొక్క ప్రాధమిక చర్య, జ్ఞాపకార్థ విందులో పాలుపంచుకోవడం, ప్రభువు మరణమును జ్ఞాపకం చేసుకోవడం.

## పాతనిబంధన పండుగలు

## (The Old Testament Feasts)

ఈ పండుగ యొక్క ముందస్తు సూచన పాతనిబంధనలో పూర్వపు స్మారక చిహ్నాం, పస్కా పండుగ. ఇది ఐగుప్తులోని యూదులకు వారి వలసల గురించిన గుర్తుగా పనిచేసింది. దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలీయులతో ఇలా చెప్పాడు.

"ఈ నెల దశమినాడు వారు తమ కుటుంబముల లెక్క చొప్పున ఒక గొఱ్ఱెపిల్లనైనను మేక పిల్లనైనను తీసికొనవలెను. నిర్దోషమైన యేడాది మగ పిల్లను తీసికొనవలెను. ఇశ్రాయేలీయుల సమాజపు వారందరు తమ తమ కూటములలో సాయంకాలమందు దాని చంపి దాని రక్తము కొంచెము తీసి, తాము దాని తిని యిండ్ల ద్వారబంధపు రెండు నిలువు కమ్ముల మీదను పైకమ్మి మీదను చల్లి, ఆ రాత్రియే వారు అగ్నిచేత కాల్చబడిన ఆ మాంసమును పొంగని రొట్టెలను తినవలెను. మీరు దానిని తినవలసిన విధమేదనగా, మీ నడుము కట్టుకొని మీ చెప్పులు

తొడుగుకొని మీ కఱ్ఱలు చేత పట్టుకొని, త్వరపడుచు దాని తినవలెను. అది యెహోవాకు పస్కాబలి. ఆ రాత్రి నేను ఐగుప్తు దేశమందు సంచరించి, ఐగుప్తు దేశమందలి మనుష్యులలోనే గాని జంతువులలోనే గాని తొలి సంతతియంతయు హతము చేసి, ఐగుప్తు దేవతల కందరికిని తీర్పు తీర్చెదను. నేను యెహోవాను మీరున్న యిండ్ల మీద ఆ రక్తము మీకు గురుతుగా ఉండును. నేను ఆ రక్తము చూచి మిమ్మును నశింపచేయక దాటిపోయెదను. నేను ఐగుప్తు దేశమును పాడుచేయుచుండగా మిమ్ము సంహరించుటకు తెగులు మీ మీదకి రాదు. కాబట్టి యీ దినము మీకు జ్ఞాపకార్థమైనదగును (నిర్గమ. 12:1-14).

## పండుగలకు సంబంధించిన వాస్తవాలు (Facts Regarding the Feasts)

పాతనిబంధన యొక్క పస్కాబలి మరియు పాప పరిహారార్ధ బలుల గురించి కొన్ని ప్రత్యేక వాస్తవాలు అత్యద్భుతంగా ఉంటాయి.

1. నీ దేవుడైన యెహోవా తన నామమును స్థాపించుటకై ఏర్పరచుకొను స్థలములోనే పస్కా పశువును వధించవలెను (ద్వితీ. 16:5,6).
2. దానిలో ఒక్క యెముకనైనను విరువ వలదు (సంఖ్యా. 9:12).
3. "మీకు ప్రాయశ్చిత్తము కలుగుటకై పాపపరిహారార్ధ బలిగా ఒక మేకను అర్పింపవలెను" (సంఖ్యా. 28:22).
4. అవి మీకు కలిగిన వాటిలో నిర్దోషమైనవై యుండవలెను. (సంఖ్యా. 28:19)
5. పులియని రొట్టెల తయారీలో ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి (సంఖ్యా. 28:20).

# ముందస్తు సూచనలు క్రీస్తులో నెరవేరబడ్డాయి
## (The Foreshadowing Fullfilled in Christ)

ఇశ్రాయేలీయుల చరిత్రలో ముందస్తు సూచనలు క్రీస్తులో నెరవేర్చ బడ్డాయి. (1కొరింథీ 5:7), ఇలా చెబుతుంది, "క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను".

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసలుగా ఉన్నలాగున మానవుడు పాపానికి బానిసగా ఉన్నాడు.
2. పస్కా బలి గొఱ్ఱెపిల్ల రక్తం దేవుని కుమారుని రక్తంతో భర్తీ చేయ బడింది.
3. ఐగుప్తుకు జరిగినట్లు మానవజాతి తీర్పు వచ్చినప్పుడు ఆ రక్తంతో కప్పబడినవారు తప్పించుకుంటారు. "మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి విడిపించిన వానికి" (ప్రకటన 1:5).
4. మన అర్పణలు వెలుపట అర్పింపబడెను. "వేటి రక్తము పాపపరి హారార్థముగ పరిశుద్ధ స్థలములోనికి ప్రధాన యాజకుని చేత తేబ డునో, ఆ జంతువుల కళేబరములు శిబిరమునకు వెలుపట దహింప బడును. కావున యేసు కూడ తన స్వరక్తము చేయ ప్రజలను పరిశుద్ధ పరచుటకై గవిని వెలుపట శ్రమపొందెను" (హెబ్రీ 13:11,12).
5. బలి అర్పింపబడిన గొఱ్ఱెపిల్లవలె, యేసు యెముకలలో ఏదీ విరగ లేదు. "వారు యేసునొద్దకు వచ్చి, అంతకు ముందే ఆయన మృతి పొంది యుండుట చూచి ఆయన కాళ్లు విరుగగొట్టలేదు గాని...

"అతని యెముకలలో ఒకటైనను విరువబడదు అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను" (యోహాను 19:33,36).

6. క్రీస్తు మన పాపపరిహారార్థ బలి, మన పాపాలకు నిష్కళంక బలి... నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించు కొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవమగు దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధి చేయును" (హెబ్రీ9:14).

## పండగల యొక్క ఉద్దేశ్యాలు
## (The Purpose of the Feasts)

అయితే పస్కా పండుగ మరియు పాపము కొరకు జంతుబలులు ఆనాటి ఐగుప్తులో దేవునిచే ప్రజలు శుభ్రపరచబడడానికి మాత్రమే గుర్తులు కాదు, అవి రాబోయే పస్కా గొఱ్ఱెపిల్ల మరియు యేసుక్రీస్తులోని పాప–బలి యొక్క ప్రవచనాత్మక పునఃప్రకటనలు కూడా. ఆయన మరణ జ్ఞాప కార్థంగా సంఘము నకు ఇవ్వబడిన జ్ఞాపకార్థవిందు పాతనిబంధన విందులు లాగానే పనిచేస్తుంది. అది వెనుక సిలువకు మరియు రెండవ రాకడ ముందు వరకు సాగుతుంది. "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించుదురు" (1కొరింథీ11:26)

## ప్రభు రాత్రి భోజన పరిచయం
## (The Introduction of the Lord's Supper)

ఈ భోజనం ప్రారంభం ఏమిటి?

"ఆ గడియ వచ్చినప్పుడు ఆయనయు ఆయనతోకూడ అపోస్తలులును

పంక్తిని కూర్చుండిరి. అప్పుడాయన – నేను శ్రమ పడకమునుపు మీతో కూడ ఈ పస్కాను భుజింపవలెనని మిక్కిలి ఆశపడితిని. అది దేవుని రాజ్యములో నెరవేరువరకు ఇక ఎన్నడును దాని భుజింపనని మీతో చెప్పుచున్నాను".

"పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దాని విరిచి, వారికిచ్చి – ఇది మీకొరకు ఇయ్యబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకొని – ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలనైన క్రొత్తనిబంధన" (లూకా 22:14–16; 19,20). ఇంతకు ముందు, ఈ జ్ఞాపకార్థపు భోజనం గురించి ప్రవచనాత్మక ప్రకటనలో యేసు ఇలా చెప్పారు.

"పరలోకము నుండి దిగివచ్చిన జీవాహారమును నేనే... ఎవడైనను ఈ ఆహారము భుజించితే వాడెల్లప్పుడును జీవించును; మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవము కొరకైన నా శరీరమే అని మీతో నిశ్చ యముగా చెప్పుచున్నాననెను. కావున మీరు మనుష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనే కాని, మీలో మీరు జీవము గలవారు కారు. నా శరీరము తిని నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు; అంత్య దినమున నేను వానిని లేపుదును" (యోహాను 6:51–54).

యేసు ఆత్మీయ ఆహారం గురించి అలంకారరీతిగా మాట్లాడుతు న్నారని కొందరు సూచించవచ్చు. ఆయన పాఠం ప్రారంభంలో జీవా హారము గురించిన చర్చలో ఖచ్చితంగా అర్థంఉంది. (యోహాను 4:10 –14) ఇలాంటి పదాలు ఆత్మ సంబంధమైన పోషణకు సంబం ధించిన అంశంతో వ్యవహరిస్తాయి, ఈ సందర్భంలో యేసు దీనిని జీవజలం అని పిలిచాడు.

రెండు భాగాలలో ఆయన తనకు తానుగా రొట్టె మరియు జీవ జలంగా అలంకారం రూపంలో చెప్పుచున్నారు. వారు జీవించాలంటే ఆయన శరీరం తిని మరియు ఆయన రక్తాన్ని త్రాగాలి. ఎందుకంటే అలాంటి నరమాంస భక్షక ప్రకటనకు అలంకారికంగా కూడా సమాంతరం లేదు, శ్రోతలకు అర్థం కాలేదు.

"అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుకతీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు" (యోహాను 6:66) నేటి ప్రపంచంలో జీవిస్తూ, సిలువపై ఆయన శరీరాన్ని త్యాగం చేసిన వారపు జ్ఞాపకార్థము రెండు వేల సంవత్సరాల తర్వాత, విశ్వాసులు ఆయన ప్రకటనను మరియు ఆయన చెప్పే దాని యొక్క సంపూర్ణత అభినందించవచ్చు. ఆయన తన మరణానికి జ్ఞాపకార్థంగా ప్రారంభించే ఆత్మీయ భోజనం యొక్క భావనను పరిచయం చేస్తున్నాడు.

ఆయన అప్పగింపబడిన రాత్రి మాత్రమే ఆయన శరీరం గురించి మరియు ఆయన రక్తంలో పాలుపంచుకోవలసిన విషయం గురించి మాట్లాడారు. అలాంటి సమాంతర పదాలు ఉద్దేశపూర్వకంగా ఎంపిక చేయబడింది.

కాని రక్తం తినడాన్ని నిషేధించిన పాతనిబంధన చట్టానికి అలవాటు పడిన ఆయన కాలంలోని శ్రోతలకు, యేసు ప్రకటన వికారం కలిగించే మత విశ్వాసంలా అనిపించి ఉండాలి. ఆయనకు తెలుసు అయినప్పటికీ ఆ లోతైన సత్యాలను పరిచయం చేయడం అవసరం.

# నిబంధన రొట్టె
# (The Bread of the Covenant)

సిలువ వేయబడటానికి ముందు రొట్టె తీసుకోవడం, ఆయన వివరించారు. "తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను" (మత్తయి 26:26)

ఈ పాఠమును బోధించడానికి భావనలు ఒకదానిపై ఒకటి నిర్మించబడతాయి.

1. ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను" (లూకా 22:19).
2. "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల" (1కొరింథీ 11:26)

ఆదిమ క్రైస్తవులు జ్ఞాపకార్థ భోజనములకు రెండు ఉదాహరణలు కలిగి ఉన్నారు. దేవాలయము యొక్క భక్ష్యములు ప్రతి విశ్రాంతి దినమున మార్చబడినవి (లేవీ 24:5–9), మరియు వార్షిక విందు అయిన పస్కా రొట్టె. తరచుగా నేడు క్రీస్తును విశ్వసించే మతశాఖల సమూహాల సభ్యులు త్రైమాసికానికి లేదా సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఆయన జ్ఞాపకార్థంలో పాల్గొంటారు మరియు పులియని రొట్టె మరియు ద్రాక్షపండ్లను ఇతర వస్తువులతో భర్తీ చేయడం అసాధారణం కాదు.

కాని పాత నిబంధన చట్టం క్రింద ఉన్నవారు తమ విందుల తరచుదనం లేదా వాటిలో అంశాల మధ్య తేడాను గుర్తించడంలో ఇబ్బంది లేదు. మొదటి శతాబ్దానికి చెందిన క్రైస్తవులు తన కుమారుని జ్ఞాపకార్థాన్ని ఎంత తరచుగా గమనించాలని దేవుడు కోరుకున్నాడో మరియు ఆయన

శరీరం మరియు రక్తానికి ప్రాతినిధ్యం వహించే గుర్తులు ఏవి అనేదానిపై వారి అవగాహనలో స్పష్టంగా ఉన్నాయి. నేడు నిజ క్రైస్తవులు కూడా అదే పద్ధతిని అనుసరిస్తారు. ప్రతివారం మొదటి రోజున రొట్టె మరియు ద్రాక్షారసంలో పాల్గొనడం వారి ఉద్దేశ్యం (1కొరింథీ 11:24-26).

3. "కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను. అలాగు చేసి ఆ రొట్టను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షా విధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు" (1కొరింథీ 11:28,29).
4. "నా శరీరము తిని నా రక్తము త్రాగువాడు నాయందును నేను వానియందును నిలిచియుందును" (యోహాను 6:54).
5. "జీవముగల తండ్రి నన్ను పంపెను గనుక నేను తండ్రి మూలముగా జీవించుచున్నట్టే నన్ను తినువాడును నా మూలముగా జీవించును" (యోహాను 6:57).

కాబట్టి మన ఆత్మీయ జీవితం కూడా ఈ భోజనంలో క్రమంగా పాల్గొనడంలోనే ముడిపడి ఉంటుంది. మనం జీవిస్తున్నాము. ఎందు కంటే ఆయన మనకు జీవాన్ని ఇవ్వడానికి మరణించాడు మరియు ఆయన మన ద్వారా జీవిస్తున్నాడు.

## ఆయన శరీరం మరియు శిరస్సు
## (The Head and his Body)

"ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము యొక్క అవయవములన్నియు అనేకములై యున్నను ఒక్క శరీరమైయున్నవో అలాగే క్రీస్తు ఉన్నాడు. అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై

యున్నారు” (1కొరింథీ 12:12,27). ఆయన శిరస్సుగా, సంఘము ఆయన శరీరముగా మొత్తం అంతా క్రీస్తుగా పిలువబడుతుంది. పాపం యొక్క శిక్షనుండి మనిషిని రక్షించడానికి తన స్వభావిక హక్కులు మరియు దైవ గుణాల స్వయం -విధేయత పరిమితిని, ఆయన తనను తాను ఖాళీ చేసుకోవడం యొక్క పురోగతిని మన మనస్సు అనుసరిస్తుందా? ఆయన స్వంత నిత్యమైన కీర్తిని ప్రక్కన పెట్టి, మానవ శరీరం యొక్క పరిమితుల్లో జన్మించడం ఆయనకు సరిపోదు. మన పాపాలను ఆయన పాపాలుగా అంగీకరించడం వలన, సిలువ వేయడం ద్వారా మరణ అవమానాన్ని అనుభవించడం కూడా ఆయనకి సరిపోదు.

ఆయన పునరుత్థానం నుండి దాదాపు రెండు వేల సంవత్సరాలలో, ఆయన మానవులతో రూపొందించబడిన శరీరంపై శిరస్సుగా తనను తాను మరింత పరిమితం చేసుకున్నాడు. తరచుగా భౌతిక శరీరాన్ని తాక గల అనారోగ్యాలను చూచినప్పుడు విరిగిన లేదా అరిగిపోయిన మనస్సుతో బంధించబడిన బలమైన శరీరాన్ని కలిగి ఉండటం లేదా పక్షవాతానికి గురైన శరీరంతో బంధించబడిన ఆరోగ్యకరమైన, మేథో పరమైన మనస్సును కలిగి ఉన్న భయానక స్థితిని మనం మెలికలు తిరుగుతాము. వృద్ధాప్యం యొక్క అతిక్రమించే పరిమితులు కూడా దాదాపు భయాందోళన స్థితిని ప్రేరేపిస్తాయి. అలాంటి ఆంక్షలతో ఏటేట జీవించడం ఎంత నిరాశాజనకంగా మరియు హృదయ విదారకంగా ఉంటుంది.

# శరీరం విధించే పరిమితులు
# (Limitations Imposed by the Body)

చాలా వాస్తవమైన రీతిలో, మన పునరుత్థానమైన క్రీస్తు మన శిరస్సుగా ఉండే పరిమితులను ప్రతిరోజు అనుభవిస్తున్నాడు, ఎందుకంటే మనం ఆయనకు కొన్నిసార్లు చురుకుగా, కొన్నిసార్లు ఉత్సాహంగా, కొన్నిసార్లు సోమరితనం, కొన్నిసార్లు తిరుగుబాటు, కొన్నిసార్లు పక్ష వాతం, కొన్నిసార్లు మృతదేహంగా ఈ లోకంలో ఉంటాము.

శరీరానికి సంబంధించి శిరస్సు పాత్ర ఏమిటి? ఇది ఆలోచన యొక్క మూలం, స్వచ్ఛంద మరియు అసంకల్పిత కార్యకలాపాలకు మూలం. శిరస్సు చూస్తుంది, ఆశిస్తుంది, సంకల్పిస్తుంది; కాని కలలను నెరవేర్చడానికి శరీరంలోని సభ్యులందరి సమన్వయంతో కూడిన పనిపై ఆధారపడి ఉండాలి.

ఆదినుండి దేవుడు చేసినదంతా మనిషికి రక్షణ మార్గాన్ని తెరిచే ఉద్దేశ్యంతో మాత్రమే. ఆ లక్ష్యాన్ని సాధించడానికి క్రీస్తు మరణించాడు. కాని దేవుని పని, క్రీస్తు మరణం ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలంటే ఏమి జరిగిందో వారు తెలుసుకోవాలి. దేవుడు పరలోకం నుండి నేరుగా మనుష్యులతో మాట్లాడతాడా? ఒక అద్భుతం ద్వారా హృదయాలను మార్చడానికి క్రీస్తు క్రిందకి చేరుకుంటాడా? దేవదూతలు సువార్త బోధిస్తూ ప్రపంచంలో తిరుగుతున్నారా? లేదు.

అప్పుడు, ఈ నిధి ఎవరి చేతుల్లో ఉంది? ఆయన శరీరం చేతిలో. ఆయన శిరస్సు ప్రపంచమును చూస్తుంది; ఆయన తప్పిపోయిన వారి కొరకు చూస్తాడు, సువార్త యొక్క ప్రేమ మరియు కరుణను అందరూ అనుభవించాలని ఆయన సంకల్పించాడు. మెదడు నుండి కళ్లు, నాలుక,

చేతులు, పాదాలు, గుండెకు సందేశాలు పంపబడతాయి. సమన్వయ ప్రతిస్పందన ఉన్నప్పుడు, యుగయుగాల ప్రణాళిక ప్రభావవంతంగా అమలు చేయబడుతుందని ఆయన ఎంత అద్భుతమైన ఆనందాన్ని అనుభవించాలి? కాని శిరస్సు నుండి సందేశం బయటకి వెళ్ళినప్పుడు, ఆయన శరీర సభ్యులు ఆ సూచనలకు ప్రతిస్పందించడానికి నిరాకరించినప్పుడు ఆయన ఎంత నిరాశ మరియు వేదనను అనుభవిస్తారో కూడా ఆలోచించాలి. మన సోమరితనం లేదా పక్షవాతం వల్ల ఆయన ఎంత తరచుగా బంధించబడ్డారో ఆలోచించండి. మనం చేసే అవమానకరమైన పనుల ద్వారా ఆయన శరీరాకృతులు ఆయనకు ద్రోహం చేస్తున్నప్పుడు ఆయన ఎంత దుఃఖానికి లోనవుతాడో కూడా ఆలోచించండి.

దేవుని సారాంశమైన ఆయన అబద్ధమాడతాడా? మోసం చేస్తాడా, అనైతికంగా జీవిస్తాడా, చెడు ఆలోచనలతో ఆనందిస్తాడా, అసభ్య పదజాలం ఉపయోగిస్తాడా, ఇంటిని విచ్ఛిన్నం చేస్తాడా, నిస్సహాయుల అవసరాలను విస్మరిస్తాడా? అయినప్పటికీ మనం ఆయన శరీరంగా ఏమి చేసినా, మనం నేరుగా ఆయనకు చేస్తాము.

వారినికొకసారి మనం ఆయనలో జీవించడానికి ఆయన శరీరంలో పాలుపంచుకుంటాము, ప్రతిదినం, మనము ఆయన శరీరముగా ఉన్నాము కాబట్టి ఆయన మనలో నివసించారు.

## నిబంధన రక్తము
## (The Blood of the Covenant)

మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, వారికిచ్చి, “దీనిలోనిది మీరందరు త్రాగుడి, ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుతున్న నిబంధన రక్తము” (మత్తయి 26:27,28). ఆయన శరీరం మనలో జీవం అయినట్లే, ఆయన

రక్తం కూడా మనలో జీవమైయున్నది. భౌతక ప్రపంచంలో మన శరీరం సరిగ్గా పనిచేయనప్పుడే రక్తాన్ని చూస్తాము.

సమస్య తగినంత తీవ్రంగా ఉంటే, వ్యక్తి మరణిస్తాడు కాబట్టి రక్తం మరియు మరణం తిరిగి కలవలేని విధంగా మన మనసులో ఉంటుంది. అయినప్పటికీ మొదటి నుండి దేవుడు ఇలా అన్నారు. “అయినను మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు” (ఆది. 9:4). భౌతిక శరీరంలోని రక్తం యొక్క లక్షణాలు మరియు విధులు ఏమిటి? రక్తం మన శరీరంలో జీవముగా ఎలా ఉన్నది?

## రక్తం - శరీరం యొక్క జీవం
## (Blood - The Life of the Body)

మన శరీరం దాదాపు వంద ట్రిలియన్ జీవకణాలతో కూడ ఉంది. ఆ కణాలలో ప్రతి ఒక్కటి జీవం యొక్క కొనసాగింపులో రక్తప్రవాహంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి – ఆశ్చర్యకరంగా ప్రతి ఒక్క కణం 60,000 మైళ్ల ధమనులు, నాళాలు మరియు కేశనాళికల నెట్‌వర్క్‌కు చేరుకునే దూరంలో ఉంది. భూమిలో ప్రతి రేణువు నీరు పోయడానికి విపరీతమైన నది శాఖలుగా మారి ఎలా వెలుపలికి ప్రవహిస్తుందో రక్తం కూడా శరీరానికి అలాంటి సేవలే అందిస్తుంది.

కాని అది ఏమి చేస్తుంది? మూడు ప్రాథమిక విధులు ఉన్నాయి. పోషణ, శుభ్రపరచుట మరియు రక్షించుట.

# రక్తం పోషిస్తుంది
## (Blood Nourishes)

రక్తంలోని భాగాలలో ఒకటి ఎర్రరక్తకణాలు. వాటి పని శరీరంలోని ప్రతి ట్రిలియన్ కణాలను పోషించడం మరియు శుభ్రపరచడం. మన శరీరాల గుండా ప్రవహించే ఈ నదిలో, ఎర్ర రక్తకణాలను అవసరమైన ఆహారం, ఖనిజాలు మరియు ఆక్సిజన్‌తో నింపబడిన ఒక నిరంతర నావవలె పోల్చ బడింది.

ప్రతి కణం ఈ 24 గంటల సరఫరా నుండి దాని స్వంత జీవనోపాధికి అవసరమైన వాటిని తీసుకోగలుగుతుంది. శరీరం యొక్క ప్రసరణ వ్యవస్థ ద్వారా ప్రయాణం దాదాపు 20 సెకన్లు పడుతుంది. ఈ నావలు దించబడి నప్పుడు, అవి కణాలనుండి వ్యర్ధ పదార్ధాలను తీసికొని వాటి క్రొత్త భారాన్ని మూత్రపిండాలకు తీసుకువెళతాయి. అక్కడ శుభ్రపరచిన తరువాత, గుండెకు తిరిగి వచ్చి మొత్తం శరీరాన్ని పోషించే మరియు శుభ్రపరిచే మరొక చక్రాన్ని ప్రారంభిస్తాయి. శరీర కణాలకు అవసరమైన ప్రాణవాయువు మరియు పోషకాలు అందుబాటులో ఉన్నంతవరకు అలాగే నిరంతరం వ్యర్థపదార్ధాలు తొలగించబడుతున్నంత వరకు కణాలు ఆరోగ్యంగా మరియు సాధారణంగా ఉంటాయి. తమ స్వంత పనిని నిర్వహిస్తాయి. కాని రక్త సరఫరా ఆగిపోయినట్లయితే, కణాలు వెంటనే ప్రాణవాయువు కోల్పోవడం మరియు విషపదా ర్ధాలు నిర్మాణం యొక్క ప్రభావాన్ని అనుభవించడం ప్రారంభిస్తాయి. ప్రాణవాయువు లేకుండా శరీరం కొన్ని నిమిషాలలో చనిపోతుంది.

## రక్తం అధిగమిస్తుంది
## (Blood Overcomes)

తెల్ల రక్తకణాలు మన రక్షణ వ్యవస్థ. శరీరాన్ని ఏ భాగం నుండి అయినా ఆక్రమించవచ్చు కాబట్టి ప్రతి కణాన్ని రక్తప్రవాహంలో ఉన్న యోధ కణాలచే రక్షించడం అవసరం. ఆక్రమణదారుల నుండి రక్షణ ఈ కణాల మొదటిపని. శత్రువు వచ్చినప్పుడు, వారు శరీరానికి రక్షకులు, ప్రాణాలకు ముప్పు కలిగించే వాటిని అధిగమించడానికి పోరాడుతారు. అద్భుత ఔషధాలు అందుబాటులోకి వచ్చే ఈ యుగంలో, మనం యాంటీ బయాటిక్స్ తీసుకుంటాం, ఆ తర్వాత మన స్వస్థత మందుల వలన జరిగినదని అనుకుంటాము. ఏ ఔషధం, ఒంటరిగా, శరీరం యొక్క తెల్ల కణాలు లేకుండా, వైరల్ లేదా బ్యాక్టీరియా అక్రమణ దారుల న్నింటినీ నాశనంచేయదు. మందులు తగినంత సంఖ్యలో తెల్లరక్త కణా లను వాటిని అధిగమించడానికి ఉత్పత్తిచేయబడే వరకు మాత్రమే ఆక్రమణదారులను అరికట్టడానికి సహాయపడతాయి.

## రక్తం శుభ్రపరుస్తుంది
## (Blood Cleanses)

తెల్ల కణాల మూడవ పని శత్రువు నాశనం అయిన తర్వాత శుభ్ర పరచడం. నిరంతరంగా, సజీవకణాలు తమ పనికి అడ్డంకి లేకుండా చేయడానికి శరీరమంతా దెబ్బతిన్న మరియు చనిపోయిన కణాలను తొలగించాలి. ఇన్ఫెక్షన్, ఎరుపు, వాపు, జ్వరం మరియు పుండ్లు పడడం రక్తం దాని రక్షణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తుందని చెప్పే సూచికలు.

మనం రక్తాన్ని మరణంతో జతచేస్తాము ఎందుకంటే మనం సాధారణంగా దానిని శరీరంనుండి తొలగించబడినప్పుడు మాత్రమే చూస్తాము. రక్తం మనశరీరానికి జీవాన్ని అందిస్తుంది. భోజనం చేయుచుండగా యేసు గిన్నె ఎత్తి, "దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము" (మత్తయి 26:27, 28). ఆయన ఎందుకు చెప్పారో మనం కూడా బాగా అర్థం చేసుకోవచ్చు. "నా శరీరము తిని నా రక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు" (యోహాను 6:54).

ఎందుకంటే జీవము (జీవితం యొక్క సారం) రక్తంలో ఉంటుంది. మనం ఎందుకు బోధించబడ్డామో చూడగలము. "ఆయన మన పాపములను క్షమించి సమస్తదుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7). రక్తం శరీరంనుండి మలినాలను తొలగిస్తున్నట్లే, లేఖనాలు ఎందుకు చెప్పాయి.

"వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించుచున్నారు" (ప్రకటన 12:11) మనలో ఆయన రక్తము ఉన్నందున మనము కూడా పాపములను జయించగలడానికి సహాయ పడుతుంది (యోహాను 16:33).

ఆయన జ్ఞాపకార్థమైన ద్రాక్షారసంలో మనము పాలుపంచుకుంటాం, ఆయన రక్తమునకు జ్ఞాపకార్థంగా, తద్వారా మన స్వంత రక్త ప్రవాహం మన శరీరాలకు ఏమి చేస్తుందో ఆయన రక్తం మన ఆత్మలకు అది చేస్తుంది.

# అర్థవంతమైన జ్ఞాపకార్థాలు
# (The Meaningful Memorials)

కాబట్టి క్రైస్తవ వ్యవస్థలో దేవుడు ఏర్పాటు చేసిన రెండు ఆచారాలు ఆచారలకంటే చాలా ఎక్కువ. అవి మన పట్ల ఆయనకున్న ప్రేమకు మరియు ఆయన పట్ల మనకున్న ప్రేమ ప్రతిస్పందనకు అందమైన మరియు అర్థవంత మైన సాక్ష్యాలు.

1. బాప్తీస్మము యేసు మరణం, సమాధి, పునరుత్థానం యొక్క చిత్రము. మన పాపాలను స్వీకరించడానికి ఆయన మానవాళికి తనను తాను అప్పగించు కున్నట్లుగానే మనం మన జీవితాలను ఆయనకు సమర్పించుకుంటున్నామని ప్రపంచానికి మన పునఃప్రకటన.

   బాప్తీస్మము మరణాన్ని దాటి, క్రొత్త జన్మగా మారుతుంది (యోహాను 3:3,5) భౌతిక జన్మలో నీరు, రక్తం మరియు జీవాత్మ ఇమిడి ఉన్నాయి. (1యోహాను 5:8) అద్భుతమైన సమాంతరాన్ని తెస్తుంది.

   "సాక్ష్యమిచ్చువారు ముగ్గరు, అనగా ఆత్మయు, నీళ్లును, రక్తమును, ఈ ముగ్గురు ఏకీభవించియున్నారు. నీటిలో బాప్తీస్మము అనేది ఆత్మీయ పుట్టుకను అమలు చేయడం అనేది దేవుని ఆత్మ మనలోని ఆత్మీయ జీవితాన్ని పునరుద్ధరించడం మరియు యేసు రక్తం గత పాపముల నుండి మనలను శుభ్రపరుస్తుంది మరియు మన ఆత్మల ద్వారా పోషణ, రక్షణ అందిస్తూ మనలో క్రొత్తగా ఏర్పడిన జీవితం శుభ్రపరుస్తుంది.

2. ప్రభురాత్రి భోజనం అనేది ఆయన మరణం యొక్క జీవం యొక్క జ్ఞాపకార్థ చిహ్నం మరియు ఆయన జీవితంలో మన స్వంత జీవితం, ఆయన తిరిగిరావడం మరియు అమరత్వానికి మనం రూపాంత

రము చెందడం. సహజంగానే రక్షణకు సంబంధించిన ఈ అన్ని ముఖ్యమైన ఉన్నతంశాల గురించి మనం నిరంతరం జ్ఞాపకం చేసుకోవాలని దేవుడు కోరుకొంటున్నాడు. లేకపోతే ఆయన రెండు చర్యలకు అంతగా ప్రాధాన్యత ఇచ్చి ఉండేవారు కాదు. బాప్తీస్మములు ఖాళీ వేడుకలుగా మారవచ్చు. యుగయుగాల అద్భుతానికి సాక్ష్యమివ్వడం మనకు ఎంత గొప్పదో మనం మరచిపోకూడదు.

అది ఏమిటంటే పాపాన్ని జయించడం మరియు దేవుని కుటుంబంలోకి క్రొత్త జీవి పుట్టడం. ప్రభురాత్రి భోజనం యొక్క గొప్పతనాన్ని మరియు శక్తిని మనం తగ్గించకూడదు. ఇది సమయం తీసుకునే నీరసమైన ఆచారం కాదు. మనకు జీవమునిచ్చిన మరణంలో వారపు భాగస్వామ్యం, మరియు దానిని పాటించడంలో లోతైన ప్రమేయం మన ఆత్మీయ శ్రేయస్సుకు చాలా ముఖ్యమైనది. క్రైస్తవులు ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడం చాలా తేలికగా అనిపించడానికి కారణం సరైన తయారీ లేకపోవడమే.

ఎ) మనము ఈ జ్ఞాపకార్థ అర్థాన్ని పూర్తిగా తెలుసుకోవాలి. దాని ప్రాముఖ్యత ఆచారాలకు మించినది.

బి) పాతనిబంధన యొక్క పండుగలలో మనం దానిముందు చూపును సమీక్షించాలి. ఆ ఆచారాలు మామూలుగా జరిగాయా? లేదు. చిన్న చట్టాలు దేవునిచే ఇవ్వబడ్డాయి, మరియు వారు ఖచ్చితమైన వివరాలను అనుసరించారు. ఉదాహరణకు భక్ష్యములు (లేవీ. 24:5-8). నిర్దిష్ట కొలతల ద్వారా ప్రతివారం తాజాగా తయారు చేయబడేవి. పస్కా పండుగ రొట్టె కూడా అంతే జాగ్రత్తగా తయారు చేయబడింది. ఐగుప్తులోని యూదులు బయటకు వెళ్లి ఆ ప్రాముఖ్యమైన భోజనం కోసం ఐగుప్తీయుల నుండి కొంత రొట్టెను కొనుగోలు చేస్తారని మీరు

ఊహించగలరా? అయినప్పటికీ, ఈ రోజు చాలా ఆరాధన సేవల్లో, మన ప్రభువు శరీరాన్ని జ్ఞాపకం చేసు కోవడానికి మనం తినే పులియని రొట్టెలను ప్రేమతో తయారు చేసింది క్రైస్తవ చేతులు కాదు. చాలామంది సౌలభ్యాన్ని రోజు నియమంగా అనుమతించారు. పస్కా కోసం ఉప యోగించకూడదు అని స్పష్టంగా పేరు పెట్టబడిన పులియని క్రాకర్లు (బిస్కట్లు) మన జ్ఞాపకార్థము నీడలా ఉండే పస్కా పండుగ యొక్క ప్రమాణం మరియు అవసరాన్ని కూడా అందుకోలేని ఈ రొట్టె మన రక్షకుని జ్ఞాపకార్థ రొట్టెకోసం పూర్తిగా సరైనదని నిస్వార్థ క్రైస్తవులు అంగీకరించారు. క్రాకర్ల (బిస్కట్లు) ఎక్కువ  ఆలోచించకుండా తెచ్చి వడ్డించడం ఎంత తరచుగా నిజం? కొరింథీయులకు పౌలు చేసిన ప్రకటన ఈనాడు కూడా వర్తిస్తుంది.

"ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు, చాలామంది నిద్రించుచున్నారు" (1కొరింథీ 11:30). లేదు, ఈ ప్రశ్నపై ఎటువంటి చట్టం లేదని నేను అంగీకరిస్తున్నాను. ఇది వైఖరులకు సంబం ధించినది.

ఇవి చిన్నవిగా అనిపించినా ముఖ్యమైన వివరాలపై మన వైఖరులు అంత తేలికగా లేకుంటే మనం మరింత ఆత్మీయంగా మరియు క్రైస్తవ మతం యొక్క బైబిల్ నమూనా వలె ఉండవచ్చు. మేరీ మరియు మార్త ఒక సాధారణ బేకరీ నుండి రొట్టె కొనుగోలు చేయడం నేను ఊహిం చలేను. "రొట్టె చేయడం చాలా ఇబ్బందిగా ఉంది" లేదా "రొట్టె ఎలా చేయాలో నాకు తెలియదు, నేను అలా చేయవలసివస్తే నేను ప్రభురాత్రి భోజనం కొరకు ట్రేలు సిద్ధం చేయను వంటి వ్యాఖ్యానాలు చేయడం నేను  ఊహించలేను".

యేసును ఎరిగిన స్త్రీలు సమాజ ఆరాధనకు చాలా ముఖ్యమైన గుర్తులను తయారు చేయడంలో తమ చేతులను ఉపయోగించుకునే ఆధిక్యత కోసం ఒకరితో ఒకరు ప్రేమగా పోటీ పడ్డారని నేను నిశ్చయించు కున్నాను. వారు పిండి మరియు నూనెను కొలిచేటప్పుడు వారి మనస్సు లను నింపింది కోపం మరియు ఆలోచన కాకుండా వారు పనిచేస్తు న్నప్పుడు వ్యక్తిగత ఆరాధనలో మునిగిపోతారు. ఖచ్చితంగా వారు దేవునితో మాట్లాడిన మరియు వండి, కడిగి ఆయన లోకంలో నడు స్తున్నప్పుడు ప్రేమించిన వారికి ప్రత్యేకమైన తీపి సామీప్యాన్ని అను భవించాలి. విందు సిద్ధం చేయడానికి మా "సౌకర్య వంతమైన పద్ధతిని ఉపయోగించడం ద్వారా మనం ఎంత కోల్పోతున్నాము. జ్ఞాపకార్థ గుర్తు లుగా రొట్టె మరియు ద్రాక్షా తీగె యొక్క పండు రెండూ ఉప యోగించ బడినందున, ప్రశ్న తలెత్తుతుంది. "రొట్టె వ్యక్తిగతంగా తయారు చేయ మని ఎందుకు సూచించాలి, అయితే ద్రాక్షా పండ్లను కొనుగోలు చేయడానికి ఎందుకు అనుమతించాలి? మనం రెండూ చేయగలిగితే బాగుంటుంది. కాని ప్రతి క్రైస్తవుడు తమ సొంత ద్రాక్షపండ్లను పెంచు కోవడం (వాతావరణం లేదా భూమి లేకపోవడం వల్ల) ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఎవరైనా అలా చేయగలిగితే "అద్భుతం" కాకపోతే దేవుడు ఎక్కడా కోరలేదు. రొట్టె గురించి చెప్పాలంటే, మనం ఇంట్లో తయారు చేయగలిగితే, ప్రయోజ నాలు మన స్వంతం. అది సాధ్యం కాకపోతే, మనం చేయలేనిది దేవుడు ఖచ్చితంగా కోరడు.

సి) ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడానికి మన మనస్సులను సిద్ధం చేయడానికి మనం సమాజపరంగా ఎక్కువ సమయం వెచ్చించాలి. మనల్ని మనం పరీక్షించుకోవడం నేర్పుతారు (1కొరింథీ 11:28). భోజనానికి ముందు ప్రార్థనలో నిమగ్నమై, ఆ తర్వాత మౌనంగా ఆత్మ పరిశీలన చేసు కుంటే ఈ ఆజ్ఞ మరింత జాగ్రత్తగా పాటించబడదా?

తప్పులను ఒప్పుకోవ డానికి, మనకు అన్యాయం చేసిన వారిని క్షమిం చమని అడగడానికి, భోజనంలో పాల్గొనడానికి మన హృదయాలను సిద్ధం చేయడానికి అవకాశం ఇవ్వాలి.

డి) అప్పుడు, జ్ఞాపకార్థ గుర్తుల యొక్క నేపధ్యం, అర్ధం మరియు ఉద్దేశ్యానికి సంబంధించిన లేఖనాలు మరియు సంబంధిత ఆలోచనలు ఇవ్వగలిగితే అది సహాయకరంగా ఉంటుంది. మనం దేవుని ఆరాధనలో మనం చాలా ఆచారస్పృహ మరియు సమయ స్పృహతో శూన్యంగా మార్చాము. కలసి రావడం ఉద్దేశ్యం, రొట్టెలు విరవడానికి అని గుర్తుంచు కోండి. ఒక గంటలో విధిని నెరవేర్చి, తద్వారా ఎవరి మార్గంలో వారు వెళ్లవచ్చు అని కాదు.

మనం వ్యక్తిగతంగా, క్రైస్తవులుగా కొన్ని సార్లు ప్రభువు దినాన ఏకాంత ప్రదేశాలలో తమను తాము కలిగి ఉంటారు, ఇతర క్రైస్తవులకు దూరంగాఉంటారు. ఒకసారి మేము పురాతన “ఫోరమ్ ఆఫ్ రోమ్” శిధిలాల నీడలో కూర్చున్నాము. మేము రొట్టె మరియు ద్రాక్షారసం తీసుకోవడానికి సిద్ధమవుతున్నప్పుడు మా చుట్టూ మరియు మా చేతుల్లో ఉన్న వైరుధ్యాలతో మేము కొట్టబడ్డాము. రెండువేల సంవత్సరాల క్రితం రోమ్ ప్రపంచానికి గొప్పగా అనిపించింది. ఫోరమ్ అనేది జనులు ఆశ్చర్యపడేలా నిర్మాణం వైభవంగా రూపొందించబడింది. రోమ్ యొక్క శక్తి ప్రపంచంలోని చాలా వరకు విస్తరించింది మరియు ఆ సమయంలో, ఆమె ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి క్రైస్తవ మతం యొక్క మరణం. మరో వైపు క్రైస్తవులకు సైన్యాలు లేవు, కేంద్ర భూసంబంధమైన సంస్థలేదు, తమ ప్రభువు యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి గుర్తు చేయడానికి రాతితో శాశ్వతమైన స్మారక చిహ్నాలు లేవు. బదులుగా, వారికి చాలా సులభమైన మరియు పాడైపోయే స్మారక చిహ్నం ఇవ్వబడింది. రొట్టె మరియు ద్రాక్షారసంతో తయారు చేయబడింది. ముఖ్యంగా శతాబ్దాల

తరబడి స్మారక చిహ్నంగా చరిత్ర కథనంలో ఎంత శాశ్వతమైనది మరియు ప్రభావవంతమైనదో ఎవరైనా ఊహించగలరా? అయినప్పటికీ శాశ్వత స్మారక చిహ్నాలు చాలా అరుదుగా ఉంటాయి, మరియు మనిషి యొక్క శక్తిపెరుగుతుంది మరియు తగ్గుతుంది అనే సాక్ష్యం మన చుట్టూ ఉంది. దీనికి విరుద్ధంగా, ఆ మొదటి శతాబ్దపు క్రైస్తవుల విశ్వాసాలు మరియు ఆచారాలు మనలో సరిగ్గా అదేవిధంగా కొన సాగాయి. ఇక్కడ మేము రోమ్ శిథిలాల మధ్యలో, ఆయన శరీరమైన రొట్టెతో మరియు ఆయన రక్తమైన ద్రాక్షారసంతో కూర్చున్నాము, అశాశ్వతంగా కనిపిస్తున్నప్పటికీ రెండు వేల సంవత్సరాల తర్వాత కూడా ఈ స్మారక చిహ్నం కొనసాగుతుంది.

## ప్రభురాత్రి భోజనం - రొట్టె చేయడం
## (Communion Bread)

1 కప్పు సాదా పిండి, 3 స్పూన్లు ఆలీవ్ నూనె, ఉప్పు చిటికెడు, పిండిలో నూనె వేసి, సుమారు 2 చెంచాల చల్లని నీరు వేసి తేలికగా కలపండి. చిన్న చతురస్రాలలో కోయండి. $450^0$ ఒవెన్‌లో తేలికగా బ్రౌన్ అయ్యేవరకు కాల్చండి.

# 12. పాలించే ప్రభువు
## (The Reigning Lord)

ఖచ్చితంగా, ఆధ్యాత్మిక ప్రపంచంలో దేవుడు పరిపాలిస్తున్నాడని మనం నిస్సందేహంగా గుర్తించాము. ఆయన ఈ భౌతిక, పాపం నిండిన ప్రపంచంలో పాలిస్తాడా లేదా అనేది చాలా మంది మనస్సులలో చర్చ నీయాంశమైన ప్రశ్న. లేఖనాలు దేవుని అధికారాన్ని ధృవీకరిస్తాయి

మరియు అవి కూడా యేసుక్రీస్తును ప్రభువుగా హెచ్చిస్తున్నాయి. పర లోకంలో మాత్రమే కాకుండా భూమిమీద కూడా.

"పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది" (మత్తయి 28:18).

"ఆకాశమేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను. సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడు వారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు, ఆధిపత్య మును ఆయనకీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటి కిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడునులయము కాదు" (దాని యేలు 7:13,14).

"...గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువు రాజులకు రాజునై యున్నందు నను" (ప్రకటన 17:14).

అయితే యేసు తన శిష్యులతో ఇలా చెప్పారు. "జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమైయున్నది, దాని కనుగొను వారు కొందరే" (మత్తయి 7:14)

ప్రపంచంలో నివసిస్తున్న క్రైస్తవులు, వందల మిలియన్ల మంది సభ్యులున్న మత సమూహాలను చూస్తూ నూన్యత భావాన్ని పెంపొందించు కోవడం చాలా సులభం. పోల్చిచూస్తే, మనం చాలాతక్కువ; మా బలం చాలా చిన్నది. మరియు మన స్వంత పరిమాణాన్ని కొలవడంలో, దేవుని శక్తిని తక్కువగా కొలవడంలో మనం పొరపాటు చేస్తాము. కాని మనం సేవచేసేది బలహీనమైన లేదా శక్తిలేని చిన్న ప్రభువుకి కాదని లేఖనాలు స్పష్టంగా చెబుతున్నాయి.

## ప్రకృతిని దేవుడు అధిగమిస్తారు
## (God over rules in Nature)

బైబిల్ అనేది ప్రపంచంలో దేవుడు వ్యవహరించే ప్రేరేపిత చరిత్ర. తనను తాను లేదా సాతానును ప్రేమించి, విధేయత చూపాలనే ఎంపికను ఆయన మనిషికి అనుమతించినప్పటికీ మరియు ఎక్కువ మంది ప్రజలు ఎల్లప్పుడు దేవుణ్ణి వినడానికి ప్రాధాన్యతనిస్తూ వారి స్వంత కోరికల సంతృప్తిని ఎంచుకున్నప్పటికీ ఇప్పటికీ, దేవుడు విశ్వంపై ప్రభువుగా అధికారాన్ని కలిగిఉన్నాడు. ప్రకృతి నియమాలు ఆయనచే సృష్టించ బడ్డాయి మరియు ఆయనచే నిలబెట్టబడతాయి. ఆయన శక్తిని ఉదహ రిస్తూ ఆయన (యోబు 38:8-11) లో సముద్రమునకు సరిహద్దులను నిర్ణయించినవాడు అని ప్రకటించాడు.

“నీవు ఇంతవరకే గాని మరి దగ్గరకు రాకూడదనియు, ఇక్కడనే నీ తరంగముల పొంగు అణపబడుననియు నేను చెప్పినప్పుడు”

(హెబ్రీ 1:1-3) బోధిస్తుంది: ఇప్పుడు కూడా కుమారుడు తన మహత్తుగల మాట చేత సమస్తమును నిర్వహించుచు”.

## దేవుడు ప్రభుత్వాన్ని అధిగమిస్తారు
## (God overrules in Government)

ప్రభుత్వ వ్యవహారాలలో ప్రేరేపిత రికార్డు చూపిస్తుంది, దేవుడు చెడ్డ నాయకులు లేదా మంచి నాయకులను ఏర్పరచడానికి అధిగ మించడు, ఆయన మంచికోసం ఉపయోగించగల వారిని మరియు చెడు స్వభావాలను ప్రజలకు అవసరమైనప్పుడు క్రమశిక్షణ మరియు శిక్షకోసం ఉపయోగించగల వారిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రపంచసంఘటనలను అధిగమిస్తాడు. ఐగుప్తులోని ఫరోతో, ఐగుప్తీ

యులు ఇశ్రాయేలీయులను బానిసలుగాఉంచినప్పుడు,“నా బలమును నీకు చూపునట్లును, భూలోకమందంతట నా నామ మును ప్రచురము చేయునట్లును ఇందుకే నేను నిన్ను నియమించితిని. నీవు ఇంక నా ప్రజలను పోనియ్యనొల్లక వారిమీద అతిశయపడుచున్నావు” (నిర్గమ. 9:16,17). దేవుడు ఇశ్రాయేలీయులకు వారి చరిత్ర ప్రారంభంలో వాగ్దానం చేసాడు. “చూడుడి, నేడు నేను మీ యెదుట దీవెనను శాపమును పెట్టుచున్నాను. నేడు నేను మీకాజ్ఞాపించు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞ లను మీరు వినినయెడల దీవెనయు, మీరు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను వినక; నేడు నేను మీకాజ్ఞాపించు మార్గమును విడిచి మీరెరుగని యితర దేవతలను అనుసరించిన యెడల శాపమును మీకు కలుగును” (ద్వితీ. 11:26-28).

ఇశ్రాయేలు అవిధేయతను పాటించింది, అయితే ఆమె తన చుట్టూ ఉన్న పోరాడుతున్న దేశాల చేతుల్లో పదే పదే సరిదిద్దబడింది. చివరగా, ఇశ్రాయేలును జయించి, ప్రాణాలతో బయటపడిన వారిని చెరపట్టి తీసుకెళ్లే స్థాయికి అష్షూరీయుల క్రూరమైన సామ్రాజ్యాన్ని శక్తివంతం చేసేందుకు దేవుడు అనుమతించాడు. ఈ మాటలు అష్షూరీయుల గురించి వ్రాయ బడింది.

“అష్షూరీయులకు శ్రమ, వారు నా కోపమునకు సాధనమైన దండము... నా దుడ్డుకఱ్ఱ నా ఉగ్రత వారి చేతిలో ఉన్నది. భక్తిహీనులకు జనముల మీదకి నేను వారిని పంపెదను, దోపుడు సొమ్ము దోచుకొను టకును కొల్ల పెట్టుటకును వీధులను త్రొక్కించుటకును నా ఉగ్రతకు పాత్రులగు జనులను గూర్చి వారి కాజ్ఞాపించెదను. అయితే అతడు అలాగనుకోడు, అది అతని ఆలోచన కాదు, నాశనము చేయవలెననియు, చాల జనములను నిర్మూలము చేయవలెననియు అతని ఆలోచన. కావున సీయోను కొండమీదను యెరూషలేము మీదను ప్రభువు తన కార్యమం

తయు నెరవేర్చిన తరువాత నేను అష్షూరురాజు యొక్క హృదయ గర్వము వలని ఫలమును బట్టియు అతని కన్నుల అహంకారపు చూపులను బట్టియు అతని శిక్షింతును.

అతడు–నేను వివేకిని నా బాహుబలము చేతను నా బుద్ధి చేతను అలాగు చేసితిని నేను జనముల సరిహద్దులను మార్చి వారి ఖజానాలను దోచుకొంటిని. మహా బలిష్ఠుడనై సింహాసనాసీనులను త్రోసివేసితిని, పక్షి గూటిలో ఒకడు చెయ్యి వేసినట్టు జనముల ఆస్తి నా చేత చిక్కెను... గొడ్డలి తనతో నరకువాని చూచి అతిశయపడునా? రంపము తనతో కోయువాని మీద పొగడుకొనునా? ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, నా జనులారా, ఐగుప్తీయులు చేసినట్టు అష్షూరు కఱ్ఱతో నిన్ను కొట్టి నీ మీదను తన దండము ఎత్తినను వానికి భయపడకుము. తన కొరడాలను వాని మీద ఆడించును. ఐగుప్తీయులు దండమెత్తినట్లు ఆయన దాని నెత్తును". (యెషయా 10:5–7, 12,13,15,24–26).

ఈ లేఖన భాగము నుండి మనం అనేక విషయాలను అర్థం చేసుకోవచ్చును.

1. దేవుడు ప్రజలందరికీ ఎంపిక చేసుకునే స్వేచ్ఛను అనుమతిస్తాడు. విధేయులను ఆశీర్వదిస్తానని మరియు అవిధేయులను శిక్షిస్తానని వాగ్ధానం చేసాడు.
2. మానవులపట్ల దేవుని ప్రతిస్పందించే వ్యవహారాలు వారి సంబంధం ద్వారా నిర్వహించబడతాయి.

ఎ) ఆయన కుటుంబానికి చెందిన వారితో తండ్రి–పిల్లల ప్రాతిపదికన వ్యవహరిస్తారు. విధేయత గల పిల్లవాడు ఆయన ఆశీర్వాదం మరియు సంరక్షణపై ఆధారపడవచ్చు. అవిధేయుడైన పిల్లవాడు

(ఇశ్రాయేలువలె) శిక్షించబడతాడని ఆశించవచ్చు. (హెబ్రీ 12:5-7), తద్వారా అతను తన తప్పును సరిదిద్దుకుంటాడు లేదా అతను శిక్షకు ప్రతిస్పందించక పోతే, అతను చివరికి కుటుంబం నుండి కత్తిరించబడతాడు.

బి) దేవుని కుటుంబంలో లేనివారు అకారణంగా విస్మరించబడవచ్చు మరియు వారి స్వంత ఇష్టానుసారంగా కొనసాగడానికి అనుమతించబడ వచ్చు; లేదా వారి శక్తి వాస్తవానికి పెంచబడవచ్చు, తద్వారా వారు ఎల్లప్పుడూ ఆయన ప్రజలను సరిదిద్దడానికి దేవుని చేతుల్లో సాధనంగా ఉపయోగించ బడవచ్చు. తిరుగుబాటు మరియు చెడు ఎక్కువైనప్పుడు, దేవుడు భక్తిహీనమైన దేశానికి శిక్షను తెస్తాడు.

3. ఒక పాలకుడు లేదా ఒక దేశానికి అధికారం ఉన్నట్లు అనిపించినా, దేవుడు తన అధికారాన్ని అనుమతించే, బలపరిచే లేదా అంతం చేసే పాలకుడు.

చరిత్రలోని మరొక ముఖ్యమైన కాలంలో, బబులోను రాజ్యం యొక్క బలం పెరిగింది. తద్వారా అది దేవుని ప్రజల విశ్వాసం లేని శేషాన్ని క్రమ శిక్షణలో ఉంచడానికి మరియు వారిని తిరిగి ఆయన వద్దకు తీసుకురావడానికి ఉపయోగపడుతుంది. ఆ పనిని నెరవేర్చడానికి దేవుడు లేవ నెత్తిన వ్యక్తి నెబుకద్నెజరును, కాని కాలక్రమేణ నెబుకద్నెజరు యొక్క సొంత గర్వం అతన్ని ప్రగల్భాలు పలికేలా చేసింది.

“రాజు – బబులోనును ఈ మహా విశాలపట్టణము నా బలాధికారమును నా ప్రభావ ఘనతను కనుపరచుటకై నా రాజధాని నగరముగా నేను కట్టించినది కాదా అని తనలో తాననుకొనెను” (దానియేలు 4:30).

నెబుకద్నెజరును అతని వైఖరికి శిక్షించాడు మరియు తర్వాత ఇలా అన్నాడు. “ఆ కాలము గడిచిన పిమ్మట నెబుకద్నెజరను నేను మరల

మానవ బుద్ధి గలవాడనై నా కండ్లు ఆకాశముతట్టు ఎత్తి, చిరంజీవియు, సర్వోన్నతుడగు దేవుని స్తోత్రముచేసి ఘనపరచి స్తుతించితిని; ఆయన ఆధిపత్యము చిరకాలము వరకు ఆయనరాజ్యము తరతరములకు నున్నవి. భూనివాసులందరు ఆయనదృష్టికి ఎన్నికకు రానివారు. ఆయన పరలోక సేన యెడలను భూనివాసుల యెడలను తన చిత్తము చొప్పున జరిగించువాడు; ఆయన చేయిపట్టుకొని నీవేమి చేయుచున్నావని ఆయ నతో చెప్పుటకు ఎవడునుసమర్థుడు కాడు" (దానియేలు 4:34,35).

యేసు విచారణలో పిలాతు ఇలా కోరాడు; "నిన్ను విడుదల చేయు టకు నాకు అధికారము కలదనియు, నిన్ను సిలువవేయుటకు నాకు అధికారము కలదనియు నీవెరుగవా?" (యోహాను 19:10).

యేసు సమాధానమిచ్చాడు, "పైనుండి నీకు ఇయ్యబడి యుంటేనే తప్ప నా మీద నీకు ఏ అధికారమును ఉండదు" (యోహాను 19:10,11).

తరువాత ప్రపంచ ప్రేరేపిత చారిత్రక వృత్తాంతంలో, హేరోదు యొక్క అహంకారం గురించి చెప్పబడ్డాము. "హేరోదు రాజవస్త్రములు ధరించు కొని న్యాయపీఠము మీద కూర్చుండి వారి యెదుట ఉపన్యాసము చేయగా జనులు – ఇది దైవస్వరమే కాని మానవ స్వరము కాదని కేకలు వేసిరి. అతడు దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను" (అపో.కా. 12:21–23) (రోమా 13:1–7) దేవుడు చలనంలో ఉంచిన వ్యవస్థను వివరి స్తుంది; ఆయన ప్రపంచంలోని దేశాల పాలకులకు అధికారాన్ని అనుమతి స్తున్నాడు లేదా తిరస్కరిస్తున్నాడు.

"ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను. ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారము లేదు; ఉన్న అధికార ములు దేవుని వలననే నియమింపబడియున్నవి. కాబట్టి అధికారమును

ఎదిరించు వాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదిరించిన వారు తమమీదకి తామే శిక్ష తెచ్చుకొందురు. ప్రభుత్వము చేయువారు చెడ్డకార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు; నీకు మేలుకలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు; వారికి భయపడక ఉండ కోరితివా, మేలుచేయుము; అప్పుడు వారిచేత మెప్పు పొందుదువు. నీవు చెడ్డది చేసిన యెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతీ కారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహ భయమును బట్టి మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట ఆవశ్యకము. ఏలయనగా వారు దేవుని సేవకులైయుండి యెల్లప్పుడు ఈ సేవయందే పని కలిగియుందురు. ఇందుకే గదా మీరు పన్ను కూడా చెల్లించు చున్నారు?

కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును, ఎవనికి సుంకమో వానికి సుంకమును చెల్లించుడి. ఎవని యెడల భయముండవలెనో వాని యెడల భయమును, ఎవని యెడల సన్మానముండవలెనో వానియెడల సన్మా నమును కలిగియుండి, అందరికిని వారి వారి ఋణములను తీర్చుడి".

కాబట్టి మొదటి నుండి, మనిషి తన స్వంత ప్రపంచంలో పాలించ టానికి అనుమతించబడ్డాడు. కాని దేవుని అధికారం క్రింద మాత్రమే. ఆయనకు లోబడి ఉండాలని ఎంచుకున్నా విధేయత చూపినా లేదా అవిధేయతతోఉన్నా అతను దేవుని మొత్తం ఉద్దేశాన్ని సాధించడంలో సహాయపడే సాధనంగా ఉపయోగించబడ్డాడు. దేవుడు తానే వాస్తవ నియంత్రణలో ఉన్నాడు.

# ఆత్మీయ ప్రపంచాన్ని దేవుడు పాలిస్తారు
# (God Rules in the Spirit World)

మనం చూడలేని సమాంతర ప్రపంచం విషయంలో కూడా ఇది నిజం. ఆధ్యాత్మిక రాజ్యం. ఇది దేవదూతల జీవులతో మరణంలో వారి భౌతిక శరీరాల నుండి వేరుచేయబడిన ఆత్మలతో, నీతిమంతులు మరియు అనీతిమంతులతో నిండి ఉంది. పరలోక దేవదూతల యొక్క సైన్యం గురించి వివరణ ఇవ్వబడింది.

"మరియు నేను చూడగా సింహాసనమును, జీవులను, పెద్దలను ఆవరించియున్న అనేక దూతల స్వరము వినబడెను, వారి లెక్క కోట్ల కొలదిగా ఉండెను" (ప్రకటన 5:11)

(2పేతురు 2:4) దేనికి విరుద్ధంగా అవిధేయులైన దేవదూతల గురించి ఇలా చెబుతుంది. "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచి పెట్టక, పాతాళలోకమందలి కటిక చీకటి గల బిలముల లోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను".

యేసు ధనవంతుని మరియు లాజరు కథలో మానవ శరీరం యొక్క మరణాన్ని అనుసరించే సన్నివేశాన్ని చిత్రించాడు (లూకా 16:19–31).

"ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్ట బడెను. అప్పుడతడు పాతాళములో బాధపడుచూ, కన్నులెత్తి దూరము నుండి చూచి" (ప్రకటన 6:9–11) పరలోక దృశ్యాన్ని ఎక్కువగా చూపి స్తుంది, ఎందుకంటే ఇందులో మరణించిన మానవుల ఆత్మలు ఉంటాయి.

"దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్త మును వధింపబడిన వారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని.

వారు – నాథా, సత్య స్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలు వేసిరి. తెల్లని వస్త్రము వారిలో ప్రతి వానికియ్య బడెను; మరియు–వారివలనే చంపబడబోవు వారి సహదాసుల యొక్క యు సహోదరుల యొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను".

"అటు తరువాత నేను చూడగా, ఇదిగో ప్రతి జనములో నుండియు ప్రతివంశములో నుండియు ప్రజలలో నుండియు, ఆయాభాషలు మాట లాడు వారిలో నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్పసమూహము కనబడెను. వారు తెల్లనివస్త్రములు ధరించుకొన్నవారై" (ప్రకటన7:9).

## ప్రపంచంలో రెండు రాజ్యాలు
## (Two Kingdoms in the World)

విశ్వంలో రెండు రాజ్యాలు ఉన్నాయి. దేవుని సహనం ద్వారా మని షికి ఎంపిక చేసుకునే స్వేచ్ఛను అనుమతిస్తుంది. వీటిలో ఒకటి సాతానుది. తిరుగుబాటు చేసిన దేవదూతల నుండి అతను తన రాజ్యం లో ప్రభువుగా ఉన్నాడు. మరియు తరువాత ఆదాము మరియు హవ్వ నీతికి బదులుగా అవిధేయతను ఎంచుకున్నారు. ఈ రాజ్యం పడిపోయిన దేవదూతలు, రాక్ష సులు, అవిధేయులుగా చనిపోయినవారు మరియు అవిధేయతతో జీవించే వారితో రూపొందించబడింది.

ఇతర రాజ్యం దేవునికి చెందినది. ఇది దేవుని పాదాల వద్ద ఆరాధించే మరియు ఆయన ఆజ్ఞను పాటించే దేవదూతలతో కూడి ఉంటుంది. మరియు నీతిమంతులుగా చనిపోయిన వారు, అలాగే నీతిమంతునిగా

జీవించిన అబ్రాహాము, ఆయన రాజ్యంలో ఒక భాగము. అలాగే హనోకు ఎలీషా, దానియేలు.

యేసు తన సంఘం రూపంలో ప్రపంచంలో కూడా పరలోక రాజ్యం వర్ధిల్లడం సాధ్యం చేయడానికి శరీరధారియై జన్మించాడు. ఈ విధంగా, మనం కుటుంబంలో జన్మించినప్పుడు మనం పరలోకరాజ్యంలోకి ప్రవేశిస్తాము. మనము ఇప్పుడు ఈ రాజ్యంలో నివసిస్తున్నాము. చీకటి రాజ్యం నుండి వెలుగు రాజ్యంగా అనువదించబడిన రాజ్యం. ఈ రాజ్యమే క్రీస్తు సంఘము (కొలస్సీ 1:13,18; రోమా 16:16).

మన ఆత్మలు ఈ భౌతిక ప్రంచాన్ని విడిచిపెట్టినప్పుడు మనం రాజ్యం యొక్క ఆత్మ ప్రపంచాన్ని చూస్తాము. (ఫిలిప్పీ 2:5-9) వివరిస్తుంది, క్రీస్తు తనను తాను ఖాళీచేసుకుని, విధేయతతో తనను తాను తగ్గించుకున్నాడు. "మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోక మందున్న వారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.

దేవత్వములో ఒకరిగా, వాక్యం మొదటినుండి ప్రపంచాన్ని అధిగమించింది. కాని తన్ను తాను ఖాళీచేసి, దేవునిగా స్వాభావికమైన అధికార హక్కులను విడిచిపెట్టి, శరీరానికి లోబడి, మానవుని కోసం పాపంగా మారి, మరణానికి విధేయతచూపి, ఇప్పుడు ఆయన దేవుని చేత ఉన్నతంగా హెచ్చింపబడ్డాడు. ప్రతి నామమునకు పైనామము అనుగ్రహించబడింది. ఆయన నామమున ప్రతి మోకాలు వంగును. నిశితంగా పరిశీలిస్తే, మనిషితో ఆయన ఏకత్వము ఫలితంగా వచ్చిన మార్పులు మనకు

కనిపిస్తాయి. ఆయన మరణాన్ని అధిగమించి, పరలోక మహిమకు తిరిగి వచ్చినప్పటికీ ఆయన మొదటి నుండి పంచుకున్నాడు (మనము ఏకమైయున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అను గ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని" (యోహాను 17:22). ఆయన తన స్వాభావిక లక్షణాలను మరియు హక్కులను తిరిగి పొందదు. బదులుగా అతను మహిమపరచబడ్డాడు. ఎందుకంటే దేవుడు అతనికి ఆ మహిమను ఇచ్చాడు. దేవుడు అతనిని అక్కడ ఉంచాడు కాబట్టి ఆయన దేవుని కుడిపార్శ్వంలో కూర్చున్నాడు. భూమిపై మరియు పర లోకంలో ఆయనకు సర్వాధికారము ఇయ్యబడియున్నది (మత్తయి 28:18) ఎందుకంటే దేవుడు దానిని అతనికి ఇచ్చెను. ఆయన రాజులకు రాజు–భౌతిక రాజ్యం మరియు పరలోక రాజ్యాన్ని పరిపాలించే వాడు – ఎందుకంటే రాజ్యం ఆయనకు ఇవ్వబడినది (దానియేలు 7:13,14). ఆయన గొఱ్ఱెపిల్ల... ప్రభువులకు ప్రభువు రాజులకు రాజు (ప్రకటన 17:14). ఆయనే యేసుక్రీస్తు... భూపతులకు అధిపతియైన యేసు క్రీస్తు (ప్రకటన 1:5).

ప్రభువుగా ఈ పద చిత్రం ఆయన అధికారాన్ని గురించి చిత్రీకరించ బడింది. "మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును. వారు ఆకాశము యొక్క ఈ చివరి నుండి ఆ చివర వరకు నలుదిక్కుల నుండి ఆయన ఏర్పరచుకొనిన వారిని పోగుచేతురు" (మత్తయి 24:31).

ఆయన దేవదూతల సైన్యం – పదివేలసార్లు పదివేలు, మరియు వేల వేలమంది. అలాగే పరలోకంలో మరియు భూమిపై ఎన్నుకోబడిన వారందరూ ఆయన అధికారానికి లోబడతారు. ఒక్క శక్తి మాత్రమే ఆయనను అధిగ మిస్తుంది. "దేవుడు సమస్తమును క్రీస్తు పాదముల

క్రింద లోపరచియుండెను. సమస్తమును లోపరచబడియున్నదని చెప్పి నప్పుడు ఆయనకు సమస్త మును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడియున్నదను సంగతి విశదమే (1కొరింథీ 15:27)

యేసుక్రీస్తు నేడు దేవుని నుండి పొందిన అధికారం ద్వారా పరిపాలి స్తున్నాడు.

## 13. నిత్యమైన కుమారుడు

### (The Eternal Son)

యేసు పునరుత్థానంలో మానవత్వంలో తన సంబంధాన్ని అంటే దేవునితో తన కుమారత్వాన్ని మరియు మనిషితో తన సోదరత్వాన్ని నిలుపుకున్నాడని మన లేఖనాల అధ్యయనం చూపిస్తుంది.

ఆయన అన్ని విషయాలలో విధేయత చూపడం వల్ల ఆయన రాజు లకు రాజు ప్రభువులకు ప్రభువు హోదాకు హెచ్చింపబడ్డాడని కూడా మనం చూశాము. నేడు ఆయన పరలోకంలో మరియు భూమిపై పరిపాలి స్తున్నాడు. కాబట్టి మనిషి రూపాన్ని తీసుకోవడానికి తనను తాను ఖాళీ చేసుకోవడంతో ప్రారంభమైన త్యాగం ఈ దాదాపు రెండు వేల సంవత్స రాలలో ఆయన పాలన ద్వారా ఉత్పన్నమైన అధికారం ద్వారా కొన సాగింది. తదుపరి దశలో ఏమి జరుగుతుంది? ఈ భూ సంబంధమైన యుగం ముగిసి, నీతిమంతులు క్రొత్త పరలోకం మరియు భూమిలో తమ నివాసాన్ని స్వీకరించినప్పుడు సంబంధం ఎలా ఉంటుంది? త్యాగం ముగిసి మరియు వాక్యం నిత్యత్వం నుండి దేవత్వములో సమానత్వ స్థానానికి తిరిగి వస్తుందా?

(ప్రకటన 19:11–16) రాజ్య పరిపాలన చేస్తున్న "వాక్యం"ను వివరిస్తుంది, "మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండి యున్న వాడు నమ్మకమైన వాడును సత్యవంతుడు అను నామము గల వాడు. ఆయన నీతినిబట్టి విమర్శచేయుచు యుద్ధము జరిగించుచున్నాడు. ఆయన నేత్ర ములు అగ్ని జ్వాలవంటివి, ఆయన శిరస్సు మీద అనేక కిరీటములుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు, అది ఆయనకే గాని మరి ఎవనికిని తెలియదు. రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించికొనియుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱము లెక్కి ఆయనను వెంబడించు చుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటి నుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది. ఆయన యినుప దండముతో వారిని ఏలును, ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపు తొట్టి త్రొక్కును. రాజులకు రాజును ప్రభువు లకు ప్రభువును అను నామము ఆయన వస్త్రము మీదను తొడ మీదను వ్రాయబడి యున్నది".

అంతం ప్రకటించబడుతుంది. "ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్ని జ్వాలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు... (1థెస్స. 1:7–8).

"మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవ గ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను;

ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రకటన 20:12).

"తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచ వలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియు న్నాడు" (యోహాను 5:22). "వీరు (అవిధేయులు; మత్తయి 25:41-45) నిత్య శిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు" (మత్తయి 25:46).

"అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును. ఎందుకనగా తన శత్రువుల నందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయు చుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము దేవుడు సమస్తమును క్రీస్తు పాదముల క్రింద లోపరచియుంచెను. సమస్త మును లోపరచబడియున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడియున్నదను సంగతి విశదమే" (1కొరింథీ 15:24-28). ఈ ప్రస్తుత సమయం నుండి ప్రపంచతీర్పు వరకు ఏమి జరుగుతుందో ఈ భాగాలు వెల్లడిస్తున్నాయి.

కాని కడపట నశింపజేయబడు శత్రువు - మరణము - మరియు నీతిమంతులకు శాశ్వత జీవితాన్ని అనుగ్రహించడం, "వాక్యం" ఆయన మానవునితో సహోదరత్వమునకు బంధించిన తన అజరామరమైన మానవ దేహమును ఎట్టకేలకు పోగొట్టదు. బదులుగా, ఆయన రాజులకు రాజుగా తనకు లభించిన అధికారాన్ని పక్కనపెట్టి... దేవుడు అందరిలో సర్వస్వంగా ఉండేలా దేవునికి లోతైనవిధేయతతో తనను తాను ఉంచు

కుంటాడు. ఈ పదాలు భవిష్యత్తు కోసం దృశ్యాన్ని నిర్దేశిస్తాయి. మరియు దేవత్వంలో సంబంధాన్ని నిర్వచించాయి.

అయితే నీతిమంతులు ఈ లోకంలో జీవిస్తున్నప్పుడు దేవుని కుటుంబంలో జన్మించినట్లయితే మరియు మరణ సమయంలో వారికి దేవునితో నిత్యజీవం యొక్క వారసత్వం ఇప్పటికే మంజూరు చేయబడినట్లయితే, దైవం యొక్క సంబంధంలో మార్పు ఎందుకు కొనసాగుతుంది? (గలతీ 4:4–7) దేవునికి మనుష్యుని కుమారత్వానికి ఆధారాన్ని వివరిస్తుంది.

“అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. మరియు మీరు కుమారులైయున్నందున నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవుకావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు.

ఈ వచనంలో మనకు చివరిగా క్రీస్తు అనే పదం కనబడుతుంది. ఇది దేవత్వంలో పూర్వమున్న వ్యక్తియొక్క పేరుకాదు కాని మారిన వ్యక్తిపేరు. దేవుని కుమారుడు, మనుష్యకుమారుడు. “వాక్యము” తనను తాను ఖాళీచేసి మానవత్వం యొక్క రూపాన్ని తీసుకున్నప్పుడు ఈ వ్యక్తి ఉనికిలోకి వచ్చాడు. ఈ వ్యక్తి మానవుని కొరకు మరణించి, పునరుత్థానం చేయబడి, నేడు దేవుని కుడి పార్శ్వమున తన సహోదరుల కొరకు మధ్యవర్తిగా పరిపాలిస్తున్నాడు.

క్రొత్త వ్యక్తి క్రీస్తు గురించి వచనం ఏ ప్రకటన చేస్తుంది? ఆయన ద్వారా ఏదో జరుగుతుంది; దేవుని నుండి వారసత్వం పొందబడుతుంది. ఇప్పుడు ఊహించుకోండి; దేవుడు ఉన్నాడు, తన చేతుల్లో అద్భుతమైన

వారసత్వాన్ని పట్టుకొని ఉన్నాడు. వారసత్వాన్ని పొందాలనే తపనతో మనిషి కూడా ఉన్నాడు; అయితే ఈ రెండింటి మధ్య వారధి తప్పనిసరిగా ఉండాలి. క్రీస్తు మానవుని సోదరునిగా దేవుని కుమారునిగా ఆ వంతెనను అందించాడు, విధేయుడై మనిషికి శాశ్వతమైన వారసత్వాన్ని వాస్తవం చేసాడు. చిత్రం నుండి క్రీస్తును తీసివేయండి. దేవత్వంలో ఆయన అసలు స్థానం తిరిగి ఇవ్వండి. వాక్యముగా కుమారత్వము లేదు మొదటి సంతానము లేదు. కాబట్టి కుటుంబ సంబంధాలకు, ఆయన మేల్కొలుపులో జన్మించిన వారికి ఏమి జరుగుతుంది?

మొదటి సంతానం లేకపోతే ఇతర కొడుకులు మరియు కుమార్తెలు ఉండగలరా? మన హృదయాలలో ఉన్న ఆయన ఆత్మ మనలను దేవుని పిల్లలుగా చేసే తండ్రి కుమారుల సంబంధాన్ని అంగీకరిస్తుందని వచనం చెబుతుంది. ఆ సంబంధాన్ని కొనసాగించడం ద్వారానే మన స్వంత సంబంధం సాధ్యమవుతుంది. మన అన్నయ్య యొక్క హక్కుల ద్వారా మనం వారసులము.

మరొక వాక్య భాగము క్రీస్తు కుమారత్వము యొక్క కాలము గురించి మాట్లాడుతుంది.

ప్రమాణపూర్వకమైన (అబ్రాహాము సంతానము ద్వారా వచ్చే విమోచనకు సంబంధించిన దేవుని వాగ్దానం) నిరంతరమును సంపూర్ణ సిద్ధి పొందిన కుమారుని నియమించెను" (హెబ్రీ 7:28) (హెబ్రీ. 5:8,9) కుమారుడు తన శ్రమల ద్వారా పరిపూర్ణుడయ్యాడని వివరిస్తుంది. ఇది పాపం కోసం ఒకసారి మరియు ఎప్పటికీ త్యాగం చేయబడింది. కాబట్టి మనిషి యొక్క పాపాలను స్వీకరించడం, మరణానికి దారితీసే బాధలు మరియు పరిపూర్ణత (ఆయనను మానవ రక్షకునిగా అర్హత సాధించడానికి అవసరమైన అవసరాలను పూర్తి చేయడం) కుమారుడు శాశ్వతంగా

పరిపూర్ణం చేయబడ్డాడు. ఈ పుత్రత్వం అనేది నిత్యం ఉండే సంబంధంగా చెప్పబడుతుంది. లేఖనాలు "వాక్యం" గురించి చెబుతున్నాయి; సర్వమును ఆయనయందు, ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను (కొలస్సీ 1:16).

కావున, వాక్యము అన్నిటిని కలిగియుండెను, స్వాస్థ్యమును ప్రసాదించుటలో గాని దాని పొందుటకు కాదు. మనుష్యుని సోదరుడైన క్రీస్తు, ఆయన వారసుడు అవుతాడు. "ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియ మించెను" (హెబ్రీ 1:2).

రోమా 8 అనేది మనం ఆనందించే కుటుంబ సంబంధాలతో ఎక్కువగా వ్యవహరించే ఒక అధ్యాయం 15-17వచనాలు చెబుతున్నాయి.

"ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము – అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడా మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము".

ఈ వాక్యభాగము గలతీ 4లో ఉన్నదానికంటే ఒక అడుగు ముందుకు వెళుతుంది. మనం దేవుని వారసులము మాత్రమే అని చెప్పట్లేదు కాని మనం క్రీస్తుతోడి వారసులమని కూడా చెబుతుంది. క్రీస్తు దేవుని వారసుడు, మరియు ఆయన సోదరులు ఆయనతోడి వారసులు అయితే, వారసత్వం ఏమిటి?

1. క్రొత్త ఆకాశం మరియు క్రొత్తభూమి (ప్రకటన 21:22). “జయించు వాడు వీటిని స్వతంత్రించుకొనును; నేనతనికి దేవుడనైయుందును అతడు నాకు కుమారుడైయుండును (ప్రకటన 21:7).
2. (రోమా 8:17)లో సూచించబడిన మహిమ “...మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము, క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడివారసులము”.
3. క్రీస్తుతో ఆయన సింహాసనంపై కూర్చోవడం. “నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమందు కూర్చుండి యున్న ప్రకారము జయించు వానిని నాతో కూడా నా సింహాసనమందు కూర్చుండ నిచ్చెదను” (ప్రకటన3:21).

క్రీస్తు సహోదరులకు ఎలాంటి మహిమలు మరియు బాధ్యతలు ఎదురుచూస్తున్నాయో నిజంగా ఎవరు తెలుసుకోగలరు? నిత్యత్వం ఒక వైపు, ఆ ప్రపంచం ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోలేము, కాని ఈ మాటలలోని వాగ్దానాన్ని మనం అర్థం చేసుకోగలము. ఆయన ఏది కలిగియున్నారో అది ఆయన ద్వారా జయించే వారికి భాగస్వామ్యం చేయబడుతుంది.

# ముగింపు
## (Conclusion)

సయోధ్యను తీసుకు రావడానికి దేవత్వములో మరియు మానవునితో ఆయన పనిచేసిన చరిత్రలో జరిగినదంతా తిరిగి ఆలోచించండి. అలాంటి ఇచ్చుట, అలాంటి ప్రేమను ఈ లేఖనాలను అర్థం చేసుకున్న ఎవరికీ అనుమానం ఉండదు.

క్రీస్తు చేసిన అపరిమితమైన గొప్ప త్యాగం భౌతికమైనది మరియు ఆధ్యాత్మికమైనది అని, మరియు మనిషితో నిబద్ధత అతని రక్షణ యొక్క వ్యవధి అంత శాశ్వతమైనదని మనము తెలుసుకున్నాము.

నిత్యత్వం కోసం మనం దేవుని వారసులుగా ఉండే ఆశీర్వాదాలను అనుభవిస్తాము. ఎందుకంటే నిత్యత్వంకోసం మన సోదరుని రక్తం తండ్రికి మరియు మనకు మధ్య ప్రవహిస్తుంది, మనల్ని దేవుని పిల్లలుగా చేస్తుంది.

అందుకే, ఇప్పుడు కూడా, దేవుని కుటుంబములో నమ్మకమైన సభ్యులుగా, మనం ధైర్యంగా దేవుణ్ణి సమీపిస్తాము (హెబ్రీ 4:16). ఆయన ప్రేమపై నమ్మకంగా, ఆయనతో మన అంగీకారానికి సంబంధించి ఖచ్చితంగా ఉంటాము. ఎందుకంటే మన సహోదరుని ప్రేమ మనకోసం తండ్రి యొక్క కుడి వైపునుండి మాట్లాడుతుంది. మన రక్షణ సురక్షితం; మనపై ఆయన శ్రద్ధ రోజు రోజుకు సురక్షితం.

“ఇట్లుండగా ఏమందుము? దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధియెవడు? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? దేవునిచేత ఏర్పరచబడిన వారి మీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే;

శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే; అంతేకాదు, మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే.

క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడెవడు? శ్రమయైనను బాధ యైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?

ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా -

నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడినవారము. వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము. అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.

మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవి యైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను. (రోమా 8:31-39).

మరియు అలాంటి ప్రేమకు ప్రతిస్పందనగా మన స్వంత ప్రేమను అలాగే మనల్ని మనం ఇచ్చే పూర్తి పరిపక్వతకు ఎదగలేదా? ఈ మధుర మైన ప్రేమ కథను ఇంకా తెలియని ప్రపంచంలోని వారితో మనం కూడా పంచుకోకూడదా?

*This Book Translated from*
*English to Telugu by*

***Rachel Robin Gootam***

*(June 2024)*

Copies can be had from :
**SATYA VANI - Church of Christ**
P.O. Box : 80, **KAKINADA**
A.P.- 533 001
**0884-236722 / 984898547.**

First Print : **June 2024**

**Sharon, KKD**